

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

వరంగల్

08 పేజీలు | బుధవారం నవంబర్ 01, 2023



భూపాలపల్లి పట్టణ అభివృద్ధికి ప్రత్యేక కృషి

- ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

వివరాలు 2లో..



వారంటీ లేని గ్యారంటీలు వద్దు

- ములుగు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి

వివరాలు 2లో..



జనగామ పట్టణాన్ని మరింత అభివృద్ధి చేస్తా

- ఆదరించి ఆశీర్వదించి గెలిపించండి
- జనగామ పట్టణంలో పల్లా విస్తృత ప్రచారం

నవతెలంగాణ-జనగామ

జనగామ పట్టణాభివద్ధికి పాటుపడతా, తనను ఆదరించి ఆశీర్వదించి గెలిపించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. మంగళవారం జనగామ పట్టణంలోని 28, 29, 30,20,21,22 వార్డులలో ఇంటింటా తిరుగుతూ విస్తత ప్రచారం నిర్వహించారు. మరోసారి బీఆర్ఎస్ ప్రభుత్వం కోసం ప్రజలు కంకణబద్ధులయ్యారని చెబుతూ ప్రజల ఆశీర్వాదం తీసుకుంటూ ముందుకు సాగారు. గుండ్లగడ్డ, ధర్మకంచ, ఉమామహేశ్వరం దేవాలయ ప్రాంతాల్లో పల్లాకు ప్రజలు నీరాజనం పలికారు. బోనాలు బతుకమ్మలు డబ్బులతో స్వాగతం పలికారు. మైనార్టీ సోదరుల ఇండ్లలో స్వాగతించి స్వీట్లు తినపెట్టి తలపై టోపీ పెట్టి తమ ఓటు మద్దతు మీకేనంటూ ప్రకటించారు. ఆయా వార్డుల బీఆర్ఎస్ ఇన్‌చార్జిలు, కౌన్సిలర్లు, నాయకులతోపాటు ప్రజలతో మమేకమై ఇంటింటా పర్యటించారు. ఈ సందర్భంగా పల్లా మాట్లాడుతూ... జనగామ పట్టణాన్ని మరింత సుందరీకరణ చేస్తానన్నారు. వార్డుల్లో ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించడానికి తమవంతు కషి చేస్తానన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి మొదటి ప్రాధాన్యత బీఆర్ఎస్ ప్రభుత్వం ఇస్తుందన్నారు. బీఆర్ఎస్ ప్రజలకు మరింత నమ్మకం పెరిగింది అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటా తిరుగుతున్నప్పుడు ప్రజల ఆదరణ ఎంతో సంతోషాన్ని ఇస్తుందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ మరోసారి సీఎం కావడం ఖాయమని, పేద ప్రజల సమస్యలు మరింత దూరం అవుతాయి అన్నారు. మరిన్ని అభివద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు అందాలంటే బీఆర్ఎస్ ప్రభుత్వం మరోసారి రావల్సిందేనని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా అవార్డుల కౌన్సిలర్లు సంమద్, బోట్ల శ్రీనివాస్, నాయకులు బండ యాదగిరి రెడ్డి, తిప్పారపు విజయ్ తదితరులు పాల్గొన్నారు.

రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వం

- మానుకోట నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి డా॥భూక్య మురళీనాయక్
- భూక్య నాయక్ గెలుపు కోసం బలరాం టీం ప్రచారం
- మానుకోట పట్టణ అధ్యక్షులు గజపురపు అంజయ్య





నవతెలంగాణ-మహబూబాబాద్

రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించి ఇందిరమ్మ రాజ్యాన్ని ఏర్పాటు చేస్తామని మానుకోట నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ భూక్య మురళి నాయక్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ స్టేడియం లో మంగళవారం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ భూక్య మురళి నాయక్ వాకర్స్ తో వాకింగ్ చేసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మురళి నాయక్ మాట్లాడుతూ... గెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ఆరుగా గ్యారెంటీ పథకాలను అమలు చేస్తామన్నారు. మానుకోట మున్సిపాలిటీని కూడా కాంగ్రెస్ నాయకురాలు చైర్మన్ గా ఉన్నప్పుడే అభివద్ధి చేశామని, తమ కుటుంబం రాజకీయ నేపథ్యమని అన్నారు. మానుకోట ప్రనజలకు ఎన్నో సేవలు అందించారన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే మానుకోట ప్రజల, వాకర్ల సమస్యలు పరిష్కారమవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చుక్కల ఉదయ్ చందర్, నారాయణ, నీరుటి సురేష్, ఎండి. ఖలీల్ పాషా, వెంకటాచారి, శ్రీధర్, చారి వాకర్స్ తదితరులు పాల్గొన్నారు.

మురళినాయక్‌ను గెలిపించి తీరుతాం..

మహబూబాబాద్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ భూక్యాల్ మురళినాయక్ గెలుపు కోసం మహబూబాబాద్ నియోజకవర్గ వ్యాప్తంగా మాజీ కేంద్రమంత్రి పోరిక బలరాం నాయక్ టీం అంతా ప్రచారం నిర్వహించి గెలిపిస్తామని కాంగ్రెస్ మహబూబాబాద్ పట్టణ అధ్యక్షులు ఘనపురపు అంజయ్య అన్నారు. మంగళవారం మహబూబాబాద్ లో పట్టణ కాంగ్రెస్ కార్యాలయంలో మాజీ ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. మహబూబాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్‌కు పూర్వ వైభవం తీసుకొస్తామని అన్నారు. బీఆర్ఎస్ కోటలు బద్దలు కొట్టి కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని అన్నారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలు ప్రజలను మేల్కొల్పాయని అన్నారు. ప్రజలు ఈసారి కాంగ్రెస్ ని గెలిపించుకోవడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు.

మిగతా 2లో...

సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

- సీఐటీయూ

వివరాలు 2లో...



2 కే రన్‌ను ప్రారంభించిన సీపీ



వివరాలు 2లో...

తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్‌ను గెలిపించండి

వివరాలు 2లో...

- భూపాలపల్లి కాంగ్రెస్ అభ్యర్థి గండ్ర సత్యనారాయణరావు



అనుదినం... జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

బుధవారం నవంబర్ 01, 2023 www.navatelangana.com

గుడుంబా విక్రయిస్తే చర్యలు : ఎస్ఐ

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని కొయ్యూర్ గ్రామపంచాయతీ పరిధిలోని పివినగర్ నాయకపు వాడలో మంగళవారం కొయ్యూరు ఎస్సై నరేష్, సివిల్ టిఎస్ఎస్పీ బృందంతో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడారు.. గుడుంబా తయారు చేసిన సేవించిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మావోయిస్టులకు ఎవరు ఆశ్రయం కల్పించొద్దని, అనుమాదాస్పద వ్యక్తులు ఎవరన్నా కనిపిస్తే తక్షణమే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.



2కే రన్‌ను ప్రారంభించిన సీపీ

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

జాతీయ ఐక్యతా దినోత్సవం సందర్భంగా మంగళవారం హన్మకొండలో వరంగల్ పోలీసు కమిషనర్ 2కె రన్‌ను ప్రారంభించారు. పోలీసు కమిషనరేట్ కార్యాలయం నుండి అశోక జంక్షన్, అక్కడి నుండి పోలీసు కమిషనరేట్ కార్యాలయం వరకు ఈ రన్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసు కమిషనర్ అంబర్ కిశోర్ ఝా మాట్లాడుతూ దేశంలోని సంస్థానాలన్నీ ఒక తాటిపైకి తీసుకువచ్చి ఒక దేశంగా మార్చడంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ కీలకంగా వ్యవహరించారన్నారు. వారి ఆశయాలకు తగ్గట్టుగా ప్రజలు కుల, మతాలకతీతంగా దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. తోటివారితో ప్రేమపూర్వకంగా, స్నేహపూర్వకంగా మెదిలితే శాంతిభద్రతల సమస్యలు తలెత్తవన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా నిర్వహించి 2కె రన్‌లో పాల్గొన్న విద్యార్థినీ, విద్యార్థులను పోలీసు కమిషనర్ అభినందించారు. ఈ రన్‌లో డిసిపి మురళీధర్, రవీందర్, అబ్దుల్ బారి, అదనపు డిసిపిలు సంజీవ్, సురేష్‌కుమార్‌తోపాటు ఏసిపిలు, ఇన్స్‌పెక్టర్లు, ఆర్ఐలు పాల్గొన్నారు.

వారంటీ లేని గ్యారంటీలు వద్దు

నవతెలంగాణ-గోవిందరావుపేట

వారంటీ లేని ఆరు గ్యారంటీలు మనకు వద్దు అని, కేసీఆర్ సంక్షేమ పథకాలే ముద్దు అని ములుగు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి అన్నారు. మంగళవారం మండల వ్యాప్తంగా కారు ప్రచారం హోరెత్తింది. బడే నాగజ్యోతి కి ప్రజలు కార్యకర్తలు బ్రహ్మరథం పట్టారు. మచ్చాపూర్, బుసాపూర్, చల్వాయి గోవిందరావుపేట, దుంపెలగూడెం, రాంనగర్‌తండా, పస్రా సంత, మొద్దులగూడెం, లక్ష్మీపురం, కర్లపల్లి, చంద్రు తండాల్లో బోనాలు, బతుకమ్మలతో ఆడబిడ్డలు, చేపల వలలతో మత్స్యకారులు వివిధ కుల పెద్దలు ఘనస్వాగతం పలికారు. మండలవ్యాప్తంగా కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు చెందిన సుమారు 1236మంది బీఆర్ఎస్‌లో చేరారు.వారికి పార్టీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా బడే నాగజ్యోతి మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీలతో పాటు ఇవ్వని హామీలను సైతం అమలు చేసి.. సామాన్య ప్రజానికానికి అండగా నిలిచిన ఘనత బీఆర్ఎస్‌కే దక్కుతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అసమర్థ పాలనకు కర్ణాటక రాష్ట్రంలో తలెత్తుతున్న పరిస్థితులే నిదర్శనమని అన్నారు. అభివద్ధి పనుల పట్ల, ప్రజలకు ఇచ్చిన హామీలను బుట్టదాఖలు చేయడం, ప్రజా సంక్షేమాన్ని విస్మరించడం కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు వెన్నతో పెట్టిన విద్య అన్నారు. కర్ణాటకలో రైతులకు పండించిన పంటలు ఎండిపోతున్నప్పటికీ.. అక్కడి కాంగ్రెస్ ప్రభుత్వం నుండి కనీస స్పందన లేదన్నారు. అన్నదాతల సంక్షేమానికి బీఆర్ఎస్ పెద్ద పీట వేసిందన్నారు. కేసీఆర్ సీఎం అయ్యాక వికలాంగుల పింఛను రూ.200 నుంచి రూ.4016 పెంచారన్నారు. వద్దులు,వితంతువులు, ఒంటరి మహిళలు, బీడికార్మికులకు రూ.2016 పెన్షన్ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. మళ్లీ అధికారంలోకి రాగానే వికలాంగుల పెన్షన్ రూ.6016, ఆసరా పెన్షన్ రూ.5016 చేస్తామన్నారు. రైతులకు పెట్టుబడి సాయం ఎకరాకు 16వేలకు పెంచడం జరుగుతున్నదని అన్నారు. కార్యక్రమంలో మండల ఎన్నికల ఇన్‌చార్జి సాంబారి సమ్మ రావు, గ్రంథాలయం చైర్మన్ పోరిక గోవింద్ నాయక్, ఆత్మ చైర్మన్ దుర్గం రమణయ్య, ఎంపీపీ సూడి శ్రీనివాస్ రెడ్డి, జెడ్పీటీసీ తుమ్మల హరిబాబు, మండల అధ్యక్షుడు సూరపునేని సాయికుమార్, రైతు బంధు కోఆర్డినేటర్ పిన్నింటి మధుసూదన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.




భూపాలపల్లి పట్టణ అభివృద్ధికి ప్రత్యేక కృషి

- **భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి**

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

భూపాలపల్లి పట్టణ అభివద్ధి కి ప్రత్యేక కషి చేసి కోట్ల రూపాయలతో అభివద్ధి చేయడం జరిగిందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి అన్నారు. మంగళవారంఎన్నికల ప్రచారంలో భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డు వేశాలపల్లిలో ఇంటింటి ప్రచారంలో మాజీ మంత్రి ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య తో కలిసి నేరుగా ప్రజలను కలుస్తూ ఓటును అభ్యర్థించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఒక కుటుంబ సభ్యుడిగా ఆహ్వానించి పూర్తి సహకారం అందిస్తాం అంటున్న తరుణం చాలా సంతోషం గా ఉందన్నారు. 2009 కి ముందు అభివద్ధి కి దూరంగా ఉన్న భూపాలపల్లి నినేను ఎమ్మెల్యే గా గెలిచిన తరువాత భూపాలపల్లి పరిసర గ్రామాలను కలుపుతూ మున్సిపాలిటీగా ఏర్పాటు చేసి ఎంతో అభివద్ధి చేయడం జరిగిందన్నారు. రోడ్ల విస్తరణ,సేడ్ డ్రైన్ ల నిర్మాణలు చేపట్టి స్థానిక ప్రజాల జీవన ప్రమాణాలు పెంచడం జరిగిందని వివరించారు. రెండవ సారి ఎమ్మెల్యే గా గెలిచిన ప్రకతి సహకరించక పోయిన మొదటి రెండు ఏళ్ళు కరోన లో అభివద్ధి నామమాత్రంగా ఉన్న గడిచిన మూడు ఏళ్లలో ప్రభుత్వ సహకారంతో వేశాలపల్లి వార్డును ప్రత్యేక దష్టితో సెంటర్ లైటింగ్ సిస్టం తో రోడ్డు ను ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు.వేశాలపల్లి ప్రజల ఆత్మగౌరవ ప్రతీకగా రెండు పడకల ఇళ్లను నిర్మించి లబ్ధిదారులకు అందజేయడం చేయడం జరిగిందన్నారు.ముఖ్యమంత్రి సహకారంతో రానున్న 5ఏళ్లకు సరిపడా మేనిఫెస్టో విడుదల చేయడం జరుగుతుందన్నారు.మరో సారి అవకాశం కల్పించండి ఆగి ఉన్న అభివద్ధి పనులను, రెండు పడకల ఇళ్ల నిర్మాణాలను,గహలక్ష్మీ లను,బీసీ బంధు లను కొనసాగిస్తామన్నారు. కుట్రలకు పోను, కుతంత్రాలు చేయను ఒక్కసారి వేటు వేస్తే 5ఏళ్ళు పాలేరు లెక్క పనిచేస్తా తప్ప పాలకుడిగా ఏ రోజు వ్యవహరించను అని భరోసా ఇచ్చారు. కావున కారు గుర్తుకు ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కటకం జనార్ధన్ ,స్థానిక వార్డు కౌన్సిలర్ భానోత్ రజిత జుమ్ములాల్ తోపాటు కౌన్సిలర్లు టిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి : సీఐటీయూ

నవతెలంగాణ-మహబూబాబాద్

అసంఘటితరంగ కార్మికుల సంక్షేమం కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కుంట ఉపేందర్ డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక సీఐటీయూ కార్యాలయంలో పట్టణ కమిటీ విస్తతస్థాయి సమావేశం జనార్ధన్ అధ్యక్షతన నిర్వహించారు. కుంట ఉపేందర్ పాల్గొని మాట్లాడుతూ... రాష్ట్రవ్యాప్తంగా సుమారు కోటి మంది అసంఘటిత రంగ కార్మికులు పనిచేస్తున్నట్టు తెలిపారు. స్కీం వర్కర్లకు కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలని, పని భద్రత కల్పించాలని, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని కోరారు. అంగన్వాడీ టీచర్లకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ టీచర్‌కు రూ.10లక్షలు ఇవ్వాలని, ఆయాకు రూ.5లక్షలు ఇవ్వాలని, పని భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. భవనిర్మాణ కార్మికులకు మోటార్ సైకిల్ ఇవ్వాలని, లేబర్ మరణిస్తే రూ.10 లక్షల సౌకర్యం కల్పించాలని, స్ట్రీట్‌వెండార్లకు అడ్డా సౌకర్యాలు ఏర్పాటు చేయాలని కోరారు. హైర్ బస్ డ్రైవర్లకు కనీస వేతనం రూ.26,000 ఇచ్చి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో కార్మికులక డిమాండ్లను పెట్టాలని, లేదంటే రాబోయే కాలంలో ఎవరైతే కార్మికుల పక్షాన ఉంటారో వారితోటే ఉంటారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు, జిల్లా నాయకులు రాజమౌళి, కుమ్మరి కుంట నాగన్న, తోట శీను, గుట్టయ్య, రాధిక, వెంకన్న, రవి, రాములు, నూనె శీను కాంతి, బాలు, శ్యామ్, చందు, తదితరులు పాల్గొన్నారు.



రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వం

మొదటి పేజీ తరువాయి

దేశ చరిత్రలో కాంగ్రెస్ పార్టీ చేసిన సంక్షేమ పథకాలు చారిత్రాత్మకంగా మిగిలిపోయాయని అన్నారు. ప్రాజెక్టులు నిర్మించి అన్నదాతకు సాగునీరు అందించారని అన్నారు. ఇందిరా గాంధీ గరీబి హఠావ నినాదంతో బ్యాంకుల జాతీయకరణ చేసి ఎస్సీ, ఎస్టీలకు భూములు పంచారని అన్నారు. రాజీవ్‌గాంధీ భారతదేశాన్ని సాంకేతిక విప్లవం వైపు మళ్ళించారని పరిశ్రమలు స్థాపించారని, విద్యా, వైద్య సంస్థలు నెలకొల్పి దేశానికి అంకితం చేశారని అన్నారు. మానుకోడ నియోజకవర్గంలో మురళినాయక్ గెలుపు కోసం బలరాంనాయక్ కూడా ప్రచారంలో పాల్గొంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రామిశెట్టి వీరేందర్, ప్రసాద్, శీను, వెంకన్న, పట్టణ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్‌ను గెలిపించండి

- **బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించాలి**
- **ఆరు గ్యారెంటీలు తప్పకుండా అమలవుతాయి**
- **భూపాలపల్లి కాంగ్రెస్ అభ్యర్థి గండ్ర సత్యనారాయణరావు**

నవతెలంగాణ-చిట్యాల

తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని, బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించాలని, ఆరు గ్యారెంటీ పథకాలను తప్పకుండా అమలు అవుతాయని కాంగ్రెస్ పార్టీ భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర సత్యనారాయణరావు అన్నారు. మంగళవారం ప్రజా దీవెన యాత్రలో భాగంగా మండలంలోని దూదిపల్లి, పాసిగడ్డతండా, లక్ష్మీపురంతండా, ఒడితల,గోపాలపురం, చల్లగరిగ గ్రామాలలో ప్రచార కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామాల్లోని ప్రజలు మహిళలు అడుగడున బ్రహ్మరథం పడుతూ ఘన స్వాగతం పలికారు. అనంతరం గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ గత 20 ఏళుగా ఓడిన గెలిచిన ప్రజాక్షేత్రంలో ఉంటూ ప్రజాసేవకే అంకితమయ్యానని అన్నారు. ఈసారి తప్పనిసరిగా తనను గెలిపించాలని ప్రజల్ని కోరారు. రాష్ట్ర ప్రజలు ఏ ఆకాంక్షతో రాష్ట్రాన్ని సాధించుకున్నారో అది నేడు రాష్ట్రంలో నెరవేరడం లేదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో అవినీతి పెరిగిపోయిందని అన్నారు. రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి ప్రజలపై పెనుబారం మోపుతూ కేసీఆర్ ప్రభుత్వం కుటుంబ పాలన చేస్తూ రాష్ట్రాన్ని దోచుకుంటొందన్నారు. రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారని విమర్శించారు. ఇలాంటి ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలంటే రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీని అధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆదరించి పట్టం కట్టాలని అన్నారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు మండల నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



పోలీసు శిక్షణా కేంద్రంలో పటేల్ జయంతి



నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

మామునూరు పోలీసు శిక్షణా కేంద్రంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి కార్యక్రమంతోపాటు పోలీసు అమరవీరుల దినోత్సవాన్ని నిర్వహించారు. మంగళవారం మామునూరు పోలీసు శిక్షణా కేంద్రంలో పోలీసు అమరవీరుల సంస్మరణార్థం ఓపెన్ హౌజ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి శిక్షణా కేంద్రం ప్రిన్సిపాల్ పూజ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పూజ మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశంలోని వివిధ సంస్థానాలను దేశంలో విలీనం చేసి జాతీయ సమైక్యతకు కృషి చేశారన్నారు. వివిధ పాఠశాలల నుండి హాజరైన విద్యార్థినీ, విద్యార్థులకు వివిధ రకాలైన తుపాకులు, మందుగుండు సామాగ్రి, ఆయుధాలను వినియోగం, వాటి ప్రాముఖ్యత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ రమేష్, శ్రీనివాస్, భిక్షపతి, పాండు నాయక్, క్యాంప్‌లోని హెచ్ఎం శ్రీశర్మ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు జాగ్రత్త వహించాలి

- వరంగల్ జిల్లా కలెక్టర్ పీ.ప్రావీణ్య



నవతెలంగాణ-వరంగల్

ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు నామినేషన్లు వేసేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని, అఫిడవిట్ లలో ఏ ఒక్క కాలంను ఖాళీగా ఉంచొద్దని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.ప్రావీణ్య పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో జరిగిన సమావేశంలో నామినేషన్ల ప్రక్రియ, సువిధ ఆప్ ద్వారా ఆన్లైన్‌లో అభ్యర్థి నామినేషన్ వేసిన అఫిడవిట్ వివరాలు పొందు పరచడం, పోలింగ్ కేంద్రాల వనరబులిటీ మ్యాపిం గ్, పోస్టల్ బ్యాలెట్ నిర్వహణ తదితర అంశాలపై ఎన్నికల సంఘం నిబంధనల మేరకు కూలంకషం గా వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడు తూ కేంద్ర ఎన్నికల సంఘం మార్గదర్శక సూత్రాల ప్రకారం నామినేషన్ కేంద్రాల ఏర్పాట్లు, నామినేషన్ పత్రాలు పూరించడంలో చేపట్టవలసిన మార్గద ర్శకాల గురించి వివరించారు. ఇంటిలిజెన్స్, ఇన్క మ్ టాక్స్ కమర్షియల్ టాక్స్, రైల్వే పోలీస్ అందరి సమన్వయంతో వనరబులిటీ లేకుండా ప్రశాంత మైన వాతావరణంలో ఎన్నికల నిర్వహించే విధంగా చర్యలు తీసుకున్నామన్నారు.

జిల్లాలో 81,719 కొత్త ఎపిక్ కార్డులు రాగా ఇప్పటికే 50 వేలకు పైగా పోస్టల్ శాఖ ద్వారా పంపిణీ చేయడం జరిగిందని, మిగి లినవి తక్షణమే పంపిణీ చేయుటకు చర్యలు తీసుకున్నామన్నారు. పోస్టల్ బ్యాలెట్ సర్వీస్ ఓటర్స్ జిల్లాలో 519 మంది ఉన్నారని, సర్వీస్ ఓటర్లు, ఎన్నికల విధులు నిర్వర్తించే సిబ్బందికు ఎలక్షన్ డ్యూటీ సర్టిఫికెట్ ద్వారా ఓటు హక్కు వినియోగంపై వివరించారు. ఈ సందర్భంగా ఈ అంశాలపై రాజకీయ ప్రతినిధులలో ఉన్న సందేహా లను కలెక్టర్ నివత్తి చేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ఆర్డీవోవాసు చంద్ర, ఎన్నికల సెల్ సూపరింటెండెంట్లు విశ్వ నారాయణ, జగదీష్, వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధు లు పాల్గొన్నారు.

ఆర్ఎంపీల అధ్యక్షునిగా డాక్టర్ దేవేందర్ రెడ్డి

ఎల్కతుర్తి : ఆర్ఎంపి పిఎంపి వెల్ఫేర్ అధ్యక్షుడిగా మండల కేంద్రం చెందిన డాక్టర్ దేవేందర్ రెడ్డిని ఆర్ఎంపీ డాక్టర్లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం ఆయన తనపై నమ్మకం ఉంచి వారికి కృతజ్ఞతలు తెలిపారు.

ఎన్నికల శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

- పీవోలు, ఏపీవోలకు ఎన్నికల నిర్వహణపై శిక్షణ
- ఎన్నికలను సద్వినియోగం చేసుకోవాలి
- పీవో, ఏపీవోలకు ఎన్నికల నిర్వహణపై శిక్షణ



నవతెలంగాణ-వరంగల్

ఎన్నికల శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని వరంగల్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.ప్రావీణ్య పేర్కొన్నారు. మంగళవారం ఎల్‌బి కళాశాలలో ప్రిసైడింగ్ (పిఓ), అసిస్టెంట్ ప్రిసైడింగ్ (ఏఓ) అధికారులకు ఏర్పాటు చేసిన ఎన్నికల శిక్షణ శిబిరాన్ని వరంగల్ తూర్పు రిటర్నింగ్ అధికారి షేక్ రిజవాన్ బాషా తో కలసి కలెక్టర్ సందర్శించి శిక్షణ విధానాన్ని పరిశీలించి సమర్థవంతంగా నిర్వహించడానికి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడుతూ జలాల్లోని 3 అస్లెంబ్లీ నియోజకవర్గాలకు గాను 2036 సిబ్బందిని కేటాయిం చడం జరిగిందని అన్నారు. వరంగల్ తూర్పునకు 981 పోలింగ్ సిబ్బందిని కేటాయించి మూడు రోజుల పాటు బ్యాచ్‌ల వారీగాతొలివిడత శిక్షణ అందజేయడం జరుగుతుందని, ఎన్నికల్లో ప్రైసైడింగ్ అధికారులు, సహాయ ప్రైసైడింగ్ అధికారుల పాత్ర కీలకమని, ఎన్నికల సంఘం రూపొందించిన పుస్తకాన్ని అధికారులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని, నియమాలను పాటించాలని, ఎన్నికల సంఘం జారీ చేస్తున్న నూతన నిబంధనలు, ప్రకారం ఎన్నికలను నిర్వ హించాలని, ఎన్నికల పట్ల నిర్లక్ష్యం వహించ కూడద ని, పోలింగ్ సందర్భంగా నిర్వహించాల్సిన విధులు, చేయకూడని వాటిపై అవగాహన ఉండాలన్నారు. శిక్షణ పొందిన రోజు నుండి పోలింగ్ ముగిసేవరకు తీసు కోవాల్సిన అన్నిజాగ్రత్తల పట్ల అధికా రులుగా విధులు నిర్వహించే వారికి అన్ని అంశాలపట్ల పూర్తి అవగాహన ఉండాలని తెలిపారు. ఎన్నికల విధులకు నియమిం చబడినఉద్యోగులు, సిబ్బంది ఎలాంటి పార్టీలకు అభ్యర్థులకు అనుబంధంగా ఉండకూడదని, ఎన్నికల ప్రవర్తన నియ మావళి కఠినంగా అమలు చేయబడుతు న్నందున జాగ్రత్తగా విధులు నిర్వహించాలని, పోలింగ్ రోజు, పోలింగ్ ముందు రోజు చేయాల్సిన పనులను చెక్ లిస్ట్ తయారు చేసుకుని, అందుకు అనుగుణం గా విధులు నిర్వహించాలని, పోలింగ్ సందర్భంగా ప్రతి పిఓ తీసుకోవాల్సిన మెటీరియల్, ఈవీఎంల నిర్వహణ, ఓటరు జాబితా మార్క్‌డ్ కాపీ, పిఓ, ఏపిఓ డై రీ, వారి విధులు, పోలింగ్ కేంద్రం బ యట ప్రదర్శించాల్సిన సామాగ్రి, పోలిం గ్ కేంద్రంలోకి అనుమతించారు.

ఈ సందర్భంగా రెండవ సేషన్‌లో వివిఫ్యాట్‌లపై ప్రాక్టికల్‌గా సిబ్బందికి ఇస్తున్న శిక్షణను కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈఓ రాం రెడ్డి, తహశీల్దార్ నాగేశ్వర్‌రావు, మాస్టర్ ట్రైనీ సందీప్ కుమార్, డిఎస్ ఓ.వేణు గోపాల్, సూపరింటెండెంట్ హబీబ్, ఎన్నికల డి.టి.మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ హత్యారాజకీయాలకు నెలవు : వీ.ప్రకాష్

నవతెలంగాణ-నర్సంపేట

కాంగ్రెస్ హత్యా రాజకీయాలకు నిలయమని.. తెలంగాణలో ఈ సంస్కృతిని ప్రోత్సహించడానికే ఓ క్రిమినల్‌కు పీసీసీ పదవీని అప్పగించిందని రాష్ట్ర జలవనరుల అభివృద్ధి సంస్థ చైర్మన్, బీఆర్ఎస్ నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జీ వీ.ప్రకాష్ అన్నారు. మంగళవారం బీఆర్ఎస్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ప్రకాష్ మాట్లాడుతూ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డిపై హత్యాయత్నం సంఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కాంగ్రెస్‌పార్టీయే నేరచరిత్ర కలిగిందని 1991లో చెన్నారెడ్డిని ముఖ్యమంత్రి పదవీ నుంచి తొలగించడానికి కుట్ర పన్ని రాయలసీమకు చెందిన వైఎస్.రాజశేఖర్‌రెడ్డి, నెదురుమల్లి జనార్ధన్ రెడ్డి హైదరాబాద్‌లో హత్య కలహాలను సృష్టించారని తెలిపారు. కొత్త ప్రభాకర్‌రెడ్డిని రాజు అనే కాంగ్రెస్ కార్యకర్త కత్తితో పొడిచిన సంఘటనను పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి మెండికత్తి సంఘటనతో పోల్చడం దుర్మార్గమన్నారు. రేవంత్ తీరు దొంగే దొంగ అన్నట్లు ఉందని విమర్శించారు. పట్టపగలు రెడ్ హ్యాండడ్‌గా పట్టుపడిన దొంగ రేవంత్‌రెడ్డిఅని ఎద్దేవచేశారు. తెలంగాణ రాష్ట్రం



హత్యారాజకీయాల సంస్కృతికి దూరంగా ఉం టుందని, కాంగ్రెస్ తిరిగి ఈ సంఘటనతో హత్యారా జకీయాలకు తెరలేపిందని దుయ్యపట్టారు. ఈ నేర సంఘటనలను తెలంగాణ ప్రజలు తీవ్రంగా ఖండిం చాలని వీటిని ప్రోత్సహిస్తున్న వారిని దగ్గరకు రానివ్వొ ద్దని కోరారు. ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ కొత్త ప్రభాకర్‌రెడ్డిపై జరిగిన హత్యాయత్నం సంఘటన గుబ్సకరమని కాంగ్రెస్ దిగజారుడు రాజకీయాలకు నిదర్శమన్నారు. ఈసమావేశంలో మాజీ సర్పంచ్ నల్లా మనోహరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పొన్నం మొగిళి, బీఆర్ఎస్ నాయకులు నీల శ్రీధర్‌రావు, నామాల సత్య నారాయణ తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ అధికారుల పాత్రకీలకం

- తూర్పు రిటర్నింగ్ అధికారి షేక్ రిజ్వాన్‌బాషా



నవతెలంగాణ-వరంగల్

ఎన్నికల నిర్వహణలో పోలింగ్ అధికారుల పాత్ర కీలకమని వరంగల్ (తూర్పు) నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి షేక్ రిజ్వాన్ భాషా అన్నారు. మంగ ళవారం ఎల్‌బి కళాశాలలో ప్రిసైడింగ్ (పిఓ), అసి స్టెంట్ ప్రిసైడింగ్ (ఏపిఓ)అధికారులకు ఏర్పాటు చేసిన ఎన్నికల శిక్షణ శిబిరాన్ని సందర్శించి శిక్షణ విధానాన్ని పరిశీలించి సమర్థవంతంగా నిర్వహించడానికి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సిబ్బందికి ఎలాంటి సందేహాలు ఉన్న నివృత్తి చేసుకోవాలని చెప్పా రు. నిర్లక్ష్యం వహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఎన్నికల శిక్షణలో భాగం గా తొలి విడత ట్రైనింగ్‌ను అందజేయడం జరుగుతుం దని, ఎన్నిక నిర్వహణ విధానంలో భాగంగా బ్యాలెట్, కంట్రోలింగ్ యూనిట్, వీవీ ప్యాట్ ల అమరిక తదితర అంశాల గురించి అధికారులు సంపూర్ణ అవగాహన ఏర్పరచుకోవాలని, బాధ్యతయుతంగా, సమర్థవంతంగా విధులు నిర్వహించాలని, శిక్షణను ఛాలెంజ్‌గా స్వీకరించాలన్నారు. 2వ, 3వ దఫాల్లో శిక్షణ అందజేస్తామని, పిఓలకు సెక్టార్ ఆఫీసర్స్ పూర్తి సహకారం అందజేస్తారన్నారు. ఈ శిక్షణ కార్యక్రమం లో అదనపు కమిషనర్ అనిసుర్‌రషీద్, ఆర్‌డీఓ వాసు చంద్ర, తహశీల్దార్ నాగేశ్వర్‌రావు, ఈఈ సంజయ్‌కుమార్, మాస్ట ర్ ట్రైనీసందీప్‌కుమార్, డీఎస్ఓ వేణుగోపాల్ పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణకు పోలింగ్ అధికారుల పాత్ర కీలకం

నవతెలంగాణ-వరంగల్

ఎన్నికల నిర్వహణలో పోలింగ్ అధికారులు భూమిక ముఖ్యమైనదని వర్ధన్నపేట నియోజక వర్గ రిటర్నింగ్ అధికారి అశ్విని తానాజీ వాకాడే అన్నారు. మంగళవారం బొల్లికుంట వాగ్దేవి కాలేజీ లో 334 మంది ప్రిసైడింగ్ (పిఓ), అసిస్టెంట్ ప్రిసై డింగ్ (ఏపిఓ)అధికారులకు ఏర్పాటు చేసిన ఎన్నికల శిక్షణ శిబిరాన్ని సందర్శించి శిక్షణ విధా నాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికల సి బ్బందికి ఎలాంటి సందేహాలు ఉన్న నివత్తి



చేసుకోవాలని చెప్పారు. నిర్లక్ష్యం వహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్ లు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హనుమకొండ
బుధవారం నవంబర్ 01, 2023

బీఆర్ఎస్ చేతల ప్రభుత్వమే : ఎమ్మెల్యే వొడితెల సతీష్



నవతెలంగాణ-ఎల్కతుర్తి

ఎల్కతుర్తి మండలంలోని సూరారం, గుడిబం డ, వల్బాపూర్, వీరనారాయణపూర్, దగ్గొరిపల్లి, పెంచికల్ పేట్, కోతులనడుమ, శాంతినగర్ గ్రా మాల్లో హుస్నాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే సతీ ష్‌కుమార్, హుస్నాబాద్ బీఆర్ఎస్ ఎన్నికల ఇంచార్జ్ మాజీమంత్రి పెద్దిరెడ్డిలు ఎన్నికల ప్రచారాన్ని నిర్వ హించారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలో అమలు చేస్తున్న అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు, నవంబర్ 30న జరిగే ఎన్నికలలో కారు గు ర్తుకు ఓటేసి హుస్నాబాద్ ఎమ్మెల్యేగా మూడవసారి సతీష్ కుమార్‌ను భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని కోరారు.

సంక్షేమ, అభివృద్ధి పథకాలే గెలిపిస్తాయి

- 50 వేల మెజారిటీతో విజయం సాధిస్తా : దాస్యం



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

వరంగల్ పశ్చిమ నియోజకవర్గం లో మంగళవారం రోజు 6వ డివిజన్‌లో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి, ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ ప్రజా ఆశీర్వాద యాత్రలో పాల్గొని ఇంటి ఇంటికి ప్రచారం నిర్వహించారు. డివిజన్లో పెద్దఎత్తున మహిళలంతా కదిలి వినయ్‌భాస్కర్‌కు సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ వినయ్ భాస్కర్ మాట్లాడుతూ ఎక్కడికెళ్లినా ప్రజా ఆశీర్వాద యాత్రలో ప్రజల ఆదరణ చూసి ఈసారి 50వేల మెజారిటీతో ఖచ్చితంగా గెలుస్తాననే దీమాను వ్యక్తంచేశారు. గత పది ఏళ్లలో సంక్షేమ,అభివద్ధి కార్యక్రమాలు ఎన్నో జరిగాయని అవే గెలిపిస్తాయని అన్నారు. ఎన్నికల సమయంలో ఇతర పార్టీల వారు వస్తారని, ఎన్నికలు ఉన్నా లేకున్నా మీలో ఒక కుటుంబ సభ్యుడిగా, ఒక సోదరుడిగా ఏ సమస్య వచ్చినా మీకు అండగా ఉన్నానని ఈ సందర్భంగా తెలిపారు. కరోనా కష్టసమయంలో మీ వాడకు, మీ గల్లికి, మీ ఇంటికి వచ్చాననే విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు.కరోనా విపత్కర పరిస్థితుల్లో ఇబ్బందుల్లో ఉన్నటువంటి వారిని హస్పిటల్లో కలిసి పరామర్శించి వారికి అండగా నిలిచానన్నారు. వరదలు వచ్చినప్పుడు, మీకుకష్టాలు వచ్చినా కూడా మీ కష్టసుఖాలలో పాలుపంచుకున్నానన్నారు. సబ్బండ వర్గాల సంక్షేమం కోసం కెసిఆర్ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ఇంటింటికీ, గడపగడపకు అందేలా చూస్తున్నారని అన్నారు. అందులో భాగంగా కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సీఎంఆర్ఎఫ్ వంటివి వచ్చినప్పుడు నేనే మీ ఇంటికి స్వయంగా వచ్చి ఇచ్చానని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కొంత మంది రాజకీయ నాయకులు,వలస పక్షులు ఎన్నికలు వచ్చినప్పుడే ఇక్కడికి రావడం, కల్లబొల్లి మాటలు చెప్పి ఎన్నికల్లో లబ్ది పొందాలని చూస్తున్నారని అన్నారు. వారు మీకు ఎటువంటి ఆపద వచ్చినా మీ వాడకు రారు, మీ ఇంటికి రారు, మీకు కష్టం వచ్చినప్పుడు కూడా రాని వారి గురించి ఆలోచించకుండా మీ కష్టసుఖాల్లో పాలుపంచుకునే నన్ను మీరు ఆశీర్వదించి, భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు. ఈ గులాబీ జెండా అండగా ఉన్నన్ని రోజులు ప్రజలకు ఎటువంటి కష్టాలు రావని,కేసీఆర్ అనేక రకాల వాగ్దానాలు నెరవేర్చారన్నారు. 6వ డివిజన్‌కు చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఉస్మాన్ ఆధ్వర్యంలో 200 మంది కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారిని ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్ పార్టీ కండువా కప్పి, బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల డివిజన్ ఇంచార్జ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్, స్థానిక కార్పొరేటర్ చెన్నం మధు, మాజీ కార్పొరేటర్ మిర్యాల్ కార్ దేవేందర్ తో పాటు ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పశ్చిమ ఓటర్లు పట్టం కట్టేదెవరికో..?







నవతెలంగాణ-హన్మకొండ

వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో ప్రచార పర్వం ఊపందుకుంది. ఎన్నికలకు కేవలం నెలరోజులు మాత్రమే గడువు ఉండడంతో దాదాపు అన్నిప్రధాన రాజకీయ పార్టీలు తమ అభ్యర్థుల్ని ప్రకటించాయి. ప్రధానంగా ఇక్కడ త్రిముఖ పోటీఉంటుందనిఅంచనా అధికార బీఆర్ఎస్ నుండి దాస్యం వినయ్‌భాస్కర్, కాంగ్రెస్ నుండి నాయిని రాజేందర్‌రెడ్డి, బీజేపీ నుండి రావు పద్మ తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు.

దాస్యం వినయ్ భాస్కర్ (బీఆర్ఎస్) ....

ముఖ్యమంత్రి కేసీఆర్ నెల క్రితమే 115 మంది అభ్యర్థుల్ని ప్రకటించారు. పశ్చిమ నియోజకవర్గం నుండి దా స్యం వినయ్‌భాస్కర్‌కు మళ్లీ టికెట్ కేటాయించి బీ ఫామ్ కూడా అందజేశారు. నియోజకవర్గంలో అందరికన్నా ముందుగా గత నెల రోజుల క్రితమే దాస్యం తన ప్రచారాన్ని ప్రారంభించారు. డివిజన్ల వారీగా ఆత్మీయ సమ్మేళనాలను ఏర్పాటు చేస్తున్నారు. ప్రతి వంద మందికి ఒక ఇంచార్జీని నియమించి పకడ్బందీగా ప్రచారం చేస్తున్నారు. ప్రతిరోజు రెండు డివిజన్లలో గడపగడపకు పాదయాత్ర చేస్తూ నియోజకవర్గంలో ఎంతో అభివృద్ధి చేశానని మళ్లీ ఆశీర్వదిస్తే ఇంకా అభివృద్ధి చేస్తానని ప్రతి ఓటర్‌ను కలుసుకుంటూ తమకు ఓటు వేయాలని వేడుకుంటున్నారు. అయితే ఇక్కడ గత రెండుసార్లు అధికమెజార్టీతో గెలిచిన దాస్యంకు ఇప్పుడు గెలపు అంతసులభం కాదని పరిశీలకులు అంటున్నారు.

నాయిని రాజేందర్ రెడ్డి (కాంగ్రెస్) ....

ఇక్కడ కాంగ్రెస్ పార్టీ కొంత గందరగోళంలో ఉంది.. జంగా రాఘవరెడ్డి, నాయిని రాజేందర్ రెడ్డి లు టికెట్ కోసం తీవ్రంగా ప్రయత్నించడంతో అధిష్టానానికి తలనొప్పిగా మారింది.చివరికి రెండు రోజుల క్రితమే నాయిని రాజేందర్‌రెడ్డిని అభ్యర్థిగా ప్రకటించడంతో నాయిని ఊపిరి పీల్చుకున్నారు. ఈసారి ఎలాగైనా గెలవాలని తీవ్రంగా ప్రయత్నిస్తూ ప్రచారం ముమ్మరంగా కొనసాగిస్తున్నాడు. అయితే టికెట్ కోసం తీవ్రంగా ప్రయత్నించి నిరాశలో ఉన్న జంగా రాఘవరెడ్డి నాయినికి పూర్తిగా సహకరిస్తేనే విజయంసాధించే అవకాశాలు న్నాయి. ఒకవేళ ఆయన ఇండిపెండెంట్‌గా పోటీ చేస్తే పరిస్థితులు తారుమారయ్యే అవకాశం ఉంది.

రావు పద్మ(బిజేపి)

నియోజకవర్గంలో బీజేపీలో కూడా టికెట్ కోసం ఏనుగుల రాకేష్‌రెడ్డి రావు పద్మ పోటా పోటీగా ప్రయత్నించారు చివరికి రావు పద్మకు అధిష్టానం టికెట్ కేటాయించడంతో ఏనుగుల రాకేష్ రెడ్డి కన్నీటిపర్యంతంమయ్యారు. రావుపద్మ కూడా గత మూడు రోజుల నుండి ప్రచారం ప్రారంభించి నియోజకవర్గంలో సుడిగాలి పర్యటనలు చేస్తున్నారు. అయితే బిజెపి రాష్ట్ర అధ్యక్షులుగా బండి సంజయ్ ఉన్నప్పుడు మంచి ఊపులో ఉన్న పార్టీ రాష్ట్రఅధ్యక్షుని మార్చడంతో పరిస్థితి మారింది. యువతలో మంచి క్రేజ్‌ఉండి టికెట్ ఆశించి బంగపడ్డ రాకేష్ రెడ్డి రావు పద్మకు సహకరిస్తారో లేదో వేచి చూడాలి.

మహిళా ఓటర్లే న్యాయ నిర్ణీతలు...

ఎన్నికల కమిషన్ కూడా ఓటర్ల జాబితా విడుదల చేసింది నియోజకవర్గంలో 2,77,125 ఓటర్లు ఉన్నారు. ఇందులో స్త్రీలు 1,39, 976 మంది పురుషులు 1,37,139, ట్రాన్స్ జెండర్లు 10 మంది ఉన్నారు. ఈ నియోజకవర్గంలో దాదాపు 2000 మంది స్త్రీ ఓటర్లు ఎక్కువఉన్నారు. హనుమకొండ జిల్లాలో రెండు అసెం బ్లీ సెగ్మెంట్లు ఉన్నాయి ఎన్నికల నిర్వహణకు పరకాల లో 239 పోలింగ్ స్టేషన్లు, వరంగల్ పశ్చిమ లో 244 పోలీస్ స్టేషన్లు 483 పోలింగ్ స్టేషన్లు అధికారులు ఏర్పాటు చేశారు. పశ్చిమ నియోజకవర్గంలో మిగతా వర్గాల కన్నా భిన్నమైన ఓటర్లు ఉన్నారు.నగరంలో మేధావులు, విద్యావంతులు, విద్యార్థులు, కార్మికులు, కర్షకులు ఆటో కార్మికులు, మహిళా విద్యావంతులు, యువకులు ఇలా అన్నిరంగాల్లో కలబోసిన ఓటర్లు కలిగి ఉండడం వల్ల ఇక్కడ ఓటరు నాడి కనిపెట్టడం కష్టమే.

నాయిని ప్రజాదీవెన యాత్ర సక్సెస్





నవతెలంగాణ-సుబేదారి

వరంగల్ పశ్చిమ నియోజకవర్గం హన్మకొండ 50వ డివిజన్ జులై వా డ రాక్ హాస్పిటల్ జెండా, గ్లోబల్ స్కూల్, మస్జీద్ ఏ అక్ష, వెంకటేశ్వర స్వామి టెంపుల్, కేజీఎన్ ఫంక్షన్ హాల్, పోస్టల్‌కాలనీ, ఖుబామస్జీద్, (ఆంజనేయ స్వామి టెంపుల్) మీదుగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి నాయిని రా జేందర్‌రెడ్డి ప్రజా దీవెన పాదయాత్ర సాగింది. ఈ పాదయాత్రలో మాజీ ఎంఎల్‌సీ కపిలవాయి దిలీప్‌కుమార్ పాల్గొని యాత్రకు సంఘీభావం తెలిపారు. రాష్ట్రంలో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి ప్రతి కార్యకర్త, వారి జెండా అజెండా కాంగ్రెస్ పార్టీని గెలిపించడమే లక్ష్యంగా పెట్టుకోవాలని నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. తె లంగాణలో అభివృద్ధి జరిగిందంటే అది కేవలం ఒక కేసిఆర్ కుటుంబానికే జ రిగిందన్నారు. బీఆర్ఎస్‌పాలనలో తెలంగాణాలో అభివృద్ధి అంత ఒక కేసిఆర్ కుటుంబానికే పరిమితమైంది. నీళ్ళు,నిధులు, నియమాకాలంటూ అధికారం లోకి వచ్చాక వాటిని పూర్తిగా విస్మరించిందని అన్నారు. మిగులు బడ్జెట్ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టివేశారు. మ్యానిఫెస్టోలో దళిత, గిరిజన, బడు గు, బలహీన వర్గాలకు ఇచ్చిన హామీలను పక్కన పెట్టి ఆర్భాటాలు, అబద్ధాలు మాయమాటలతో పరిపాలన కొనసాగితున్నారు. అమరుల ఆశయాలను తుంగలో తొక్కి అధికారాన్ని అడ్డుపెట్టుకొని కమీషన్ల రూపంలో అక్రమంగా కోట్లాది రూపాయలు కూడబెట్టిండు అని దుయ్యబట్టారు. కేసిఆర్ దొర గడీలపాలనా కొనసాగిస్తున్నాడు. ఈ ఎన్నికల్లో బిబిఆర్ఎస్ పార్టీలను గద్దె దిం చాల్సిన అవసరం ఉంది.

ఈ తొమ్మిదిన్నర ఏండ్లలో ప్రజల దగ్గర నుండి దోచుకోవడం, భూకబ్జాలు చేయడంతోనే వారికి సమయం సరిపోయిందని, ఇక ప్రజల కష్టాలు తీర్చడానికి సమయం ఎక్కడ ఉన్నది ఈ బిఆర్ఎస్ నాయకు లకి అని ఆయన అన్నారు. ఉద్యమ పార్టీ నుండి వచ్చాడని ప్రజలు పలుమార్లు ఎమ్మెల్యేగా గెలిపిస్తే ప్రజలకు చేసిన అభివృద్ధి శూన్యమన్నారు. ఈ కార్య క్రమంలో డివిజన్ అధ్యక్షుడు మహమ్మద్ అఫ్సర్, బండారి జనార్దన్ గౌడ్, శ్రీధర్‌రెడ్డి, నాగపురి దయాకర్, బషీర్, ఎంపి.ఆనంద్, నల్ల సత్యనారాయణ, మీర్జాఅజీజ్, నాగరాజు పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యానికి ఆయువుపట్టు ఓటుహక్కు

- అసిస్టెంట్ కలెక్టర్ శ్రద్ధాశుక్లా



వతెలంగాణ-సుబేదారి

ఓటు అనేది ప్రజాస్వామ్యానికి ఆయువు పట్టులాంటిదని అసిస్టెంట్ కలెక్టర్ శ్రద్ధాశుక్లా అన్నారు. హనుమకొండ కలెక్టరేట్ కార్యాలయం ముందు నోడల్ ఆఫీసర్ హరిప్రసాద్ ఆధ్వర్యంలో అంగన్వాడీ టీచర్లు, సూపర్‌వైజర్లు, సఖీ, వన్‌స్టాప్ సెంటర్, జిల్లా మహిళా సాధికారత కేంద్రం, బాలసదనం, సీపీఓ కార్యాలయ మహిళా ఉద్యోగులు ఓటరు చైతన్యంపై నిర్వహించిన ముగ్గుల పోటీ కార్యక్రమంలో పాల్గొని ముగ్గులు వేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అసిస్టెంట్ కలెక్టర్ శ్రద్ధాశుక్ల హాజరై మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో కీలకమైన ఓటు హక్కును ప్రతి ఒక్కరు వినియోగించుకునేలా చైతన్యం కల్పించాలని సూచించారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో కీలకమని,ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరిని చైతన్య వంతం చేస్తూ అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కె.మధురిమ, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ మాధవీలత, జిల్లా ఆడిట్ ఆఫీసర్ నీరజ, డిసిపిఓ పి.సంతోష్ కుమార్, చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ ఎస్. ప్రవీణ్ కుమార్, ఐసిడిఎస్ సూపర్వైజర్లు. తదితరులు పాల్గొన్నారు.

5

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

మహబూబాబాద్

బుధవారం | నవంబర్ 01, 2023

ప్రజల్లో భరోసా కల్పించేందుకే పోలీసుల కవాతు

నవతెలంగాణ-చిన్నగూడూరు



శాంతి భద్రత పరిరక్షణలో భాగంగా మంగళవారం మండల కేంద్రంతో పాటు గుండంరాజుపల్లి గ్రామంలో పోలీసులు భారీ కవాతు నిర్వహించారు. మరిపెడ సీఐ లావుడియా రాజు నేతృత్వంలో స్థానిక పోలీసులతో పాటు ప్రత్యేక దళాలతో ప్రధానవీధుల గుండా కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా ఓటర్లకు మేమున్నామని భరోసా కల్పించేందుకే అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సంతోష్ పోలీస్ సిబ్బంది, సీఆర్పి పోలీసులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లు పూర్తి చేయాలి

- జిల్లా ఎన్నికల అధికారి, ములుగు కలెక్టర్ ఇలా త్రిపాఠి



నవతెలంగాణ-కొత్తగూడ

ప్రతి పోలింగ్ కేంద్రంలో ఎన్నికలకు సంబంధించిన ఏర్పాట్లు సంసిద్ధంగా ఉండాలని జిల్లా ఎన్నికల అధికారిణి, ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. మంగళవారం జిల్లా ఎన్నికల అధికారిణి, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ములుగు నియోజకవర్గ పరిధిలోగల మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండల తహశీల్దార్ కార్యాలయంను సందర్శించారు.ఈ సందర్భంగా ఓటరు జాబితాను కలెక్టర్ పరిశీలించారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో త్రాగునీరు, ఎలక్ట్రిసిటీ, టాయిలెట్స్, మొదలైన మౌళిక వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు. వికలాంగుల కొరకు ర్యాంప్ ఏర్పాట్లు పూర్తి వివరాలతో కూడిన నివేదికలు పరిశీలించారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో ఎంత మంది కొత్త ఓటర్లుగా నమోదు అయింది, ఎంతమంది ఓటర్లు షిఫ్ట్ అయింది, డూప్లికేట్ ఓటర్ల వివరాలు అడిగి తెలుసుకున్నారు. జూలై మాసం వరకు ఆమోదించిన దరఖాస్తులకు ఎపిక్‌కార్డులు ఓటర్లజారీ నివేదికలు పరిశీలించారు. ఎన్నికలు సజావుగా జరగడంలో ఏఈ ఆర్ ఓ అధికారుల పాత్ర కీలకమైనదని, తమ పరిధిలోని పోలింగ్ కేంద్రాలలో మౌలిక వసతులు కల్పించాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రమాదేవి, ఎంపీడీవో పులి వెంకటేశ్వర్లు, ఏఓ జక్కుల ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

వైన్స్ షాపులను తనిఖీ చేసిన తహశీల్దార్

నవతెలంగాణ-గూడూరు

మండలం కేంద్రంలోని దుర్గ , సమ్మక్క సారలమ్మ, మోహిని వైన్ షాప్‌లను తాసిల్దార్ ఏం అశోక్ కుమార్, ఎక్సైజ్ శాఖ సిబ్బంది మంగళవారం తనిఖీ చేశారు స్టాకు వివరాలను పరిశీలించారు ఎట్టి పరిస్థితుల్లో బెల్ట్ షాపులకు విక్రయించవద్దని షాపు నిర్వాహకులకు తెలిపారు శాఖ పరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు

నియోజకవర్గంలో బీఆర్ఎస్‌కు భారీషాక్

నవతెలంగాణ-బయ్యారం

మండల పరిధిలోని ముగ్గురు సర్పంచులు, నలుగురు ఉప సర్పంచులు, నలభై నాలుగు మంది వార్డు సభ్యులతో పాటు మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీలు మంగళవారం బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి, ఇల్లందు పట్టణంలో గల జెడ్పీ చైర్మన్ క్యాంపు కార్యాలయం నందు మాజీ ఎమ్మెల్యే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిషత్ చైర్మన్ కోరం కనకయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కనకయ్య ప్రసంగిస్తూ..నియోజకవర్గంలో బీఆర్ఎస్ నేతల ఆగడాలు, అడ్డగోలు దోపిడీల వల్ల ప్రజలతో పాటుగా ప్రజా ప్రతినిధులు కూడా విసిగివేసారి కాంగ్రెస్ గూటికి చేరుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ముసలయ్య, శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచులు వెంక టేశ్వర్లు, రమణమ్మ అనసూర్య, లక్ష్మణ్ రావు, ఎంపీటీసీ సోమేష్,పెద్దినేని వెంకటేశ్వర్లు, రాసమల్ల నాగేశ్వరరావు, భూక్యా ప్రవీణ్, పూసం రమేష్ తదితరులు పాల్గొన్నారు.



ఉచిత న్యాయసేవలను సద్వినియోగం చేసుకోవాలి

- న్యాయమూర్తి మట్ట సరిత



నవతెలంగాణ-నెల్లికుదురు

న్యాయ సేవ సంస్థ ఆధ్వర్యంలో చట్టాలపై అవగాహన కల్పించినట్లు మండల్ లీగల్ సర్వీసెస్ కమిటీ కన్వీనర్ తొర్రూరు కోర్టు జూనియర్ సివిల్ జడ్జి మట్ట సరిత తెలిపారు. మండల కేంద్రంలోని విశ్రాంతి భవనంలో, కస్తూర్బా పాఠశాలలో మంగళవారం చట్టాలపై ఆహ్వాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఉచిత న్యాయ సేవలను వినియోగించుకోవాలని, ఉచిత న్యాయ సేవలు గురించి అవగాహన కల్పించారు. మొబైల్ వ్యాన్ సేవల ద్వారా ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు వారు తెలిపారు. మైనర్లు వాహనాలు నడపరాదని ఒకవేళ నడిపితే రీత్యా నేరమని వారు వివరించారు. రైతులకు వ్యవసాయ చట్టాలకు సంబంధించి రైతులకు అవగాహన కల్పించారు. రైతు ఏదైనా విత్తనాలు కొన్నప్పుడు ఆ షాపులో సంబంధించిన రసీదును పొంది ఉండాలని అన్నారు ఒకవేళ అనుకోని కారణాలవల్ల నష్టం జరిగినట్లయితే ఆ రసీదు తోటి కన్స్యూమర్ కోర్టును ఆశ్రయించినట్లైతే రైతుకు న్యాయం జరిగేటట్లుగా ఉంటుందని అన్నారు అంతే కాకుండా బ్యాంకులో రుణాలు తీసుకున్నప్పుడు పంట ఇన్సూరెన్స్ చేయించుకుంటారని ఆ విధంగా ఏదైనా జరిగినట్లయితే న్యాయం జరిగేందుకు సలహాలు పొందే అవకాశాలు ఉందని అన్నారు అనంతరం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం నెల్లికుదురు లో జరిగిన న్యాయ అవగాహన సదస్సులో న్యాయమూర్తి మాట్లాడుతూ విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. విద్యార్థి దశ నుండే చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు ఈ సందర్భంగా వివిధ చట్టాల గురించి వారు విద్యార్థులకు వివరించి చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రత్యేక అధికారిని సుమలత, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ లాలు న్యాయవాదులు రామకష్ణ, అశోక్ , కపావతి శ్రీనివాస్ నెల్లికుదురు పోలీసు కానిస్టేబుల్ సోమలింగం యాకస్వామి రమ శిరీష తదితరులు పాల్గొన్నారు.

రుణమాఫీ చేయని ప్రభుత్వాన్ని గద్దెదించాలి : సీపీఐ



నవతెలంగాణ-తొర్రూరు

రైతు రుణమాఫీ చేయని బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని వచ్చే ఎన్నికల్లో గద్దె దింపాలని సిపిఐ పార్టీ రాష్ట్ర కంట్రోల్ కమిటీ సభ్యులు తమ్మెర విశ్వేశ్వరరావు పిలుపునిచ్చారు. మంగళవారం స్థానికంగా కామ్రేడ్ ధర్మాలకు ఎల్లయ్య అధ్యక్షతన జరిగిన భారత కమ్యూనిస్టు పార్టీ మండల సమితి సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. బిఆర్ఎస్ ప్రభుత్వ అధినేత కేసిఆర్ గత శాసనసభ ఎన్నికల లో రైతులకు ఇచ్చిన లక్ష రూపాయల రుణమాఫీ ఐదు సంవత్సరాలు పూర్తయిన ఇంతవరకు కూడా రైతులకు రుణమాఫీ చేయకుండా తాత్సారంచేస్తూ కాలం వెల్ల బుచ్చారని ఆరోపించారు. రైతులు బ్యాంకులలో పంట పెట్టుబడి దొరకక నానా అవస్థలు పడుతున్నారని, రైతులు బ్యాంకుకు వెళితే దొంగల్లాగా బ్యాంకు అధికారులు చూస్తూ, రైతులను నిరాశకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక పక్కన పండించిన అన్ని పంటలకు గిట్టుబాటు ధరలు రాక, అదేవిధంగా లక్ష రూపాయల రుణమాఫీ ఇస్తారని నమ్మకం తోటి గత ఐదేళ్లు ఆగినా ఇంతవరకు దాదాపు 60 శాతం మంది రైతులకు రుణమాఫీచేయలేదని ఆరోపించారు.

ఈ విధంగా రైతులను నమ్మించి నట్టేట ముంచిన కేసీఆర్ ప్రభుత్వాన్ని ఈ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పి తప్పక గద్దదించాలని డిమాండ్ చేశారు. డబల్ బెడ్ రూముల కూడా అన్ని గ్రామలలో ఇస్తామని చెప్పి పేదవాళ్ళని మోసం చేశాడని ఆరోపించారు. ఒక పక్కన రోజు రోజుకు ధరలు పెరుగుతూ ఉంటే 5 లక్షల పథకాన్ని 3 లక్షలకు కుదించటం దేనికి సంకేతం ? అని అన్నారు. 3 లక్షలకు సీఎం కేసీఆర్ ఇంట్లో గాని, మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఇంట్లో గాని బాత్రూం అయినా నిర్మించే అవకాశం ఉందా అని ఆయన ప్రశ్నించారు. కాబట్టి పేద, మధ్యతరగతి ప్రజలను డబుల్ బెడ్ రూమ్ ల ఆశలు చూపి ,గత ఎన్నికల్లో ఓట్లను గుంజుకున్నారని, ప్రభుత్వం మాట తప్పినందుకు ఖచ్చితంగా ఎన్నికల్లో ప్రజలు బిఆర్ఎస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు. అలాగే అంగన్వాడీ మహిళలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ఎన్నికల కోడ్ తో తప్పించుకోవడానికి చూస్తున్నారని, అదేవిధంగా సెకండ్ ఏఎన్ఎంల పరిస్థితి కూడా ఇదే తరహాలో ఉందన్నారు. ఎంతో గొప్పగా చెప్పుకున్నా కాళేశ్వరం ప్రాజెక్టు, నాలుగు సంవత్సరాలకే 20వ పిల్లర్ కంగిపోవడం దాని నిర్మాణ రాహిత్యానికి నిదర్శనంగా కనిపిస్తున్నారు.గత ఐదు సంవత్సరాల క్రితం ఇచ్చిన హామీలనే సంపూర్ణంగా నెరవేర్చలేని బిఆర్ఎస్ ప్రభుత్వం, మళ్ళీ కొత్త హామీల పేరుతో ముందుకొస్తున్నదని, మళ్లీ ప్రజలను మోసం చేసేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం చూస్తుందని, ఈ ఎన్నికల్లో బిఆర్ఎస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు .ఈ సమావేశంలో సిపిఐ పార్టీ మండల సహాయ కార్యదర్శి బందు మహేందర్, వ్యవసాయ కార్మికసంఘం జిల్లా నాయకులు ఘనపురం లక్ష్మన్, ఏఐటీయూసీ నాయకులు మంగళంపల్లి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

సర్దార్ వల్లభాయ్ పటేల్‌కు ఘన నివాళి

నవతెలంగాణ-మహబూబాబాద్

స్వాతంత్ర్య సమరయోధులు సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి "జాతీయ ఐక్యత దినోత్సవం" ను పురస్కరించుకుని మంగళవారం ఉదయం జిల్లా పోలీస్ కార్యాలయంలో జాతీయ ఏక్తా దివాస్ కార్యక్రమాన్ని నిర్వహించి, సర్దార్ వల్లభాయ్ పటేల్ ఫోటోకు ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి పాటిల్ పూలమాలవేసి ఘన నివాళులర్పించారు, అనంతరం సిబ్బందితో ఏక్తా దివాస్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని అక్టోబర్ 31ని రాష్ట్రీయ ఏక్తా దివాస్ గా పిలుస్తాం అన్నారు. వల్లభాయ్ పటేల్ గారితో మన తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేక అనుబంధం వుంది అన్నారు. 1947 ఆగస్టు 15న మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చింది అని కానీ నిజాం పాలనలో వున్న మన తెలంగాణ రాష్ట్రానికి సర్దార్ వల్లభాయ్ పటేల్ పోరాట ప్రతిభతో 1948 సెప్టెంబర్ 17న భారత దేశంలో విలీనం కావడం జరిగిందన్నారు వందలాది సంస్థానాలను ఒక్కటి చేసిన మహనీయుడికి ఘననివాళి అర్పిస్తూ, జాతి సమైక్యతకు పునరంకితమై మాతదేశానికి మన వంతు సేవ చేయడమే స్వాతంత్ర సమరయోధులకు మనం ఇచ్చే నిజమైన నివాళి అవుతుందన్నారు.



ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య, ఏఆర్ డియస్పి విజయ్ ప్రతాప్,, ఐ.టి.సెల్ డియస్పి శ్రీనివాస్ , ఇన్స్పెక్టర్ నరేందర్,యస్.బి. ఇన్స్పెక్టర్స్ బాలాజీ వరప్రసాద్ , డీసీఆర్బీ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ , ఆర్.ఐ.లు భాస్కర్, అనిల్, సోములు ఆఫీసు సూపరింటెండెంట్స్ సిబ్బంది తదతరులు పాల్గొన్నారు.

c m y k

ప్రజారంజక పాలన కాంగ్రెస్‌తోనే సాధ్యం : సింగపురం ఇందిరా...

నవతెలంగాణ-జఫర్‌గడ్



ప్రజా రంజిక పాలన కేవలం కాంగ్రెస్‌తోనే సాధ్యం అని స్టేషన్‌ఘన్పూర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి సింగపురం ఇందిరా పేర్కొన్నారు. మండలంలోని హిమ్మత్‌నగర్, తిమ్మాపూర్, ఓబులాపూర్, గ్రామాలలో కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ పథకాలపై ప్రచారం చేపట్టారు.మండల కేంద్రంలో పార్టీ జఫర్గడ్ మండల కార్యాలయం ప్రారంభించారు. రాబోయేది కాంగ్రెస్ ప్రభు త్వమేఅన్నారు. బీఆర్‌ఎస్ పాలనతో మండలంలో అభివృద్ధి జరగలేదన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఉద్యోగాల నోటిఫికేషన్ ప్రకటిస్తామని, ప్రతి గ్రామ అభివృద్ధి తనదే బాధ్యత అన్నారు. ఎన్నికల మండల ఇన్‌చార్జి వెంకటేశ్వర రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ మంచాల ఎల్లయ్య, మాజీ మార్కెట్ చైర్మన్ భిక్షపతి, మండల అధ్యక్షుడు నూకల ఐలయ్య, మైనార్టీ నాయకులు ముక్తార్ అలీ, యూత్ నియోజకవర్గ నాయకులు తాటికాయల రాజేందర్, రాజ్‌కుమార్, ఉపసర్పంచ్ కలకోట అనిల్, కాంగ్రెస్ కార్యకర్త నీలం రాజయ్య, సుధాకర్, ఎంపీటీసీ మాదారపు రజిత యాకయ్య, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు బానోత్ భాస్కర్, ఎంపీటీసీ సంధ్యా శ్రీనివాస్, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



దమ్ముంటే ఎమ్మెల్సీగా రాజీనామా చేసి ఎమ్మెల్యేగా పోటీ చెయ్ : కొమ్మూరి

నవతెలంగాణ-తరిగొప్పుల

దమ్ముంటే ఎమ్మెల్సీగా రాజీనామా చేసిన తర్వాత ఎమ్మెల్యేగా పోటీ చేయాలని ఉన్న ఒక్కనికే రెండు పదవులు దేనికని బీఆర్ఎస్ జనగామ నియోజకవర్గ అభ్యర్థి, ఎమ్మెల్సీ పల్ల రాజేశ్వర్‌రెడ్డికి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కొమ్మూరి ప్రతాపరెడ్డి సవాల్ విసిరారు. మంగళవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల పరిధి పోతారం, అక్కరాజుపల్లి, మరియాపురం, నరసాపూర్ గ్రామాల్లో గడపగడపకు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని ఆయనకు ఘన స్వాగతం పలికారు. పలు పార్టీలకి చెందిన కార్యకర్తలు పార్టీలోచేరగా కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. నియోజకవర్గంలో ఎక్కడ చూసినా గతంలో తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి తప్ప కొత్తగా జరిగిన అభివృద్ధి ఏమీ లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మూడు నెలల్లో అరు గ్యారంటీ పథకాలను గ్యారంటీగా అమలు చేస్తామని చెప్పారు. ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు గంగం నరసింహారెడ్డి, వగలబోయిన యాదగిరి, లుక, కనకచారి,గాలి ఐలయ్య, పలుచని రమేష్, రాజు, నర్సింహులు గౌడ్, వీరన్న, బ్రమ్మచారి, వెంకటస్వామి, తదితరులు పాల్గొన్నారు.



మంత్రి దయాకర్ రావు గెలుపు కోసం దివ్యాంగులు కృషి చేయాలి

దివ్యాంగుల సేవాసమితి రాష్ట్ర అధ్యక్షుడు అజీమ్

నవతెలంగాణ-పాలకుర్తి

పాలకుర్తి నియోజకవర్గంలో బీఆర్ఎస్ తరపున ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు గెలుపుకోసం దివ్యాంగులు కృషి చేయాలని దయన్న దివ్యాంగుల సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు ఎండీ అజీమ్ పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో రావుల సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన దయన్న దివ్యాంగుల సేవా సమితి నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. మంత్రి ఎర్రబెల్లి ఇన్నేళ్ల పాలనలో దివ్యాంగులకు ఎనలేని సేవలు అందించాడని అన్నారు. దయన్న తన ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా బ్యాటరీ ట్రైసైకిల్స్, కొన్ని కోట్ల రూపాయల వ్యయం తో ప్రముఖ కంపెనీల బైకులు ఉచితంగా పంపిణీ చేశాడని అన్నారు. దయన్న గెలుపుకోసం దివ్యాంగులు విస్తృతంగా ప్రచారం చేస్తామని వెల్లడించారు. ఈ సమావేశంలో జెడ్పీ ఫ్లోర్ లీడర్ పుస్కూరి శ్రీనివాస్‌రావు, బీఆర్ఎస్ నాయకుడు శ్రీనివాస్ రెడ్డి , మండల ప్రధాన కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య, దివ్యాంగుల నియోజకవర్గ నాయకులు మంద ఎల్లయ్య, దిండిగాల వెంకన్న, పాలకుర్తి మండల అధ్యక్షుడు మద్దికుంట్ల స్వామి, కోశాధికారి భూక్యా భిక్కు, నాయకులు జిలుకర శ్రీనివాస్, నారగోని యాకయ్య, అనపర్తి మధు, శివరాత్రి వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా...

బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి

నవతెలంగాణ-జనగామ

బీఆర్ఎస్ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో జనగామ మండల ముఖ్య కార్యకర్తలు, నాయకులతో నిర్వహించిన సమావేశంలో బీఆర్ఎస్ అభ్యర్థి గెలుపై చర్చించారు. ఈ సందర్భంగా పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ పది సంవత్సరాల బీఆర్ఎస్ ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. ప్రతి కార్యకర్త నాయకుడు ప్రజల వద్దకు వెళ్లాలన్నారు. పార్టీ బలోపేతానికి, బీఆర్ఎస్ ప్రభుత్వ ఏర్పాటుకు కృషి చేయాలన్నారు. పార్టీ కార్యకర్తల సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. స్వతంత్రం వచ్చిన నాటి నుండి నేటి వరకు ఏ ప్రభుత్వాలు చేయని విధంగా రాష్ట్రంలో అనేక



అభివృద్ధి సంక్షేమ పథకాలు బీఆర్ఎస్ చేపట్టిందన్నారు. వీటిని ఆయుధాలుగా చేస్తూ ప్రజలకు వెళ్లి వివరించి తమ గెలుపునకు ప్రయత్నం చేయాలన్నారు.

ఆరున్నర అడుగుల రాకెట్ పల్లా... : ఎమ్మెల్యే రాజయ్య

ఆరున్నర అడుగుల రాకెట్ పల్లా రాజేశ్వర్ రెడ్డి ప్రజల్లోకి వచ్చారని, జనగామ నియోజకవర్గ అభివృద్ధిలో దూసుకు వెళ్తారని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే డాక్టర్ టి రాజయ్య అన్నారు. జనగామ మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సిద్ధిపేటలో ఆరడుగుల బుల్లెట్ హరీష్‌రావు అభివృద్ధిలో ముందుకు వెళుతుంటే జనగామ నియోజకవర్గంలో ఆరున్నర అడుగుల బుల్లెట్ పల్లా రాజేశ్వర్ రెడ్డి మరింత అభివృద్ధి చేస్తారన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్‌కు మరింత సన్నిహితుడుగా పేరున్న పల్లా రాజేశ్వర్‌రెడ్డి జనగామ నియోజకవర్గానికి రావడం సంతోషమన్నారు. పల్లా గెలవడం ఖాయం అయిందని, పార్టీ కార్యకర్తలు కష్టపడితే పల్లా రాజేశ్వర్ రెడ్డి మరింత మెజార్టీతో గెలుపొందుతారన్నారు. ఆ దిశగా కార్యకర్తలు ముందుండాలన్నారు. ఈ సమావేశంలో జనగామ మున్సిపల్ చైర్‌పర్సన్ పి జమున, జనగామ మార్కెట్ కమిటీ చైర్మన్ బి సిద్ధిలింగం, ఎంపీపీ మేకల కళింగరాజు, జెడ్పిటిసి నిమ్మతి దీపిక, పార్టీ జనగామ మండల అధ్యక్షుడు బైరగోని యాదగిరి, నాయకులు ప్రేమలతా రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు ఓటేస్తే చీకటి బతుకులే : కడియం

బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఎమ్మెల్సీ కడియం శ్రీహరి

నవతెలంగాణ-జఫర్గడ్

కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే చీకటి బతుకులే అవుతాయని బీఆర్ఎస్ అసెంబ్లీ అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి అన్నారు. మండలంలోని కూనూరు, రఘునాథ్‌పల్లి, ఉప్పుగల్లు, తమ్మడపల్లి ఐ, తిమ్మంపేట గ్రామాల్లో మంగళవారం బీఆర్ఎస్ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కడియం శ్రీహరి మాట్లాడుతూ కర్ణాటక రాష్ట్రంలో రైతులు ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా సీఎం కేసీఆర్ ఎన్నికల మేనిఫెస్టోని రూపొందించినట్టు చెప్పారు. తనను ఆశీర్వదించి ఓటు వేస్తే అభివృద్ధి చేస్తానని తెలిపారు. రైతుల సంక్షేమం కోసం రైతుబంధు, రైతు బీమా, 24 గంటల ఉచిత కరెంటు అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణే



అన్నారు. అనేక మంత్రి పదవులు చేపట్టి, ఉమ్మడి రాష్ట్రంలో నాకంటూ గుర్తింపు తీసుకొచ్చిన స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ ప్రజల సంక్షేమమే తన లక్ష్యం అన్నారు. ఎంపీపీ రడపాక సుదర్శన్, జెడ్పీటీసీ ఇల్లందుల బేబీ శ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మన్ కర్ణాకర్‌రావు, మాజీ మార్కెట్ చైర్మన్ అన్నం బ్రహ్మారెడ్డి, గుజ్జారి రాజు, సర్పంచ్ ఇల్లందుల కుమార్, శ్రీదేవి పెద్దిరెడ్డి, సువర్ణ అయోధ్య, మంద మల్లయ్య, కడారి శంకర్, బానోత్ రాజేష్ నాయక్, తాటికాయల అశోక్, నాగరాజు పాల్గొన్నారు.



కడియంను గెలిపించాలి : బీఆర్ఎస్

నవతెలంగాణ - స్టేషన్‌ఘనపూర్

వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యేగా కడియం శ్రీహరిని గెలిపించాలని చిల్పూర్ దేవస్థాన చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి మంగళవారం ఇంటింటి ప్రచారం చేపట్టారు. క్లస్టర్ పరిధి పలు గ్రామ, వార్డుల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటికెళ్లి ఓటర్లను కలిసి బీఆర్ఎస్ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. బీఆర్ఎస్ అభ్యర్థి కడియంని గెలిపించాలని కోరారు. మరోసారి బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే మరిన్ని సంక్షేమ పథకాలు అందుతాయని వివరించారు. అలాగే బీఆర్ఎస్ శ్రేణులు గడపగడపకు వెళ్లి బీఆర్ఎస్ మ్యానిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ శ్యాం, నాయకులు రత్నాకర్‌రెడ్డి, ఉపసర్పంచ్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధే సీఎం దార్శినికతకు నిదర్శనం

నవతెలంగాణ-లింగాలఘనపురం

ప్రభుత్వ సంక్షేమ ,అభివృద్ధి కార్యక్రమాలు కేసీఆర్ దార్శినికతకు నిదర్శనమని జెడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని నెల్లుట్ల గ్రామంలో జెడ్పీటీసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. నేడు మండలంలోని 7 గ్రామాల్లో జరిగే ఆత్మీయ సమావేశ కార్యక్రమాలకు ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి హాజరవుతున్నారని అన్నారు. జిల్లా నాయకులు బొల్లంపల్లి నాగేందర్, సర్పంచ్ దుసరి గణపతి, కాటం కుమార్‌స్వామి, మార్కెట్ డైరెక్టర్ ఋషిగంపల ఆంజనేయులు, మబ్బు కారునకర్, గట్టగల్ల శ్రీహరి, నల్ల రాహుల్, జి.విష్ణు, ఓరుగంటి రాజు, స్వామి, ఉపెందర్ తదితరులు ఉన్నారు.

పాలకుర్తిలో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తా : ఝాన్సీ యశస్వినిరెడ్డి

నవతెలంగాణ కొడకండ్ల

ప్రజలే నా బలగామని, వారి అండదండలతో పాలకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకొచ్చి జెండా ఎగరవేస్తామని పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బలపరిచిన ఝాన్సీ యశస్వినిరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. మొట్టమొదటిసారిగా కొడకండ్ల మండలానికి మంగళవారం విచ్చేసిన యశస్విని రెడ్డికి కి మండల ప్రజలు బ్రహ్మరథం పట్టారు. మండలంలోని అఖ్యాతాండ, కడగొట్ట తండా. పాకాల నరసగాపురం గ్రామాల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కాగా యాదవ, రెడ్డి సామాజిక వర్గం నుంచి 70 కుటుంబాలు పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పాలకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలే తన బలమని అన్నారు. కార్యకర్తలకు ఎన్ని కష్టాలు వచ్చినా వారి వెంటే ఉంటామని పాలకుర్తి నియోజకవర్గం మరింత అభివృద్ధి చేస్తామన్నారు. గిరిజన తండాల్లో హరిజన కాలనీలో కాంగ్రెస్ పార్టీ హయాంలో నిర్మించిన ఇందిరమ్మ ఇండ్లు తప్ప బీఆర్ఎస్ తొమ్మిదేళ్ల కాలంలో ఒక్క డబల్ బెడ్ రూమ్ ఇయ్యలేదని అన్నారు. మోసపూరిత మాటలు చెప్పి ప్రజలు నమ్మబలికితే ప్రజలు ఇప్పుడు నమ్మే స్థితిలో లేరని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో రావడం ఖాయమని, ఎర్రబెల్లిని పాలకుర్తి నుంచి సాగనంపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల స్థాయి నాయకులు వివిధ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.



వడ్డెర కులస్తులు కాంగ్రెస్ పార్టీలో చేరిక

మండల కేంద్రానికి చెందిన వడ్డెర 30 కుటుంబాలు పాలకుర్తి నియోజకవర్గం అభ్యర్థి ఝాన్సీ యశస్విని రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరాయి. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. గిరిజన తండాల్లో కూడా ప్రజలు తండోపతండాలుగా కాంగ్రెస్ పార్టీలో చేరారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జయశంకర్
ములుగు - భూపాలపల్లి
బుధవారం నవంబర్ 01, 2023

సమిష్టిగా కృషి చేయాలి : జెడ్పీటీసీ

నవతెలంగాణ-చిట్యాల



భూపాలపల్లిలో బీఆర్ఎస్ గెలుపు కోసం కార్యకర్తలు సమి ష్టిగా కృషి చేయాలని జెడ్పీటీసీ సాగర్ అన్నారు. మంగళవారం మండలంలోని అందుగుతండ గ్రామంలో నాయకులు నిర్వ హించిన ఇంటింటి ప్రజాకార్యక్రమంలో జెడ్పీటీసీ పాల్గొని మాట్లా డారు. భూపాలపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డిని అధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నేతత్వంలో పేద బడుగు బలహీన వర్గాల కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వాటి అమలు తీరును అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించి ప్రచారం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అందుగుతండ నాయకులు కార్యకర్తలు, అభిమానులు, మహిళ నాయకులు యూత్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



ప్రజలను మభ్యపెడుతున్న బీఆర్ఎస్

- కాంగ్రెస్ మండలశాఖ అధ్యక్షుడు జయరాంరెడ్డి

నవతెలంగాణ-మంగపేట

మోస పూరిత హామీలతో రాష్ట్ర ప్రజలను బిఆర్ఎస్ నాయకత్వం మభ్యపెడుతుందని కాంగ్రెస్ మండల శాఖ అధ్యక్షుడు మైల జయరాంరెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో కిసాన్ కాంగ్రెస్ మండల శాఖ అధ్యక్షుడు చౌలం వెంకటేశ్వర్లు అధ్యక్షతన ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో జయరాంరెడ్డి మాట్లాడారు. గొప్పలు చెప్పుకుంటున్న ప్రస్తుత బీఆరెస్ ప్రభుత్వ పాలనలో రైతులకు భూమి పట్టాలు, పంటలకు గిట్టుబాటు ధరలు, సబ్సిడీ ఎరువులు లేవని విమర్శించారు. ఎలక్షన్ కోడ్ తో సంబంధం లేకుండా నవంబర్ 2లోపు రైతులకు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి సవంత్సరం అక్టోబర్ నెలలోపే వేసే రైతు బంధును ఈ సవంత్సరం నవంబర్ నెలలో జమ చేస్తామనడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో అధికారంలోకి రాబోయేది కాంగ్రెస్ పార్టీయేనని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు గుమ్మడి సోమయ్య, జిల్లా ప్రచార కమిటీ చైర్మన్ పూజారి సురేందర్ బాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి సిద్దాంశెట్టి శ్రీనివాస్, జిల్లా అధికార ప్రతినిధి అయోరి యణయ్య , జిల్లా సెక్రటరీ తూడి భగవాన్ రెడ్డి, జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కోడెల నరేష్, మండల వర్కింగ్ కమిటీ అధ్యక్షులు చెట్టుపల్లి వెంకటేశ్వర్లు, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు టీవీ హీదయతుల్లా, బీసీ సెల్ మండల అధ్యక్షులు ముత్తినేని ఆదినారాయణ, మండల సీనియర్ నాయకులు, మాజీ ఎంపీటీసీ సభ్యుడు మండవ రామకష్ణ, తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే సీతక్క గెలుపు కాయం

- మాజీ ఎంపీటీసీ, కాంగ్రెస్ నాయకులు వెంకటేశ్వర్లు

నవతెలంగాణ- తాడ్వాయి

బీఆర్ఎస్ పార్టీ జెడ్పీ చైర్మన్, పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి ప్రజలకు చేసింది శూన్యమని, కాంగ్రెస్ పార్టీ ములుగు ఎమ్మెల్యే అభ్యర్థి ధనసరి సీతక్క గెలుపు ఖాయమని మాజీ ఎంపిటిసి, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు సోలం వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం ఊరట్టం గ్రామపంచాయతీ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో వెంకటేశ్వర్లు మాట్లాడారు. ఊరట్టం గ్రామపంచాయతీ పోలింగ్ బూత్‌లో అత్యధిక ఆధిక్యం కాంగ్రెస్ పార్టీకి ఇవ్వాలన్నారు. బీఆర్ఎస్ నాయకులు మరింత మంది ని పార్టీలో చేర్చుకోవాలని తీర్మానించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీతక్క యువసేన జిల్లా అధ్యక్షులు చేర్ప రవీందర్, మాజీ సర్పంచ్ కడారి రామస్వామి, గ్రామ కమిటీ అధ్యక్షులు కోటే నర్సయ్య, సీనియర్ నాయకులు కిరణ్, శ్రీనివాస్, రాజయ్య, మల్లక్క, సరిత, నేతాజీ, స్వామి, లింగరావు, శేఖర్, సురేందర్, కార్తీక్, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి : ఎమ్మెల్యే గండ్ర

నవతెలంగాణ-రేగొండ



అభివృద్ధిని చూసి ఆశీర్వదించాలని భూపాలపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని నిజాంపల్లి, గోరుకొత్తపల్లి, రాజక్క పల్లి, విజ్జయ పల్లి, చిన్నకోడపాక , దామరంచపల్లి, చెన్నాపూర్ గ్రామాలలో బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సమావేశాలు నిర్వహించారు. వెంకటరమణారెడ్డి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య పాల్గొని మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతో భూపాలపల్లి నియోజకవర్గంలో అన్ని గ్రామాల్లో అభివృద్ధి చేశానని ఆశీర్వదించాలని అన్నారు. గత పాలకుల కాలంలో డీబీఎం-38 కాలువల్లో నీళ్లు లేక పిచ్చి మొక్కలు మొలిచాయని ఆరోపించారు. రెండు పంటకు నీరు అందించేలా తెలంగాణ ప్రభుత్వం కాలుల ద్వారా నీటిని అందిస్తుందని అన్నారు. రైతులకు ఉచితంగా 24 గంటల కరెంటును అందిస్తున్నామని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరుకున్నాయని తెలిపారు. వ్యవసాయానికి మూడు గంటల కరెంటు సరిపోతుందని చెప్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులకు రైతులు బుద్ధి చెప్పాలని అన్నారు. మూడోసారి కూడా తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ గెలుపునకు అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. పీఏసీఎస్ చైర్మన్ నడిపెల్లి విజ్జన్‌రావు, జెడ్పీటీసీ సాయిని విజయ ముత్యం, బీఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు సాంబారి సాయికుమార్, మండల అధ్యక్షులు మటికి సంతోష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీనివాస్, సర్పంచులు సుధనబోయిన రజిత, బుర్ర భాగ్యలక్ష్మి అశోక్, ఐలయ్య, గుండు బుచ్చమ్మ, జూపాక నీలా నీలాంబరం, అంబాల చందు, పాత పెల్లి సంతోష్, దేవునురి ప్రణతి శ్రీనివాస్, ఎంపీటీసీలు ఎండి హమీద్, జూపాక రమేష్, బోట్ల కవిత రవిసామ్రాట్, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లోకి భారీగా చేరికలు

టేకుమట్ల :

మండలంలోని సుబ్బక్కపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్, బీజేపీల నుండి సుమారు 100 మంది నాయకులు కార్యకర్తలు మంగళవారం ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ లో చేరినట్లు ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి తెలిపారు. పార్టీలో చేరిన వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకుడు మామిడి తిరుపతి, మాజీ సర్పంచ్ సమ్మయ్య, నాయకులు కాటం తిరుపతి రెడ్డి, నాన్నవేని కుమార్, సమ్మయ్య, శ్రీనివాసరావు,శంకరయ్య బాబురావు, రాజకుమార్ శ్రీకాంత్,మల్లయ్య,రహీం పాషా రవి, తదితరులు బీఆర్ఎస్‌లో చేరినట్లు తెలిపారు. సర్పంచ్ విజయ దేవేందర్ ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి,బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సట్ల రవి, మండల ప్రధాన కార్యదర్శి ఆకునూరి తిరుపతి, ఎంపీటీసీ ఆది సునీత రఘు, మండల పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ఖాళీ అవుతున్న కారు.. పరుగులు తీస్తున్న కాంగ్రెస్..

- కాంగ్రెస్‌లోకి చేరికలు, ఆహ్వానించిన ఎమ్మెల్యే సీతక్క

నవతెలంగాణ - ములుగు





కన్నాయిగూడెం మండలంలో ఖాళీ అవుతుండగా కాంగ్రెస్ పార్టీ పరుగులు తీస్తోంది. మండలంలో బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో ఎమ్మెల్యే సీతక్క సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. బీఆర్ఎస్ ముప్పనపల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు చింతకుట్ల వెంకటయ్య, కన్నాయిగూడెం మండలం బీఆర్ఎస్ ఉపాధ్యక్షులు చిట్టెం శ్రీనివాస్, వనపర్తి రామయ్య, మండల బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బుద్దె నారాయణ, మాజీ సొసైటీ డైరెక్టర్ మండల సీనియర్ నాయకులు తొంగళి సత్యం, బత్తిని ఎల్లాస్వామి,అరెళ్ల బాలరాజు,తిప్పనపల్లి సమ్మయ్య,నమని పోషలు, తొంగళి సమ్మయ్య,తిప్పనపల్లి మాణిక్యం,చెన్నూరు ఎల్లాస్వామి,తిప్పనపల్లి నాగేష్ చెన్నూరు బాబు, మేసినెని వెంకటేష్, ముప్పనపల్లి మాజీ సర్పంచ్ గుర్రవుల బొగ్గుల నాగేశ్వర్ రావు, గుర్రవుల ఉప సర్పంచ్ లాకాకుల రామారావు, ప్రధాన కార్యదర్శి తడకాల మధుకర్, మాజీ ఎంపీటీసీ పూజారి సత్యనారాయణ, మండల ప్రధాన కార్యదర్శి బొల్లెం లక్ష్మి నారాయణ, వార్డ్ మెంబెర్ బొగ్గుల రామయ్య, వేములవాడ రమేష్, మాజీ వార్డ్ మెంబెర్ వేములవాడ శ్రీనివాస్,అర్ఎంపీ డాక్టర్ పూజారి మహేందర్‌తోపాటు పలువురు కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరారు. వారికి ఎమ్మెల్యే సీతక్క పార్టీ కండవాపి ఆహ్వానించారు. ప్రతి పక్షపార్టీ ఎమ్మెల్యేగా అధికార పార్టీపై పోరాటం చేస్తూనే ఉన్నానని సీతక్క అన్నారు. ప్రతి ఒక్కరూ చేతి గుర్తుకు ఓటు వేసి ములుగు లో అధిక మెజారిటీతో తనను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు జిల్లా నాయకులు, ప్రజాప్రతినిధులు, అన్ని అనుబంధ సంఘాలు, యూత్ నాయకులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.



సీతక్క దిగజారుడు దురదృష్టకరం

- ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ -ములుగు

ఎమ్మెల్యే సీతక్క అంటే తమకు ఎంతో అపారమైన గౌరవం, అభిమానం ఉండేదని కానీ డబ్బు సంచులతో కార్యకర్తలను, నాయకులను కొనుగోలు చేసే దుస్థితికి సీతక్క దిగజారడం దురదృష్టకరమని ఎమ్మెల్సీ ములుగు నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలో మంగళవారం బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్‌బాబు, గోవిందు నాయక్‌తో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఛత్తీస్‌ఘడ్, కర్ణాటక రాష్ట్రాల నుండి అక్రమ మార్గంలో 90 కోట్ల రూపాయలు తెచ్చి పరకాల భూపాలపల్లి నియోజకవర్గం పంపిణీ చేయడం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రంలో ప్రశాంత వాతావరణం నెలకొల్పితే కాంగ్రెస్ పార్టీ హత్యా రాజకీయాలకు పాల్పడుతుందని దుయ్యబట్టారు. కొత్త ప్రభాకర్‌రెడ్డిపై దాడిని ఖండించారు. ప్రతిపక్ష పార్టీ ఎమ్మెల్యే అని వివక్ష లేకుండా ములుగు అభివృద్ధికి పాటుపడిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. సీతక్కకు ఓటమి తప్పదని, సీఎం ప్రకటించిన సంక్షేమ పథకాలే బడే నాగజ్యోతిని గెలిపిస్తాయన్నారు. మేడారం సమ్మక్క సారలమ్మ తల్లుల సాక్షిగా డబ్బులు పంపకంపై ప్రమాణం చేసేందుకు తమ అభ్యర్థి బడే నాగజ్యోతి సిద్ధంగా ఉన్నారని సీతక్క సిద్ధంగా ఉన్నారా అని ప్రశ్నించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నేతలు గండ్రకోట సుధీర్ యాదవ్, గొంది వాణిశ్రీ, పొడెం కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ కాంగ్రెస్ దొందూదొందే.. : బీజేపీ

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



బీఆర్ఎస్, కాంగ్రెస్ దొందుదొందేనని భూపాలపల్లి నియోజకవర్గంలో ఇద్దరు ఘండ్రలు దొంగలేనని నియోజకవర్గాన్ని కాపాడుకోవడం అందరి బాధ్యత అని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎమ్మెల్యే అభ్యర్థి చందుపట్ల కీర్తిరెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశానికి పట్టణ అధ్యక్షుడు సామల మధుసూదన్‌రెడ్డి అధ్యక్షత వహించగా కీర్తిరెడ్డి హాజరై మాట్లాడారు. నియోజకవర్గంలో రాచరిక పాలన కొనసాగుతుందని, ఇద్దరు గండ్రలు నియోజకవర్గాన్ని దోచుకుంటారని ఆరోపించారు. భూపాలపల్లి అభివృద్ధి బీజేపీతోనే సాధ్యమని అన్నారు. సింగరేణి కార్మికులకు సింగరేణి కుటుంబాల పిల్లలకు, జెన్కో యువతకు మైనింగ్, కాలేజీలు ఇంజినీరింగ్ కాలేజీల ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే భూపాలపల్లి జిల్లాకు రైల్వే లైన్ తెప్పిస్తానని అన్నారు. రానున్న ఎన్నికల్లో కమలం పువ్వుకు ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు కన్నం యుగదీశ్వర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెన్నంపల్లి పాపన్న , జిల్లా ప్రధాన కార్యదర్శి ఎరుకల గణపతి, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు దొంగల రాజేందర్, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు వెశాల సత్యవతి, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి బట్టు రవి , జిల్లా కార్యాలయ కార్యదర్శి ఉనుకొండ రామకష్ణ, జిల్లా ప్రచార కార్యదర్శి మందల రఘునాథ రెడ్డి, సహా ప్రచార కార్యదర్శి దొంగల కుమార్, భూపాలపల్లి రూరల్ మండల అధ్యక్షుడు ఇచ్చేంతల విష్ణు, అర్బన్ ప్రధాన కార్యదర్శి తుమ్మటి రామ్ రెడ్డి, అర్బన్ ఉపాధ్యక్షుడు జోడు కష్ణ కాంత్ పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జయశంకర్
ములుగు - భూపాలపల్లి
బుధవారం
నవంబర్ 01, 2023

రౌడీషీటర్లకు డీఎస్పీ రామ్మోహన్‌రెడ్డి కౌన్సిలింగ్

నవతెలంగాణ- కాటారం



రౌడీ షీటర్లపై పోలీసుల నిఘా ఉంటుందని, చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని కాటారం డీఎస్పి రామ్మోహన్‌రెడ్డి హెచ్చరించారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో మంగళవారం కాటారం డివిజన్ పరిధి రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ ఇచ్చారు. గతంలో వారిపై ఉన్న కేసులు, ప్రస్తుతం వారు చేస్తున్న పనుల వివరాలు తెలుసుకున్నారు. ఎన్నికల్లో ఎటువంటి గొడవలు తల దూర్చి ఇబ్బందులు కొనితెచ్చుకోవద్దని హెచ్చరించారు. ఎన్నికల వివాదాల జోలికి పోకుండా ఓటు హక్కును వినియోగించుకోవాల న్నారు. ఈ కార్యక్రమంలో సీఐ రంజిత్‌రావు, ఎస్సై అభినవ్, మల్హర్ ఎస్సై నరేష్ , మహముత్తారం ఎస్సై దాసరి సుధాకర్ పాల్గొన్నారు.

'పటేల్' జీవితం ఆదర్శం : ఎస్పీ

నవతెలంగాణ-భూపాలపల్లి



స్వాతంత్ర సమర యోధులు, స్వతంత్ర భారత ప్రథమ హోమ్‌శాఖ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ జీవితం ప్రతి ఒక్కరికీ అదర్శమని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పి కిరణ్ ఖరే అన్నారు. మంగళ వారం వల్లభాయ్ పటేల్ జయంతి 'జా తీయ ఐక్యత దినోత్సవం'ను పురస్కరించుకుని జిల్లా పోలిస్ కా ర్యాలయంలో జాతీయ ఏక్తా దివాస్ కార్యక్రమాన్ని నిర్వహించి, పటేల్ చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. పోలిస్ అధికారులు, సిబ్బందితో ఏక్తా దివాస్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఎస్పి కిరణ్ ఖరే మాట్లాడుతూ... చిన్నచిన్న రాజ్యాలను దేశంలో విలీనం చేసిన ఘనత సర్దార్ పటేల్ కే దక్కిందని అన్నారు. అదనపు ఎస్పి(ఏఆర్) వేముల శ్రీనివాస్, డిఎస్‌పి నారయణ నాయక్, ఇన్‌స్పెక్టర్లు వేణుచందర్, సూర్య ప్రకాష్, రామ్‌నర్సింహారెడ్డి, రవీందర్, డీపీఓ ఏవో వసీం ఫర్జానా, సూపరింటెండెంట్ సోఫియా సుల్తానా, సీసీ ప్రదీప్ కుమార్, పోలిస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్నికల్లో అక్రమ డబ్బు కట్టడికి చర్యలు

ఎన్నికల్లో అక్రమ డబ్బు కట్టడిపై చర్యలు తీసుకోవాలని, ఫ్రీ అండ్ ఫెయిర్ ఎన్నికల నిర్వహణ కోసం జిల్లా పోలీసుకు బ్యాంకర్లు సహకరించాలని జిల్లా ఎస్పి కిరణ్ ఖరే అన్నారు. మంగళ వారం జిల్లాలోని బ్యాంకర్లతో జిల్లా పోలీసు కార్యాలయలో సమావేశం నిర్వహించారు. ఎన్నికల్లో ధన ప్రవాహాన్ని అడ్డుకోవడానికి బ్యాంకర్లు బాధ్యతగా సహకరించాలని కోరారు. జిల్లాలో ఎన్నికల నియామవళి అమలులో ఉన్నందున బ్యాంకుల్లో పెద్ద మొత్తంలో జరిగే నగదు ఉపసంహరణపై నిఘా ఉంటుందని అన్నారు. అనుమానస్పద బ్యాంకు అకౌంట్ల గురుంచి బ్యాంకర్లు తగిన సమాచారం పోలీసులకు ఇవ్వాలన్నారు. భూపాలపల్లి డీఎస్పి ఏ రాములు, చిట్యాల భూపాలపల్లి సిఐలు వేణు చందర్, రామ్ నర్సింహరెడ్డి, ఎస్బి ఇన్‌స్పెక్టర్ సూర్య ప్రకాశ్ పాల్గొన్నారు.

నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు

రేగొండ :

రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో రౌడీ షీటర్లు, కేడి, సస్పెక్ట్ షీటర్లు ఎలాంటి గొడవలకు దిగొద్దని, నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పి కిరణ్ ఖరే అన్నారు. మంగళవారం రేగొండ మండల కేంద్రంలోని ప్రయివేట్ ఫంక్షన్ హాల్‌లో చిట్యాల సర్కిల్ పరిధి 126 మంది రౌడీ, కేడి, సస్పెక్ట్ షీట్లతో డీఎస్పీ వేణు చందర్ ఆధ్వర్యంలో సమావేశమై ఎస్పీ మాట్లాడారు. జిల్లాలో నిష్పక్షపాతంగా ఎన్నికలను నిర్వహించడానికి పోలీస్ శాఖ అన్ని చర్యలు చేపట్టిందని అన్నారు. ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలన్నారు. సత్రృవర్తన, సరైన నడవడిక ఉంటే రౌడీ, కేడి, సస్పెక్ట్ షిట్లను విచారణ జరిపి ఎత్తివేస్తామని అన్నారు. భూపాలపల్లి డిఎస్పీ రాములు, ఎస్ఐలు శ్రీకాంత్ రెడ్డి, సాంబమూర్తి, సుధాకర్, రమేష్, శ్రీధర్, పోలిస్ సిబ్బంది పాల్గొన్నారు.

పోలిస్ బాస్ భరోసా

నవతెలంగాణ-వెంకటాపురం

శాంతి యుత వాతారణంలో ఎన్నికలను అందరం కలిసి నిర్వహించుకుందామంటూ ములుగు జిల్లా ఎస్పీ గౌస్ ఆలం మావోయిస్టు ఇలాకాలో మంగళవారం ప్లాగ్ మార్చ్ నిర్వహించి ఓటర్లకు భరోసా కల్పించారు. మండల కేంద్రంతో పాటు మావోయిస్టు ప్రభావిత ప్రాంతమైన ఆలుబాక పంచాయతీలో పోలీస్, సీఆర్పీఎఫ్ ప్రత్యేక బలగాలతో ర్యాలీ నిర్వహించారు. మావోయిస్టు లకు భయపడకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఏటూరునాగారం ఏఎస్పీ సిరి శెట్టి సంకీర్త్ , సిఐ కుమార్, ఎస్సైలు ఆర్ అశోక్, తిరుపతిరావు, సీఆర్పీఎఫ్ అధికారులు పాల్గొన్నారు.

పోలింగ్ అధికారుల పాత్ర కీలకం : కలెక్టర్

నవతెలంగాణ-భూపాలపల్లి



ఎన్నికల నిర్వహణ ప్రక్రియలో పోలింగ్ అధికారుల పాత్ర కీలకమని, పీఓ, ఏపీఓ, ఓపీఓలు సమన్వయంతో ఎన్నికల నిబంధనల ప్రకారం విధులు నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని మంటిస్సోరి ప్రైవేటు పాఠశాల, ప్రభుత్వం డిగ్రీ కాలేజీలో ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారుల విధులపై మాస్టర్ ట్రైనర్‌తో నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. జిల్లాలో ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎలాంటి పొరపాట్లు జరగొద్దని అన్నారు. పోలింగ్ కు ఒకరోజు ముందు, పోలింగ్ రోజు, పోలింగ్ అధికారులు తీసుకోవాల్సిన చర్యలు, విధుల గురించి తెలుసుకోవాలని అన్నారు. పోలింగ్ రోజు పోలింగ్ ప్రారంభానికి 90 నిమిషాల ముందు అన్ని పార్టీల ఏజెంట్ల సమక్షంలో మాక్ పోల్ నిర్వహించాలన్నారు. ఓటర్ జాబితాలో పోస్టల్ బ్యాలెట్, చనిపోయిన వారి వివరాలు, తదితర వివరాలను మార్క్ చేయబడి ఉంటుందని, ఓటు వేయడానికి వచ్చే ఓటరు వద్ద నుండి మొదటి ప్రాధాన్యత ఎపిక్ కార్డుతో (12) రకాల ఇతర ప్రభుత్వ గుర్తింపు పొందిన కార్డులను వినియోగించుకోవచ్చున్నారు. పోలింగ్‌కు ఏర్పాట్లు చేసి సిద్ధంగా ఉండాలన్నారు. అసిస్టెంట్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, డీఈవో రామ్ కుమార్, నోడల్ ఆఫీసర్ డీపీఓ ఆశలత, డీఎఫ్ఓ అవినాష్, తదితరులు పాల్గొన్నారు.

పకడ్బందీ ఏర్పాట్లు

అసెంబ్లీ ఎన్నికలలో పాల్గొనే అభ్యర్థుల నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రక్రియకు రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా అన్నారు. మంగళ వారం సమీకృత కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో నామినేషన్ల ప్రక్రియ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎన్నికల నోటిఫికేషన్ నవంబర్ 3న విడుదలవుతుందని, నవంబర్ 3 నుంచి నవంబర్ 10వ తేదీ వరకు భూపాలపల్లి రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో నామినేషన్ల స్వీకరిస్తామనిపూర్తి సమాచారం అందజేయాలన్నారు. రెవెన్యూ డివిజన్ అధికారి రమాదే, ఎస్పీ కిరణ్ ఖరే, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు

- సీతక్క గెలుపును ఎవరు ఆపలేరు
- జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్

నవతెలంగాణ - ములుగు



పిసిసి అధ్యక్షులురేవంత్ రెడ్డి సమక్షంలో ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ నేతలు కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరారు. జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ ఆద్వర్యంలో మంగళవారం టీపీసీసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన జిల్లా కో ఆప్షన్ సభ్యులు రియాజ్ మీర్జా, వార్డు సభ్యులు అజ్మీర అజయ్ నాయక్, ఎండి వలిపాష, సీనియర్ నాయకులు వజ్జల కుమార్ యాదవ్, మాజీ ఎంపీటీసీ లావుడియ రమేష్, తెలుగు దేశం పార్టీ పట్టణ అధ్యక్షులు గందె రాజు, సీనియర్ నాయకులు ఫయాజ్, ఏబిఎస్ అబ్దుల్ రౌఫ్, అలి భాయ్, ఖలీద్, పేరబోయిన భాను ప్రసాద్ యాదవ్, అఫ్రోజ్, అసిఫ్, అశ్రఫ్, ఆదిల్, ముక్రం, అయాజ్, సయీద్, అబు బక్కర్, బదర్, ముబషీర్, ఎంఆర్పిఎస్. రాష్ట్ర నాయకులు నద్దునూరి రమేష్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి రేవంత్‌రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు అశోక్ మాట్లాడుతూ ములుగు గడ్డ సీతక్క అడ్డా అన్నారు. సీతక్క గెలుపును ఎవరు ఆపలేరని అన్నారు. నిజమైన అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు వంగ రవి యాదవ్, జిల్లా కార్య నిర్వహణ కార్యదర్శి కుతుబుద్దీన్, ఎస్సిసెల్ జిల్లా ఉపాధ్యక్షులు బోడ రఘు, ములుగు పట్టణ అధ్యక్షులు చింతనిప్పుల బిక్షపతి, బీసీ సెల్ మండల అధ్యక్షులు పొడాల ఓంప్రకాష్, మైనారిటీ సెల్ మండల అధ్యక్షులు షకీల్, బీసీ సెల్ మండల ప్రచార కార్యదర్శి బొంతల వేణు, జిల్లా నాయకులు జాఫర్, హాజి పాషా, జహీర్ తదితర నాయకులు పాల్గొన్నారు.

ములుగు గడ్డపై ఎగిరేది గులాబీ జెండానే : మెట్టు శ్రీనివాస్

నవతెలంగాణ-మంగపేట



మరో నెలరోజుల్లో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బడే నాగ జ్యోతి గెలుపుతో ములుగు నియోజకవర్గంలో గులాబీ జెండా ఎగరబోతుందని రోడ్లు భవనాల కార్పొరేషన్ చైర్మన్, మూడు మండలాల ఎన్నికల ఇన్‌చార్జి మెట్టు శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మండలంలోని రాజుపేట గ్రామంలో బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం మండల శాఖ అధ్యక్షుడు కుడుముల లక్ష్మీనారాయణ అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన శ్రీనివాస్ మాట్లాడుతూ.. ములుగు నియోజకవర్గంలో బీఆర్ఎస్‌కు ప్రజల నుండి లభిస్తున్న ఆదరణ చూస్తుంటే ములుగు గడ్డపై గులాబీ జెండా రెప రేపలు ఖాయమన్నారు. దేశంలో కొన్ని రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండి కూడా తెలంగాణ రాష్ట్ర ప్రభత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు ఎందుకు చేపట్టడం లేదని ప్రశ్నించారు. వారెంట్ లేని గ్యారెంటీ పథకాలు ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరని విమర్శించారు. ములుగు నియోజకవర్గం నుండి అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం పలువురు బీఆర్ఎస్‌లో చేరగా వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌చార్జిలు వత్సవాయి శ్రీధర్ వర్మ, పిఏసీఎస్ చైర్మన్ తోట రమేష్, ఎడ్లపెల్లి నర్సింహారావు, కొమరం రాంమూర్తి,బడిశా నాగరమేష్, తదితరులు పాల్గొన్నారు.

గంజాయి తరలిస్తున్న ఇద్దరు అరెస్ట్

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ

అక్రమంగా గంజాయి తరలిస్తున్న ఇద్దరిని అరెస్ట్ చేసినట్లు సీఐ రాజు తెలిపారు. మండలంలోని దొడ్ల కొత్తూరు గ్రామానికి చెందిన భూక్య మహేష్, ఈస్లావతులు ఏటూరునాగారం చెక్పోస్ట్ వద్ద వాహనాలను తనిఖీ చేస్తున్న క్రమంలో ఇద్దరి వద్ద గంజాయి లభించింది అన్నారు. ఇద్దరిని స్థానిక పోలీస్ స్టేషన్‌కు తరలించి విచారించగా ఒరిస్సాలోని మల్కాన్గిరి నుండి గంజాయిని తీసుకొస్తున్నట్లు తెలిపారన్నారు. ఇద్దరిపై కేసు నమోదు చేసి ద్విచక్ర వాహనాన్ని సీజ్ చేసినట్లు సిఐ రాజు, ఎస్సై కృష్ణ ప్రసాద్ తెలిపారు.

పీహెచ్‌సీని సందర్శన

నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను మంగళవారం డీఎంహెచ్ఓ మధుసూదన్ సందర్శించారు. వైద్య సేవలు, ఎంసీహెచ్ సర్వీస్, తల్లి బిడ్డలకు అందించే సేవల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఉమాదేవి, డాక్టర్ ఇమ్రాన్, నీరజ, కీర్తి, సమ్మ్మ, రాజారమణయ్య, శ్రీనివాస్, మోనిక, ఏఎన్ఎంలు, సిబ్బంది ఉన్నారు.



ఎన్నికలు ప్రశాంతంగా జరుపుకోవాలి : డీఎస్పీ

నవతెలంగాణ-టేకుమట్ల

ఈనెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికలను ప్రశాంతంగా జరుపుకోవాలని భూపాలపల్లి డిఎస్పి రాములు అన్నారు. మండలంలోని వెలిశాల గ్రామంలో మంగళవారం గ్రామస్తులతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో గ్రామంలో ఎవ్వరు కూడా వర్గాలుగా విడిపోయి తగాదాలు సృష్టించొద్దని అన్నారు. ఎన్నికల నియమావళిని అతిక్రమిస్తే చర్యలు తప్పవని అల్లర్లకు పాల్పడితే జరిమానా, జైలు శిక్ష అనుభవించాల్సి ఉంటుందన్నారు. చిట్యాల సిఐ వేణు చందర్, స్థానిక ఎస్సై సుధాకర్ పాల్గొన్నారు.

మహాముత్తారం :

మండలంలోని నిమ్మగూడెంలో స్థానిక ఎస్సై దాసరి సుధాకర్ సీఆర్పీఎఫ్ బృందంతో మంగళవారం కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించారు. గుడుంబా తయారీకి ప్రజలు దూరంగా ఉండాలని, ఎన్నికల వేల గొడవలకు పాల్పొడొద్దని సూచించారు. మావోయిస్టులకు ఎవరు ఆశ్రయం కల్పించొద్దని, అనుమాదాస్పద వ్యక్తులుంటే పోలీసులకు సమా చారం అందించాలని సూచించారు.

ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చేయూత



నవతెలంగాణ-మహాదేవపూర్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రికి వివిధ గ్రామాల నుండి నిరుపేదలు అనారోగ్యంతో బాధపడుతూ భూపాలపల్లి ప్రభుత్వ 100 పడకల ఆసుపత్రికి వచ్చేవారికి, ఆస్పత్రిలోని పేషంట్స్‌కి హాస్పిటల్ సిబ్బందికీ, తాగునీటి సమస్య నెలకొంది. విషయం తెలుసుకున్న జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి రూ.50వేల కూలింగ్ వాటర్ ఫ్రిడ్జ్ ఆసుపత్రికి డొనేషన్ చేశారు. హాస్పటల్ సూపరిండెంట్ డాక్టర్ కోడూరి నవీన్ కుమార్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీలోకి భారీగా చేరికలు



నవతెలంగాణ - ములుగు

రాష్ట్ర రెడ్ కో చైర్మన్ ఏరువా సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం పాల్సాబ్ పల్లి గ్రామానికి చెందిన 200 మంది వివిధ పార్టీలో చెందినవారు బిఆర్ఎస్ పార్టీలో చేరాగ వారికి సతీష్ రెడ్డి బిఆర్ఎస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంల బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వేములపల్లి బిక్షపతి, సానికొమ్ము రమేష్ రెడ్డి, దొడ్డిపల్లి రఘుపతి, పట్టణ అధ్యక్షులు చిన్న విజయ్, సోషల్ మీడియా నాజర్, గరిగ రఘు, మహిళ నాయకురాలు లక్ష్మి ఎంపీటీసీ సమ్మయ్య, మైనార్టీ నాయకులు యూనిస్, అజార్, రాజా హుస్సేన్, దూడ బోయిన శ్రీనివాస్, నగేష్, ఓదెల శరత్, మహేందర్, యశ్వంత్, రాజు, వేరు సంతోష్ మంకిటి పూర్ణ, బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

సైన్ బోర్డులు విస్తృతంగా ఏర్పాటు చేయాలని తీర్మానం

నవతెలంగాణ- ములుగు

టూరిస్టులను పెద్ద ఎత్తున ఆకర్షించేందుకు వినూత్న కార్యక్రమాలు చేపట్టాలని, విస్తతంగా సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని రామప్ప స్టేట్ లెవెల్ హెరిటేజ్ మేనేజ్మెంట్ సమావేశంలో తీర్మానించారు. మంగళవారం టూరిజం శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ కల్చరల్ టూరిజం అండ్ యూత్ అడ్వాన్స్మెంట్ శైలజ రామయ్య అయ్యర్ అధ్యక్షతన రాష్ట్రస్థాయి హెరిటేజ్ మేనేజ్మెంట్ కమిటీ రెండో సమావేశం జరిగింది. రామప్ప పై యునెస్కో కు పంపవలసిన తుది నివేదికలో పొందుపర్చవలసిన అంశాలపై చర్చించడం జరిగింది. ఈ సమావేశంలో కలెక్టర్ ఇలా త్రిపాటి రామప్ప



బౌండరీ పరిధిని యునెస్కో షరతులకు అనుగుణంగా పెంచడానికి పాలంపేట ప్రత్యేక డెవలప్మెంట్ అథారిటీ పరిధిని దాని బాధ్యతలను నిర్వచించడానికి చర్యలు తీసుకుంటారని చెప్పారు. మనోహర్ ఎండీ, టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ పర్యాటక అభివృద్ధి ప్రణాళికను ఆమోదం కొరకు నవంబర్ 30 లోగా సబ్మిట్ చేస్తారని తెలియచేశారు. ఆర్కాలోజికల్ సర్వే ఆఫ్ ఇండియా కామేశ్వరాలయ పునరుద్ధరణకు సంబంధించిన నివేదికను అందచేయాలని కోరారు. కాకతీయ హెరిటేజ్ ట్రస్ట్ ప్రతినిధి శ్రీ శ్రీధర్ రావు, కంపారిటివ్ స్టడీ రిపోర్ట్ నీ డిసెంబర్ 30 లోపు పూర్తి చేస్తామని చెప్పారు. డైరెక్టర్ టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ వారు రామప్ప పరిధిని సర్వే ద్వారా నోటిఫై చేయుటకు చర్యలు చేపట్టాలని దేవాదాయ శాఖ నిరంతరం టూరిస్టులని ఆకర్షించే విధంగా నూతన కార్యక్రమాలను చేపట్టాలని, రామప్ప విశిష్టతని తెలుపుతూ హైదరబాద్ ఎయిర్పోర్ట్ నుండి, వరంగల్ రైల్వే స్టేషన్ నుండి పాలంపేట వరకి సైనేజీ బోర్డులని టూరిజం శాఖ వారు ఏర్పాటు చేయాలని ప్రిన్సిపల్ సెక్రటరీ ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్కాలజి డిపార్ట్మెంట్ నుండి నారాయణ, టూరిజం ఎండి మనోహర్, టౌన్ ప్లానింగ్ నుండి దేవేందర్, అడిషనల్ కలెక్టర్ వెంకన్న, సూర్యనారాయణ మూర్తి కన్సల్టెంట్ హెరిటేజ్ తెలంగాణ టూరిజం శాఖ అధికారులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం

ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క

నవతెలంగాణ - ములుగు

కాంగ్రెస్ పార్టీ అధికారం రావడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క అన్నారు. కొత్తగూడ మండలం దూగ్గరం సర్పంచ్, బీఆర్ఎస్ నేత సనప సరేష్ తో పాటు 30 మంది యువకులు, ములుగు మండలం రామచంద్ర పూర్ గ్రామానికి చెందిన బుక్యా వెంకట్ రాం,గొర్రె నర్సయ్య, గుజ్జుల లక్ష్మారెడ్డి లు మంగళవారం కాంగ్రెస్ పార్టీ లో చేరిగా వారికి ఎమ్మెల్యే సీతక్క కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

సేవా దల్ జిల్లా అధ్యక్షులుగా అజ్మీరా రంజిత్ నియామకం

సేవా దల్ జిల్లా అధ్యక్షులుగా రామచంద్రపురం గ్రామానికి చెందిన అజ్మీరా రంజిత్ నియమిస్తూ నియామక పత్రం ను ఎమ్మెల్యే సీతక్క మంగళవారం అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులుపాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-గణపురం

గణపురం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు రేపాక రాజేందర్ ఆధ్వర్యంలో మంగళవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు దూడపాక శంకర్ హాజరై బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అవినీతి కెసిఆర్ కుటుంబ పాలనను ప్రజలకు వివరించి ప్రచారం చేశారు ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు కష్ణ నాయకులు పోశాల మహేష్ కట్కూరి శ్రీనివాస్ దుర్గయ్య లేదల సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు

కాంగ్రెస్ పార్టీతోనే పేదల సంక్షేమం

నవతెలంగాణ-మల్హర్‌రావు

కాంగ్రెస్ పార్టీతోనే పేదలకు సంక్షేమ అభివద్ధి జరుగుతుందని భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ ఎస్సి సెల్ అధ్యక్షుడు దండు రమేష్ అన్నారు. మంగళవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బడితేల రాజయ్య ఆధ్వర్యంలో ఇప్పలపల్లి,కొండంపేట,గొర్రెపల్లి,తాడిచెర్ల,మల్లారం,రుద్రారం గ్రామాల్లో తెలంగాణ కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ పథకాల గురించి గడపగడపకు తిరుగుతూ ప్రజలకు వివరించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చిన వందరోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామన్నారు. నాయకులు కోడారి చిన మల్లయ్య,ప్రభాకర్ రెడ్డి,రాజేశ్వరరావు, బొబ్బిలి రాజు గౌడ్,బండి స్వామి,లింగన్న పేట శ్రీదర్, యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే పేదలకు న్యాయం : సర్పంచ్

నవతెలంగాణ - కాటారం

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే పేదలకు న్యాయం జరుగుతుందని కొత్తపల్లి గ్రామ సర్పంచ్ రఘురాం నాయక్ అన్నారు. మంగళవారం మండలంలోని గార పెల్లి గ్రామంలో కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలను ప్రజలకు వివరిస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోను ఇంటింటికి తీసుకెళ్లి ప్రతి ఒక్కరికి తెలియపరచి బీఆర్ఎస్‌ను ఓడగొట్టడమే తమ లక్ష్యం అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం మోసపూరితమైన మాటలు నమ్మవద్దని కాంగ్రెస్ పార్టీని శ్రీధర్ బాబుని గెలిపించాలని కోరారు.

కాంగ్రెస్ పార్టీ విస్తృత ప్రచారం

నవతెలంగాణ-మహాదేవపూం

మండల కేంద్రంలోని నయకపువాడతోపాటుబొమ్మపూర్ కొదురుపల్లి కాలేశ్వరం అన్నారం సూరారం బెగులూరు ప్రజలకు తెలంగాణ కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ పథకాల గురించి గడపగడపకు తిరుగుతూ ప్రజలకు వివరించారు. తెలంగాణ బడుగు, బలహీన వర్గాల ప్రజల అభివద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అని నాయకులు అన్నారు. నాయాకపు వాడలో ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ గ్యారెంటీ కార్డులను పంపిణీ చేశారు. బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుకోట రాజ బాబు, పార్టీ అధ్యక్షులు అక్బర్ ఖాన్, యూత్ అధ్యక్షులు అశోక్ మైనార్టీ సెల్ బ్లాక్ సెల్ అధ్యక్షులు అసరా ఖురేష్, ఎంపీపీ రాణిబాయ్, సర్పంచ్ కోట లక్ష్మి సమ్మయ్య, ఎన్ఎస్ఈ మండల అధ్యక్షులు రంజిత, తదితరులు పాల్గొన్నారు



ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ-మహాదేవపూర్



మహాదేవపూర్ ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని మంగళవారం ప్రెస్ క్లబ్ ఆవరణలో సీనియర్ పాత్రికేయుడు సట్ల మురళి, జిల్లా నాయకుడు వేల్పుల వెంకటేష్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు అధ్యక్షుడిగా జాగరి అశోక్ యాదవ్ ఆంధ్రజ్యోతి ఉపాధ్యక్షుడిగా తుడిచెర్ల దుర్గయ్య మన తెలంగాణ, ప్రధాన కార్యదర్శిగా షఫీ టీవీ 5 సంయుక్త కార్యదర్శిగా చీర్లవంచ రమేష్ నమస్తే తెలంగాణ కోశాధికారిగా వీరగంటి రాజు ప్రజా జ్యోతిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం మాజీ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు లచ్చయ్య యాదవ్ ను శాలువాతో సత్కరించి సన్మానించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు జాగరి అశోక్ మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన సభ్యులకు కతజ్ఞతలు తెలుపుతూ సభ్యుల సూచనల మేరకు అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు జమీల్ ముబీన్ రమేష్ శివకుమార్ మాజీద్ తోపాటు పలువురు పాల్గొన్నారు.

జగ్గయ్యపేట ఎంపీటీసీ కాంగ్రెస్‌లో చేరిక

నవతెలంగాణ-రేగొండ

మండలంలోని జగ్గయ్యపేట బీఆర్ఎస్ ఎంపీటీసీ దుగ్యాల సునీత రాజేశ్వరరావు మంగళవారం జీఎస్ఆర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. దుగ్యాల సునీత రాజేశ్వరరావుకు పిసిసి సభ్యులు, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గండ్ర సత్యనారాయణ రావు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఎంపిటిసితో పాటు బీఆర్ఎస్, బీజేపీ నుండి 60 మంది కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గండ్ర సత్యనారాయణరావు మాట్లాడుతూ భూపాలపల్లిలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడం ఖాయమన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేసి ఐదు లక్షల కోట్ల అప్పు చేసిందని ఆందోళన వ్యక్తం చేశారు. దళితులకు మూడెకరాల భూమి, ఇంటికో ఉద్యోగం, ఫీజు రియంబర్స్మెంట్ ఇస్తామని చెప్పి పూర్తిగా విఫలమైందని అన్నారు. పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర లేక రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రైతులు, అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టం కట్టాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తోనే అన్ని వర్గాలకు న్యాయం చేకూరుతుందని అన్నారు. జిల్లాలో డిఎంఎఫ్టీ నిధులు పక్కదోవా పడుతున్నాయని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇప్పకాయల నరసయ్య, నాయకులు పత్తి ప్రభాకర్, దూడపాక శంకర్, జోరుక సమ్మయ్య, సూరం వీరేందర్, పొనుగంటి బ్రహ్మం, కోలపాక సాంబయ్య, మేకల బిక్షపతి, బోయిన వినోద్, గాలింక రాజు, పోషల రాజు, అఫ్జల్ పాషా, అజ్జు పాషా, సాదయ్య సాయి గణేష్, కార్తీక్, దెబ్బేట అనిల్, మాసు రాజు, నాగరాజు, సాంబయ్య తది తరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరికల పర్వం..

గణపురం :

మండలంలోని నగరంపల్లి ధర్మారావుపేట గ్రామాలకు చెందిన బిఆర్ఎస్ పార్టీ వార్డు సభ్యులు యూత్ నాయకులు మంగళవారం టీపీసీసీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ అభ్యర్థి గండ్ర సత్యనారాయణ రావు సమక్షంలో చేరారు. అసెంబ్లీ ఎన్నికల్లో గండ్ర సత్తన్న భారీ మెజారిటీతో గెలుపు ఖాయమని, వారి గెలుపు కోసం సైనికుల్లా పనిచేస్తామని నూతనంగా పార్టీలో చేరిన వారు తెలిపారు. పరుశు రాంపల్లి సర్పంచ్ తాళ్లపల్లి మంజుల భాస్కరరావు నగరంపల్లి మాజీ సర్పంచ్ మాదాడి సత్యలక్ష్మి నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు

మహదేవపూర్ :

మండలంలోని సూరారం గ్రామంలో పలు పార్టీలకు చెందిన యువకులునీలాల చంద్రశేఖర్,







జిల్లెల్ల రాజు, జిల్లెళ్ల లక్ష్మణ్ కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. గ్రామశాఖ అధ్యక్షులు చల్ల రమేష్ రెడ్డి, ఎంపీటీసీ మడక తిరుమల ప్రతాప్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులు తులసి మహేష్, మండల ప్రధాన కార్యదర్శి ముల్కల శ్రీను,యూత్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి ముక్తేష్,మాజీ సర్పంచ్ కొయ్యల మల్లయ్య,ఎస్సీ సెల్ అధ్యక్షులు సుందర్, ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి శ్రీను,సీనియర్ నాయకులు రత్న మహేష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

రాబోయే ఎన్నికల్లో పుట్ట మధన్న గెలుపు ఖాయం : బీఆర్ఎస్

నవతెలంగాణ-మహాదేవపూర్

పలిమెల మండల కేంద్రంలో మంథని నియోజకవర్గం బీఆర్ఎస్ ప్రచార కమిటీ చైర్మన్ సెగ్గం రాజేష్, పార్టీ మండల అధ్యక్షులు జవ్వాజి తిరుపతి, మండల ప్రచార కమిటీ అధ్యక్షులు మట్టి సత్యం, బీఆర్ఎస్ సర్పంచులు ,నాయకులు, కార్యకర్తల సమక్షంలో మండల కేంద్రంలో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా సెగ్గం రాజేష్ మాట్లాడుతూ మంథని నియోజక వర్గంలో మధన్న వచ్చిన తర్వాతనే అభివద్ధి జరిగిందని అన్నారు. గత పాలకులు 40 సంవత్సరాలలో చేయని అభివద్ధి, ఈ మంథని నియోజకవర్గంలో నాలుగు సంవత్సరాలలో చేసిన ఘనత పుట్ట మధన్నదని అన్నారు. మధన్న వచ్చిన తర్వాతనే మారుమూల పలిమెల వంటి ప్రాంతంలో, నియోజకవర్గంలో అనేక బ్రిడ్జిలు నిర్మించి, రవాణా సదుపాయం కల్పించారని అన్నారు. ఎంతోమంది పేద విద్యార్థులకు ఉన్నత విద్య కోసం, విదేశాలకు వెళ్లడం కోసం ఆర్థిక సహాయం అందించారని అన్నారు. విద్యార్థులకు కాలేజీల్లో మధ్యాహ్నం భోజనం అందించారని అన్నారు. మంథని నియోజకవర్గంలో సామూహిక వివాహాలు చేశారని అన్నారు. అలాగే ప్రభుత్వ పథకాల ద్వారా ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరుతుందని అన్నారు. పుట్ట మధన్న పై అసత్య ప్రచారాలు మానుకోవాలని, అసత్య ప్రచారాలు చేసే వారిపై చర్యలు కఠినంగా ఉంటాయని హెచ్చరించారు. రాబోయే ఎన్నికల్లో పుట్ట మధూకర్ గెలుపు ఖాయమని అన్నారు. బీఆర్ఎస్ మేనిఫెస్టోను ఇంటింటికి ప్రచారం చేసి అర్థమయ్యేలా వివరించాలని అన్నారు. అనంతరం పలిమెల గ్రామంలో కొన్ని కుటుంబాలకు మేనిఫెస్టో ప్రతులను అందించారు. అనంతరం మంథని నియోజకవర్గ ప్రచార కమిటీ చైర్మన్ సెగ్గెమ్ రాజేష్ గారిని బిఆర్ఎస్ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సెగ్గం రాజేష్ గారితో పాటు, జవ్వాజి తిరుపతి, మట్టి సత్యం, సర్పంచులు ఆలం సత్యం, తదితర సీనియర్ బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు పాల్గొన్నారు.

ఇంటింటా బీఆర్ఎస్ మేనిఫెస్టో

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండల కేంద్రమైన తాడిచెర్ల గ్రామపంచాయతీ పరిధిలోని అన్ని వార్డుల్లో మంగళవారం గడపగడపకు బీఆర్ఎస్ ఎన్నికల మేనిఫెస్టో ప్రచారం చేపట్టారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై అవగాహన కల్పించారు. మంథని ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. పార్టీ ఎస్సి సెల్ అధ్యక్షుడు బూడిద సదానందం, నాయకులు తాండ్ర మల్లేశ్ .తాండ్ర సదానందం, రమేష్, శ్యామ్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-టేకుమట్ల

మండలంలోని వెలిశాల గ్రామంలో మంగళవారం టిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో ఎన్నికల ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని గడపగడప తిరుగుతూ ఈనెల 30న జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి భూపాలపల్లి నియోజకవర్గంలో గండ్ర వెంకట రమణారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించి అసెంబ్లీకి పంపాలని ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి, జడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు ఏ రాష్ట్రంలో కూడా అమలు కావడం లేదన్నారు. మండల అధ్యక్షుడు సట్ల రవి, మండల ప్రధాన కార్యదర్శి ఆకునూరు తిరుపతి, సర్పంచ్‌లు పొలాల సరోత్తమ్ రెడ్డి ,అడగాని లతా రామారావు, నందికొండ శోభారాణి మహిపాల్ రెడ్డి, బిల్లా కంటి ఉమేందరావు, ఎంపీటీసీలు సంగి రవి, ఆది సునీత రఘు, వజ్ర సారయ్య, వెంకటేశ్వర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

వల్లభాయ్ పటేల్ ఉక్కు సంకల్పమే మార్గదర్శనం

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

సర్దార్ వల్లభాయ్ పటేల్ ఉక్కు సంకల్పమే నేటి భారతావనికి మార్గదర్శనమని ఎన్సీసి అధికారి గుండెల్లి రాజయ్య అన్నారు. మంగళవారం మండలంలోని మొట్లపల్లి జెడ్పిహెచ్ ఎస్ పాఠశాలలో పటేల్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పటేల్ సందేశాన్ని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సీనియర్లు ఎండి రాజాక్,పవిత్ర,సిద్దు ఎన్సీసి విద్యార్థులు పాల్గొన్నారు.

దళిత హక్కుల కోసం సంతకాల సేకరణ

కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు మహేందర్

నవతెలంగాణ- కాటారం



దళితుల హక్కుల కోసం రాష్ట్రపతికి మెమోరాండం ఇవ్వడం కోసం డిసెంబర్ 4న ఏర్పాటు చేసిన చలో ఢిల్లీ కార్యక్రమం లో దళితులు, ప్రజా సంఘాలు, కుల సంఘాలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా అధ్యక్షుడు ఇసునం మహేందర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మొదటి సంతకంను మంథని ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో కమిటీ చైర్మన్ దుద్దిల్ల శ్రీధర్ బాబు చేత చేపించారు. ఈ సందర్భంగా మహేందర్ మాట్లాడుతూ76 ఏళ్ల స్వాతంత్ర భారత దేశంలో నేటికీ దళితులు అంటరానితనం, కులవివక్ష, దాడులు, హత్యలు, అత్యాచారాలకు గురవుతూనే ఉన్నారని అన్నారు. అధికారం లో ఉన్న పాలకులు దళితులను భూమికి, సంపదకు, విద్యకు, వైద్యానికి దూరం చేస్తున్నారని ధ్వజమెత్తారు. రాజ్యాంగం, రిజర్వేషన్లు, ప్రభుత్వ రంగ సంస్థలను రక్షించుకోవాలని, ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు అమలు విషయంలో పోరాటాలు చేయాలని కోరారు. దేశంలో, రాష్ట్రంలో వేలాది ఎస్సీ, ఎస్టీ బ్యాక్ ల్యాగ్ పోస్టులు ఖాళీ ఉన్నా ఎందుకు భర్తీ చేయడం లేదని ప్రశ్నించారు. రాష్ట్రంలో సబ్ ప్లాన్ చట్టం ఉన్నప్పటికి దాన్ని అమలు చేయడం లేదని ఎస్సీ కార్పొరేషన్, సోషల్ వెల్ఫేర్ రంగాలను నిర్వీర్యం చేస్తున్నారని విమర్శించారు. భారత రాజ్యాంగంలో దళితులకు, గిరిజనులకు అనేక హక్కులు, చట్టాలు కల్పించారని వాటిని లేకుండా చేయడానికి భారత రాజ్యాంగాన్ని మార్చాలని కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తుందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వ అడుగులకు మడుగులతో రాష్ట్ర ప్రభుత్వం కూడా ప్రవర్తిస్తుందని విమర్శించారు. రాష్ట్రంలో జస్టిస్ పున్నయ్య కమిషన్ జీవోలను అమలుచేసి భూమిలేని ప్రతి దళిత కుటుంబానికి మూడు ఎకరాల భూమి ప్రభుత్వ భూములను పంచాలని డిమాండ్ చేశారు. దళితుల సమస్యల పరిష్కారం కోసం దేశవ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని ఏర్పాటు చేయాలని, కులాంతర వివాహం చేసుకున్న జంటలకు రక్షణ కల్పించడానికి ప్రత్యేకమైన చట్టం తీసుకురావాలన్నారు.

కాంగ్రెస్ బిఆర్ఎస్‌తో ఒరిగేదేమీ లేదు : బీజేపీ

నవతెలంగాణ-మంగపేట

కాంగ్రెస్ బిఆర్ఎస్‌లతో రాష్ట్ర ప్రజలకు ఒరిగేది ఏమి లేదని రెండు దొందు దొందేనని మహబూబాద్ వరంగల్ పార్లమెంట్ జోనల్ ఇంచార్జి బెంగళూరు సిటీ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎస్ ఎస్ గోపినాథ్ రెడ్డి అన్నారు. ములుగు జిల్లా అధ్యక్షుడు చింతలపూడి భాస్కర్ రెడ్డి తో కలిసి మంగళవారం మండలానికి వచ్చిన గోపీనాథ్ రెడ్డి గిరిజన మోర్చ అధికార ప్రతినిధి తాటి కష్ణ ఆధ్వర్యంలో మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రంమైన మల్లూరు హేమాచల లక్ష్మీ నరసింహస్వామి ఆలయానికి వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఏర్పాటుచేసిన కార్యకర్తల సమావేశంలో గోపినాథ్ రెడ్డి మాట్లాడారు. మోసపూరిత హామీలతో కాంగ్రెస్ బిఆర్ఎస్ లు రాష్ట్ర ప్రజలను మభ్య పెట్టాలని చూస్తున్నాయని అన్నారు. ములుగు నియోజకవర్గంలో బిజెపి గెలవబోతుందని జోస్యం చెప్పారు. పార్లమెంట్ కన్వీనర్ ముసుకు రవీందర్ రెడ్డి, పార్లమెంట్ కో కన్వీనర్ తక్కెళ్ళపల్లి దేవేందర్‌రావు, రాష్ట్ర గిరిజన మోర్చా అధికార ప్రతినిధి తాటి కృష్ణ జిల్లా ఉపాధ్యక్షులు ఆల్లె జనార్ధన్, ఏనుగు రవీందర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి కర్ర సాంబశివరెడ్డి మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు మహమ్మద్, యాకుబ్ పాషా, యువ మోర్చా జిల్లా అధ్యక్షులు కొత్త సురేందర్, దళిత మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి గద్దల రఘు, తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు.....



ఘనంగా ఇందిరాగాంధీ వర్ధంతి వేడుకలు

నవతెలంగాణ-గణపురం

గణపురం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రేపాక రాజేందర్ ఆధ్వర్యంలో మంగళవారం భారత కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. కాంగ్రెస్ పార్టీ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ రాష్ట్ర వైస్ చైర్మన్ దూడపాక శంకర్ హాజరై ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయాలలో కీలక మార్పులను తీసుకువచ్చి దళితుల కోసం బ్యాంకులను జాతీయం చేసి వారి ఆర్థిక అభవద్ధి కోసం పాటుపడిన మహా నాయకురాలు ఇందిరాగాంధీ అన్నారు ప్రతి కార్యకర్త నాయకులు అందరూ కంకన బద్దులై దేశంలో ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావాలని కొనియాడారు. భూపాలపల్లి నియోజకవర్గ ఎన్నికల కోఆర్డినేటర్ రాజమౌళి గణపురం మండల్ అధికార ప్రతినిధి మామిళ్ల మల్లికార్జున గౌడ్ గ్రామ కమిటీ అధ్యక్షులు ఓరుగంటి కష్ణ యూత్ ఎస్సీ విభాగం మండల అధ్యక్షులు ఎల్ల స్వామి, నాయకులు పోశాల మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

మల్హర్‌రావు : ఏఐసీసీ కార్యదర్శి,మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బడితేల రాజయ్య ఆధ్వర్యంలో మాజీ ప్రధాని, ఇందిరా గాంధీ వర్ధంతి ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఇందిరాగాంధీ చిత్రపటానికి పూల మాలవేసి ఘనంగా నివాళులర్పించారు. కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మహాముత్తారం : మాజీ ప్రధాని ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ నాయకులు ఘన నివాళులు. అర్పించారు. మంగళవారం మహాముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పక్కల సడవలి ఆధ్వర్యంలో మాజీ ప్రధాని, ఇందిరా గాంధీ వర్ధంతి ని పెగడపల్లి గ్రామంలో ఘనంగా నిర్వహించారు. మాజీ జడ్పిటిసి మడిపల్లి సమ్మయ్య, మండల మహిళా అధ్యక్షురాలు, జాడి కీర్తి, మండల ఉపాధ్యక్షులు గడ్డం రాజబాబు, రాజు నాయక్, మండల రైతు కమిటీ అధ్యక్షుడు గుంపుల రామయ్య,ప్రచార కమిటీ కార్యదర్శి, చకినల రాజు,సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు జాడి రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి చేయూత

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని నాచారం గ్రామానికి చెందిన మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇన్‌చార్జి దోగ్గెల సంపత్ తల్లి ధోగ్గేల లక్ష్మీ మంగళవారం అనారోగ్యంతో చనిపోయింది. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బడితేల రాజయ్య, భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ ఎస్సి సెల్ అధ్యక్షుడు దండు రమేష్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం చేశారు. మాజీ ఎంపిపి ఇస్నపు రవి,మంథని కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జి నాగరాజు పాల్గొన్నారు.

18న మాదిగల విశ్వరూప మహాసభ

నవతెలంగాణ-గణపురం

నవంబర్ 18న జరుగు మాదిగల విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలని ఎం ఎస్ పి జిల్లా నాయకుడు బొల్లి బాబు. మహాజన సోషలిస్ట్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ గాజుల బిక్షపతి. తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలో విశ్వరూప మహాసభ కరపత్రాన్ని ఆవిష్కరించారు ఈ సందర్భంగా బొల్లి బాబు. బిక్షపతి మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ సాధన లక్ష్యంగా గత 29 సంవత్సరాలుగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకష్ణ మాదిగ ఆధ్వర్యంలో అనేక పోరాటాలు జరిగాయన్నారు. అయినా కూడా వర్గీకరణపై ఎలాంటి స్పష్టత రాలేదన్నారు. బిజెపి అధికారంలోకి వస్తే వంద రోజుల్లో వర్గీకరణ చేస్తామని హామీ ఇచ్చి మోసం చేస్తున్నదని మండిపడ్డారు. ఇప్పటికైనా బీజేపీ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ బిల్లు పార్లమెంటులో ప్రవేశపెట్టాలన్నారు. లేని పక్షంలో బిజెపి పార్టీని అడ్డుకుంటామని హెచ్చరించారు. ఎమ్మార్పీఎస్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఉపాధ్యక్షులు దోర్నాల రాజేందర్ మాదిగ ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్చార్జి అంతటి సురేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు మాదిగ యువసేన జిల్లా అధ్యక్షులు మంద తిరుపతి మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు ఎర్ర భద్రయ్య మాదిగ ఎమ్మార్పీఎస్ గణపురం మండలం మాజీ అధ్యక్షులు శ్రీనివాస్ మాదిగ టౌన్ అధ్యక్షులు చిలువేరు ఉదయాకర్ గౌడ సంఘం మాజీ అధ్యక్షులు చందర్ గౌడ్ పాల్గొన్నారు

చిట్యాల : నవంబర్ 18 న హైదరాబాదులో మాదిగల మాదిగ ఉపకులాల విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి మండల అధ్యక్షుడు నేరెళ్ల ఓదెలు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో విశ్వరూప మహాసభ పత్రికను ఆవిష్కరించారు. ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జిల్లా నాయకులు మహాజన సోషలిస్టు పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ గాజుల బిక్షపతి పాల్గొని మాట్లాడారు. విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు దోర్నాల రాజేందర్ మాదిగ, భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జి అంతడుపుల సురేష్ మాదిగ, జిల్లా యువజన సంఘం మంద కిరణ్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ప్రచార కోకన్వీనర్‌గా రాజ్‌కుమార్

నవతెలంగాణ -కాటారం

అసెంబ్లీ సాధారణ ఎన్నికల నేపథ్యంలో మంథని శాసనసభ నియోజకవర్గ పరిధిలోని కాటారం మండలం లోని రేగుల గూడెం, శంకరం పల్లి, గంగారం, ధర్మసాగర్, విలాసాగర్, చిదినేపల్లి, చింతకాని గ్రామాలకు ప్రచార కో కన్వీనర్ గా మొగిలి రాజ్ కుమార్‌ను నియమించినట్లు కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ కన్వీనర్ కుంభం రమేష్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా రాజకుమార్ మాట్లాడుతూ తన నియమాకానికి సహకరించిన మండల అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డికి, ఎంపీపీ సమ్మయ్య, రమేష్ రెడ్డి, నాయిని శ్రీనివాస్ లకు కతజ్ఞతలు తెలిపారు. మంథని నియోజకవర్గం లో శ్రీధర్ బాబు గెలుపు కోసం కషి చేస్తానని అన్నారు.

ఓటమి భయంతో పిరికిపంద చర్యలు : బీఆర్ఎస్

నవతెలంగాణ-మల్హర్‌రావు

ఓటమి భయంతోనే కాంగ్రెస్ నాయకులు పిరికిపంద చర్యలకు పాల్పడుతున్నారని బీఆర్ఎస్ మండల నాయకులు ఆరోపించారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. దుబ్బాక అభ్యర్థిని కత్తితో దాడి విషయాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు బీఆర్ఎస్ మండల అధ్యక్షులు కుంభం రాఘవరెడ్డి తెలిపారు. తెలంగాణ ప్రభుత్వంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా దిగ్విజయంగా 10 సంవత్సరాలు పూర్తి చేసుకున్న దుబ్బాక బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి పై హత్యాయత్నం చేసిన కాంగ్రెస్ కార్యకర్త రాజు చేతిలో కత్తిపోటు గురైన విషయం తెలిసిందేన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం అయితే మా తడాఖా ఏంటో చూపిస్తామన్నారు. రాష్ట్రంలో హత్య రాజకీయాలకు పునాది వేసిన కాంగ్రెస్ పార్టీని భూస్థాపితం చేయాలన్నారు. కార్యక్రమంలో రైతు బంధు సమితి అధ్యక్షుడు గొనె శ్రీనివాసరావు, యూత్ అధ్యక్షుడు జాగరి హరీష్,నాయకులు తాజొద్దీన్, యదగిరిరావు, కోట రవి పాల్గొన్నారు.

ఎన్నికల సరళిని పకడ్బందీగా అమలు చేయాలి

నవతెలంగాణ - స్టేషన్‌ఘనపూర్



ఎన్నికల సరళిని పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ సీహెచ్. శివలింగయ్య అన్నారు. మంగళవారం నియోజక వర్గ కేంద్రంలో రాష్ట్ర శాసనసభ ఎన్నికలు 2023 నిర్వహణ నేపథ్యంలో రెండవ రోజు కొనసాగుతున్న పిఓ, ఏపిఓల ఎన్నికల శిక్షణ తరగతులను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన శిక్షణలోని పిఓ, ఏపిఓలు తీసుకోవాల్సిన ఎన్నికల నియమావళిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకే నిబంధనల ప్రకారం విధులు నిర్వహించాలన్నారు. పోలింగ్ నిర్వహణ సంబంధించి పకడ్బందీగా ఎన్నికల విధులు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్నికల అధికారి ఆర్డీఓ వాసం రామ్మూర్తి, ఎన్నికల నోడల్ అధికారులు, జిల్లా అధికారులు, తహసిల్దార్లు వెంకటేశ్వర్లు, సదానందం, యుగెందర్, పీఓలు, ఏపిఓ లు, సెక్టారియల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

నిబంధనల ప్రకారం విధులు నిర్వహించాలి : కలెక్టర్

నవతెలంగాణ జనగామ

నవంబర్లో నిర్వహించు ఎన్నికల సార్వత్రిక ఎన్నికల నిర్వహణలో అధికారులు నిబంధనలో మేరకు జాగ్రత్తగా విధులు నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ శివలింగయ్య అధికారులను ఆదేశించారు.తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికలు -2023, నిర్వహణ నేపథ్యంలో రెండవ రోజు మంగళవారం జిల్లా కేంద్రంలోని ఏబీవీ డిగ్రీ కళాశాల తో పాటు స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గ కేంద్రంలోని విద్యా జ్యోతి డిగ్రీ పీజీ కాలేజ్ లలోకొనసాగుతున్న పిఓ, ఏపిఓల ఎన్నికల శిక్షణ తరగతులను కలెక్టర్ పరిశీలించారు,శిక్షణ పొందిన, పొందున్నత పిఓ, ఏపిఓ లతో ఎన్నికల ముందు రోజు, పోలింగ్ రోజు తీసుకోవలసిన జాగ్రత్తలు, తదితర విషయాల పై అడిగితెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. ఎన్నికల నిర్వహణలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించకూడద న్నారు. పిఓ చెక్లిస్ట్ ప్రకారం ఎన్నికల సామాగ్రి తనిఖీ చేసుకోవాలన్నారు.టెండర్ ఓటు, సర్వీస్ ఓటు, ఛాలెంజ్ ఓటు, ఈడిసి ఓటు, పోస్టల్ బ్యాలెట్ ఓటు, వివిధ రకాల ఓట్లకు సంబంధించి కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకే నిబంధనల ప్రకారం విధులు నిర్వహించాలన్నారు. పోలింగ్ పూర్తయిన తర్వాత ఎన్నికలకు సంబంధించిన ప్రతి సామాగ్రిని సంబంధిత ఎన్నికల కౌంటర్లలో అప్పగించాలని సూచించారు. ఓటర్ జాబితాలో మార్పులు చేర్పులు చేసిన ఓటర్ వివరాలు, పోస్టల్ బ్యాలెట్, డెత్ ఓటరు, తదితర ఓట్లను మార్క్ చేసి ఉంటుందని, అందుకు అనుగుణంగా పిఓ చర్యలు తీసుకోవాలన్నారు. మౌలిక వసతులు అన్ని సరిగా ఉన్నాయో లేవో తనిఖీ చేసుకోవాలన్నారు. ఓటు హక్కు వినియోగించుకోవడానికి వచ్చే వారు మొదటి ప్రాధాన్యతగా ఎపిక్ కార్డును కల్పించాలని, ఎన్నికల సంఘం గుర్తించిన వివిధ 12 రకాల కార్డులను పరిగణంలోకి తీసుకోవాలన్నారు.మాస్టర్ ట్రైనర్స్ వారికి శిక్షణా ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ ఎన్నికల అధికారిని సుహాసిని, జనగామ, స్టేషన్ ఘనపూర్ ఆరోఓలు మురళీ కష్ణ, రాంమూర్తి, ఎన్నికల నోడల్ అధికారులు, జిల్లా అధికారులు,ఇస్మాయిల్, వినోద్ కుమార్, కే.రాము, అనిల్ కుమార్, డాక్టర్ మనోహర్, నాగులు, కొర్నిలియస్, రామాచారి, రవీందర్, రమేష్ , తాహాసిల్దర్స్ మహిపాల్ రెడ్డి, వెంకటేష్, తదితులున్నారు.



డ్రైనేజీ సమస్య పరిష్కరించాలి : సీపీఐ(ఎం)

నవతెలంగాణ-జఫర్ గడ్

అస్తవ్యస్తంగా కూనూరు గ్రామ డ్రైనేజీ వ్యవస్థ పరిష్కరించాలని సిపిఎం పార్టీ మండల జోన్ బాధ్యులు వడ్లకొండ సుధాకర్ అన్నారు. మండలం లోని కూనూరు గ్రామంలో సిపిఎం బందం పలు వార్డులో పర్యటించి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యాల యంలో సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అంద జేశారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ వార్డుల్లో డ్రైనేజీ సమస్య తీవ్రంగా ఉందని , దోమలువృద్ధి చెంది మలేరియా డెంగ్యూ జ్వరాలు వస్తాయన్నారు. తక్షణమే తగు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. పదో వార్డులో కరెంట్ సమస్య పరిష్కరించాలన్నారు. అంతర్గత రోడ్లకు మోరీలకు ఇరువైపులా పారిశుధ్యం చేపట్టాలన్నారు. ఇప్పటికైనా గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కారించకుంటే ఆందోళన చేస్తామ న్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు బుల్లె దూడయ్య, సాగ యాదగిరి, బుల్లి కష్ణ ,శాగ శ్రీను, నాగరాజు, మహేష్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఇందిరాగాంధీ వర్ధంతి

నవతెలంగాణ-బచ్చన్నపేట



బచ్చన్నపేట మండలంలో మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ వర్ధంతి సందర్భంగా ఇందిరా గాంధీ చిత్రపటా నికి పూలమాలవేసి ఘనంగా బచ్చన్నపేట కాంగ్రెస్ నాయకులు ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. బచ్చన్నపేట గ్రామ శాఖ అధ్యక్షుడు కోడూరు మహాత్మాచారి ఎంపిటిసి పుష్ప బాలకిషన్ గౌడ్ మహిళా అధ్యక్షురాలు బొమ్మన వేణు వందన బచ్చన్నపేట మండల ఉపాధ్యక్షులు దాచేపల్లి రాజయ్య మండల కోశాధికారి దేవరకొండ రమేష్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఈదులకంటి వెంకట్ రెడ్డి వార్డ్ నెంబర్ గోలి బుచ్చిరాజు మోహన్ రెడ్డి గుంటుపల్లి హరి మిన్నెలాపురం సిద్ధులు పెనుమల్లి వెంకటేష్ బుర్ర బాలమణి రాములు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా సాధించిన వ్యక్తిగా గెలిపించండి : దశమంత రెడ్డి

నవతెలంగాణ-బచ్చన్నపేట

జనగామ జిల్లా కొరకు పోరాడి జిల్లాను సాధించినందుకు కాను నాకు ఒక్కసారి అవకాశం ఇవ్వాలని ఆర్ల దశమంత రెడ్డి కోరారు. మంగళవారం మండల కేంద్రంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ ఒక్క హామీని కూడా నెరవేర్చలేదని కేంద్ర నిధులతోనే రాష్ట్ర పథకాలకు వినియోగిస్తూ కేంద్రంపై నిందలు వేస్తున్నారని దయపడ్డారు. స్థానికుడైన నాకు ఒకసారి అవకాశం ఇవ్వాలని కోరారు. ఉపాధ్యక్షులు బేజాడి బీరప్ప మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే అయిన భూకబ్జా కోరడు ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి హత్యా రాజకీయాలకు పాల్పడుతూ మూడు హత్యను చేయించిన వ్యక్తి ముత్తిరెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ భూకబ్జా కోరుడైన యాదగిరి మరల ఆర్టీసీ చైర్మన్గా చేసి దోచుకున్నంత దోచుకో అన్నట్టుగా వ్యవహరించాడన్నారు. మండల అధ్యక్షుడు సద్ది సోమిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు బేజాడి బీరప్ప, స్టేట్ కౌన్సిల్ మెంబర్ దొంతుల చంద్రమౌళి, బేజాడి సిద్ధులు, సందెల రాములు, పెండెం నాగేష్, చీమల నరేందర్ రెడ్డి, పురాణం రాంబాబు పాల్గొన్నారు.

కడియం గెలుపుకై సైనికులుగా సాగుతాం : బీఆర్ఎస్

నవతెలంగాణ - స్టేషన్‌ఘనపూర్



కడియం గెలుపుకై సైనికులుగా సాగుతామని నియోజకవర్గ ఇంచార్జి లకావత్ చిరంజీవి ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ ప్రకటించిన ఎమ్మెల్సీ, నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరిని తన నివాసంలో బిఆర్ఎస్వీ మండల అధ్యక్షులు, ముఖ్య నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి వారికి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో అమలవుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఏ ఒక్క రాష్ట్రంలో కూడా అమలు కావడం లేదని, దేశానికి ఆదర్శంగా తెలంగాణ రాష్ట్రం ముందు వరుసలో నిలిచిందని అన్నారు. రాబోయే ఎన్నికల్లో కడియం శ్రీహరిని అత్యదిక భారీ మెజారిటీతో గెలిపించి, కెసిఆర్ కి బహుమతిగా అందజేస్తామని, అదే విధంగా లక్షా మెజారిటీ లక్ష్యంగా విద్యార్థి నాయకులుగా పని చేస్తామని తెలిపారు. కెసిఆర్ ప్రవేశపెట్టిన ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివద్ధి చేస్తున్న పనులు గ్రామ గ్రామానికి, ఇంటింటికీ ప్రజల్లోకి తీసుకెళ్తామని , ఎన్నికల ప్రచారంలో సైనికులుగా తోడుగా నిలిచి గెలుపు సాధిస్తామని ధీమా వ్యక్తంచేశారు. ఉమ్మడి జిల్లా బిఆర్ఎస్వీ అధ్యక్షుడు కందుకూరి ప్రభాకర్, మండల అధ్యక్షుడు మాచర్ల గణేష్, మహేష్, పిట్టల అనిల్, కొత్తపల్లి శ్రీధర్, బంక శ్రీనివాస్, కొలకొల మనోజ్, వినయ్, జయంత్, దినేష్, తదితరులు పాల్గొన్నారు.

ఇందిరాగాంధీ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయం : కాంగ్రెస్

నవతెలంగాణ పాలకుర్తి



భారత దేశ మాజీ ప్రధాని,స్వర్గీయ ఇందిరాగాంధీ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి అన్నారు.ఇందిరాగాంధీ 39వ వర్ధంతి సందర్భంగా మంగళవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులు ఆమె చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పేద,బడుగు బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం 20 సూత్రాల పథకాన్ని ప్రవేశపెట్టిన మహెూన్నత వ్యక్తి ఇందిరాగాంధీ అని కొనియాడారు.దేశం కోసం ప్రాణాలు సైతం లెక్కచేయకుండా దేశ అభివద్ధి కోసం పనిచేసిన గొప్ప వ్యక్తి ఇందిరాగాంధీ అని కొనియాడారు. జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు అనుముల మల్లారెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు జలగం కుమార్, మాజీ ఎంపీపీ కారుపోతుల శ్రీనివాస్ గౌడ్,పాలకుర్తి సహకార బ్యాంకు మాజీ చైర్మన్ అడ్డూరి రవీందర్ రావు, మండల బీసీ సెల్ అధ్యక్షుడు ఐలేష్ యాదవ్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు భాస్కర్‌నాయక్, నాయకులు ఆదినారాయణ, మహేందర్ రెడ్డి, ఎల్లయ్యగౌడ్ పాల్గొన్నారు.

సుందర్ కృషి అభినందనీయం

ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్‌పర్సన్ ఉషాదయాకర్ రావు

నవతెలంగాణ-పాలకుర్తి



మండల ప్రజలు కోతుల వల్ల పడుతున్న కష్టాల నుండి విముక్తి కలిగించడానికి వాటిని పట్టి అడవులకు తరలించేందుకు ఏల సుందర్ చేస్తున్న కషి అభినందనీయమని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సతీమణి ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్ ఎర్రబెల్లి ఉషా దయాకర్‌రావు అన్నారు. దేవరుప్పుల మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ మండల ముఖ్య నాయకులు ఏల సుందర్, మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆదేశాల మేరకు తిరుపతి నుండి మంకీ క్యాచర్స్ స్పెషల్ టీమ్‌ను పిలిపించి దేవరు ప్పుల, కొడకండ్ల మండలాలలో కోతులు పట్టించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. మంగళవారం పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో జిల్లా ప్రజా పరిషత్ సెకండరీ పాఠశాల వెనుక భాగంలో కోతులను పట్టే బోన్ లు ఏర్పాటు చేశారు. మంకీ క్యాచర్స్ ఆ బోనుతో దాదాపు 50 కోతు లను పట్టారు. కోతుల సమస్య పరిష్కారం దిశగా ఏల సుందర్ చేపట్టిన కార్యక్రమం ఆదర్శనీయమని అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జడ్పీ కో.ఆప్షన్ సభ్యులు ఎం.డి మదార్, రైతు బంధు సమితి మండల అధ్యక్షులు, పాలకుర్తి సర్పంచ్ వీరమనేని యాకాంతరావు, కొడకండ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, మండల కో ఆప్షన్ సభ్యులు ఎండి. సర్వర్ ఖాన్, సాకర బ్యాంకు వైస్ చైర్మన్ కారుపోతుల వేణు గౌడ్, బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షులు, కేయూ జేఏసీ వైస్ చైర్మన్ డాక్టర్ మేడారపు సుధాకర్, లయన్స్ క్లబ్ అధ్యక్షులు వీరమనేని సోమేశ్వర్ రావు, కత్తుల యాకయ్య యాదవ్, లు తదితరులు పాల్గొన్నారు



ఓటు పై అవగాహన సదస్సు

నవతెలంగాణ-తరిగొప్పుల

సాదిక్ పౌడేషన్ వారి ఆధ్యర్యంలో ఓటు విప్లవోద్యమం కార్యక్రమంలో భాగంగా మేలుకో ఎలుకో కార్యక్రమాన్ని మండల పరిధిలోని ఖనిల కుంట లో మంగళవారం ఫౌండేషన్ చైర్మన్ హైకోర్టు న్యాయవాది సాదిక్ ఆలీ నిర్వహించారు. ఓటు ప్రాముఖ్యత గురించి గ్రామస్తులకు అవగాహన కల్పించారు. డబ్బు మధ్యానికి లోబడి ఓటు వేయడం వల్ల అభివద్ధి జరగదని, రాబోయే ఐదు సంవత్సరాలు భవిష్యత్తు, మీ పిల్లల భవిష్యత్తు ఎలా ఉండాలి అనేది ఓటు మాత్రమే నిర్ణయిస్తుందని అన్నారు. ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు. ఫౌండేషన్ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



పాఠశాలకు బ్యాండ్ బహూకరణ

నవతెలంగాణ జఫర్‌గడ్

మండల కేంద్రానికి సమీపంలో ఉన్న కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఉదయం విద్యార్థినిలకు ప్రార్థన సమయంలో ఉపయోగ పడడం కోసం బ్యాండ్ స్టేషన్ ఘనపూర్ వ్యవసాయమార్కెట్ కమిటీ డైరెక్టర్ తాటికాయల వరుణ్ బహూకరించారు. ఉపాధ్యాయ బృందం వరుణ్‌ని సత్కరించారు. ప్రిన్సిపాల్ గారు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినిలు, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ బాణోత్ దుర్గ, జఫర్గడ్ 1 ఎంపీటీసీ జ్యోతి రజితయాకయ్య, మండల కో ఆప్షన్ నజీర్, వైస్ చైర్మన్ మొగిలిపాక నర్సింగం, గుడ్డేటి స్వామి, కొత్వాల కుమార్, బైరి నాగరాజు, ఉప్పస్వామి గార్లు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
వరంగల్
11
బుధవారం | నవంబర్ 01, 2023 | www.navatelangana.com

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పలువురికి జైలు

నవతెలంగాణ-మట్టెవాడ

మద్యం సేవించి వాహనాలు నడిపిన పలువురికి న్యాయస్థా నం జైలు శిక్ష విధించిందని వరంగల్ ట్రాఫిక్ సిఐ వెంకన్న తెలిపారు. వరంగల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో గత రెండు రోజులు గా ట్రాఫిక్ పోలీసులు నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్లో మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడ్డ 45 మందికి వరంగల్ రెండవ తరగతి న్యాయస్థానం న్యాయమూర్తి గుర్రపు వీరస్వామి రూ.50,100లు విధించడంతోపాటు రుద్రోజు విజయ్, పూల వినయ్ కుమార్,లకు రోజుల జైలు శిక్ష విధించింది అలాగే లైసెన్స్ లేకుండా వాహనాలు నడుపుతూ పట్టుబడ్డ నలుగురి వ్యక్తులకు 2800 రూపాయల జరిమానా విధించినట్లు ఆయన తెలిపారు.

ట్రాఫిక్ పోలీసుల తనిఖీలు నిర్విరామంగా ఉంటాయని ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను అనుసరించి వాహనాలను నడపాలని మద్యం సేవించి వాహనాలు నడప రాదని ఈ సందర్భంగా వాహనదారులకు సూచించారు.

ఓటు ఆవశ్యకత, కొత్త ఓటర్ నమోదుపై అవగాహన

నవతెలంగాణ-వరంగల్



ఓటు ఆవశ్యకతపై మెప్మా ఆధ్వర్యం లో స్వయం సహాయక బృంద సభ్యులు, రిసోర్స్ పర్సన్స్, ఓటీ మెంబర్స్ వరంగల్ జిల్లా పరిధి ఖిలావరంగల్ పడమరకోట చమన్‌లో మంగళవారం అవగా హన కార్యక్రమం నిర్వహించి ఓటు ప్రాశస్త్యాన్ని వివరించినట్లు నోడల్ అధికారి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వరంగల్ జిల్లా సీప్ నోడల్ అధికారి నరసింహామూర్తి హాజరై ఓటు అవగాహన, ప్రాధాన్యతను వివరించారు. ఈ సందర్భంగా సాంస్కృతిక సారధి కళాకారులచే ఏర్పాటు చేసిన ఆట-పాట కార్యక్రమం ద్వారా ఓటుకువిలువను తెలియజేశారు. అంతకు ముందు ఓటరు చైతన్యం పై ప్లకార్డులు, అవగా హన బ్యానర్ లను చేతబూనిన మెప్మా సిబ్బంది, అధికారుల చే ర్యాలీ నిర్వహించ బడింది. ఈ కార్య క్రమంలో టౌన్ ప్రాజెక్ట్ ఆఫీసర్ రాజేష్ కుమార్, టీఎంసీ రమేష్, సిఓ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణకు పోలింగ్ అధికారుల పాత్ర కీలకం : ఆర్డీవో

నవతెలంగాణ-నర్సంపేట

ఎన్నికల నిర్వహణలో పోలింగ్ అధికారుల పాత్ర కీలమని నియోజవకర్గ రిటర్నింగ్ అధికారి, ఆర్డీవో కే.కృష్ణవేణి అన్నారు. మంగళవారం మండలంలోని లక్నెపెల్లిలోని బిట్స్ కళాశాల సెమినార్ హాల్‌లో పోలీంగ్, సహాయ పోలింగ్ అధికారులకు రెండు రోజల ఎన్నికల శిక్షణ కార్యమం నిర్వహించారు. నియోజకవర్గంలో మొత్తం 721 పోలింగ్ సిబ్బందికి గాను 370 మంది పీవోలు, ఏపీవోలుకు 8 మంది మాస్టర్ ట్రైనిర్స్‌తో ఎన్నికల విధి విధానాలపై మొదటి రోజు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఆర్వో కే. కష్ణవేణి మాట్లాడుతూ ఎన్నికలలో ప్రెసిడింగ్ అధికారులు, సహాయ ప్రెసిడింగ్ అధికారుల పాత్ర కీలకమన్నారు. ఎన్నికల సంఘం రూపొందించిన పుస్తకాన్ని అధికారులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలన్నారు. నియమాలను పాటించాలని, ఎన్నికల సంఘం జారీ చేస్తున్న నూతన నిబంధనలు, ప్రకారం ఎన్నికలను నిర్వహించాలన్నారు. ఎన్నికల పట్ల నిర్లక్ష్యం వహించ కూడదని పోలింగ్ సమయంలో నిర్వహించాల్సిన విధుల పట్ల అవగాహన ఉండాలన్నారు. శిక్షణ పొందిన రోజు నుండి పోలింగ్ ముగిసే వరకు తీసుకోవాల్సిన అన్ని జాగ్రత్తల పట్ల అధికారులుగా విధులు నిర్వహించే వారికి అన్ని అంశాల పట్ల పూర్తి అవగాహన ఉండాలని తెలిపారు. ఎన్నికల విధులకు నియమించబడిన ఉద్యోగులు, సిబ్బంది ఎలాంటి పార్టీలకు అభ్యర్థులకు అనుబంధంగా ఉండకూడదన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి కఠినంగా అమలు చేయబడుతున్నందున జాగ్రత్తగా విధులు నిర్వహించాలని సూచించారు. పోలింగ్ రోజు, పోలింగ్ ముందు రోజు చేయాల్సిన పనులను చెక్ లిస్ట్ తయారు చేసుకుని, అందుకు అనుగుణంగా విధులు నిర్వహించాలన్నారు. పోలింగ్ సందర్భంగా ప్రతి పీవో తీసుకోవాల్సిన మెటీరియల్, ఈవీఎంల నిర్వహణ, ఓటరు జాబితా మార్కుడ్ కాపీ, పీవో, ఏపీవో డైరీ, వారి విధులు ,పోలింగ్ కేంద్రం బయట ప్రదర్శించాల్సిన సామాగ్రి, పోలింగ్ కేంద్రంలోకి అనుమతించే వారు, మాక్ పోల్, ఈవీఎం, వీవీ ప్యాట్‌లను ఎలా అనుసంధానం చేయాలి వంటి అన్ని విషయాలు ఒకటికి రెండుసార్లు చదువడంతో పాటు ఆచరాత్మకంగా సాధన చేయాలని అన్నారు. అనెక్సర్ ఫారంలను పూరించే విధానాలపై ఈ రోజు శిక్షణలో అవగాహన కల్పించారు.పోలింగ్‌కు ఒక్క రోజు ముందు, పోలింగ్ రోజు, పోలింగ్ అధికారులు తీసుకోవాల్సిన చర్యలు, విధులపై స్పష్టత ఉండాలన్నారు. పోలింగ్ రోజు, పోలింగ్ ప్రారంభానికి ముందు అన్ని పార్టీల ఏజెంట్ల సమక్షంలో మాక్ పోల్ నిర్వహించాలన్నారు. ఓటరు జాబితాలో పోస్టల్ బ్యాలెట్, చనిపోయిన వారి వివరాలు, తదితర వివరాలను మార్క్ చేయబడి ఉంటుందని, ఓటు వేయడానికి వచ్చే ఓటరు వద్ద ఏపిక్ కార్డుతో (12) రకాల ఇతర ప్రభుత్వ గుర్తింపు పొందిన కార్డులను వినియోగించుకోవచ్చు అన్నారు.శిక్షణ పూర్తయిన తదుపరి పరీక్ష నిర్వహిస్తామన్నారు. ఈ శిక్షణకు గైర్హాజరైన వారు మరుసటి రోజు తప్పక హాజరవ్వాలని లేనిచో కఠిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని ఆర్వో కృష్ణవేణి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నోడల్ అధికారి కిరణ్ కుమార్, నర్సంపెట్ నియోజకవర్గం తహశీల్దార్‌లు, పోలింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విశ్వరూప రథయాత్రను జయప్రదం చేయండి

నవతెలంగాణ-కాశిబుగ్గ



ఈనెల 8న వరంగల్ తూర్పు నియోజకవర్గ కేంద్రంలో చేపట్టనున్న విశ్వరూప రథయాత్రను విజయవంతం చేయాలని మహాజన సోషలిస్ట్ పార్టీ వరంగల్ తూర్పు నియోజకవర్గ ఇన్చార్జి ఈర్ల కుమార్ మాదిగ పిలుపునిచ్చారు. మంగళవారం గ్రేటర్ వరంగల్ 19వ డివిజన్ గాంధీనగర్ లో కవ్వంపల్లి రవి ఆధ్వర్యంలో జరిగిన విశ్వరూప రథయాత్ర సన్నాహక సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఈర్ల కుమార్ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 18న హైదరాబాదులో జరిగే మాదిగల విశ్వరూప మహాసభను జయప్రదం చేయాలని కోరారు. హైదరాబాద్ సభను విజయవంతం చేయడానికి ఈనెల 8న వరంగల్ తూర్పు లో నిర్వహిస్తున్న విశ్వరూప సన్నాహక సదస్సుకు మహాజన నేత మందకష్ణ మాదిగ వస్తున్నందున మాదిగలు మాదిగ ఉప కులాలు భారీ సంఖ్యలో హాజర రవ్వాలని కోరారు. కార్యక్రమంలో ఎంఎస్పి, ఎమ్మార్పీఎస్ నాయకులు గంగా రపు మల్లన్న, అయిత క్రాంతి, జన్ను రాజు, కనకం రాజు, కవ్వంపల్లి జీవన్, రమ, కుమార్, పరమేష్, రోషన్ పాల్గొన్నారు.

వ్యాధుల నిర్మూలనపై శిక్షణ తరగతులు



నవతెలంగాణ-మట్టెవాడ

ప్రజల ఆహారపు అలవాట్లు, జీవన శైలిని, శారీరి క శ్రమతో కూడిన పని చేసే విధంగా ప్రోత్సహించడంతో పాటు అసంక్ర మిత వ్యాధుల స్క్రీనింగ్ శాతాన్ని పెంచాలని వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కాజీపేట వెంకటరమణ వైద్య సిబ్బందికి సూచించారు. జాతీయ అసంక్రమిత వ్యాధుల నిర్మూలన కార్యక్రమంపైన ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో ఆయన అధ్యక్షతన ఎన్‌పి-ఎన్‌సిడి శిక్షణ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వ హించారు. ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ గోపాలరావు మాట్లాడుతూ ప్రజల్లోనాన్ కమ్యూనికేబుల్ డిసీజెస్ పైన ప్ర జల్లో అవగాహన కల్పించాలని వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన జా గ్రత్తలపైన వ్యాధులువచ్చిన అనంతరం చికిత్స, అనంతరం తీసుకో వాల్సిన జాగ్రత్తల పైన ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఓఎన్సిడి, పిఓ ,ఎమ్సిఎచ్ డాక్టర్ పద్మశ్రీ, డిప్యూటీ డేమోస్, ఎన్‌సిడి స్టాఫ్‌నర్స్‌లు, ప్రకాష్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

ఉద్యోగికి పదవి విరమణ సహజం

నవతెలంగాణ-వరంగల్

ఉద్యోగికి పదవి విరమణ సహజం అని బల్దియా అదనపు కమిషనర్ అనిసుర్ రషీద్ అన్నారు.బల్దియా లో ముఖ్య ఆరిగ్యాధికారి వద్ద ఆఫీస్ సబార్డినెట్‌గా విధులు నిర్వహించిన సామరాతి ప్రమీల పదవి విరమణ సందర్భంగా జేపీసీ ఆధ్వర్యంలో సమావేశ మందిరంలో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి అదనపు కమిషనర్ ముఖ్య అతిథిగా హాజరై ఉద్యోగిని శాలువాతో సత్కరించి మేమెంటో ను అందజేశారు.అనంతరం జేపీసీ ప్రధాన కార్యదర్శి గోల్కొండ శ్రీను అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశం లలో అదనపు కమీషనర్ మాట్లాడారు. ఈ కార్యక్రమం లో సీఎంహెచ్‌ఓ డాక్టర్ రాజేష్, ఈ ఈ సంజయ్ కుమార్, గౌరీ శంకర్, ఏల్పుల ధర్మరాజు, బోట్ల బిక్షపతి పాల్గొన్నారు.

వర్ధన్నపేట నియోజకవర్గ కాంగ్రెస్‌లో ముసలం



- ఆశావాహుల్లో తీవ్ర అసంతృప్తి
- కాంగ్రెస్‌కు సహకరించని సీనియర్ నాయకులు
- నివురుగప్పిన నిప్పులా అంతర్గత పోరు
- ఆందోళనలో కార్యకర్తలు

నవతెలంగాణ-వరంగల్

వర్ధన్నపేట నియోజకవర్గంలో కాంగ్రెస్‌లో వర్గ పోరు రోజురోజుకు అగ్గిరాజుకుంటుంది. వర్ధన్నపేట నియోజకవర్గంలో ఎన్నో ఏళ్ల నుండి కాంగ్రెస్‌లో ఉంటూ వివిధ పదవులను పొంది పార్టీకి ఎంతో సేవ చేసిన వారు తమకే టికెట్ వస్తుందనే ఆశాభావంతో క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ అధిష్టానం మాత్రం వారిని పక్కకు పెట్టి, చివరకు వర్ధన్నపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా కె ఆర్.నాగరాజును ఖరారు చేయడం పట్ల కాంగ్రెస్ లో ఆశావాహులు అసంతృప్తికి గురయ్యారు. వారిలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి క్షేత్రస్థాయిలో సహకరించక పోవడం తోపాటు కాంగ్రెస్ ఆశావహులు కాంగ్రెస్ పార్టీపై గుర్రుగా ఉన్నట్లు పలువురు గుసగుసలాడుకుంటు న్నారు. అటు అధిష్టానాన్ని ధిక్కరించకుండా ఇటు క్షేత్రస్థాయిలో అనుకూలంగా ఉండకుండా, పార్టీ ఆదేశం మేరకే పని చేస్తామని చెప్పినప్పటికీ క్షేత్రస్థాయిలో కేఆర్ నాగరాజుకు చేయిచ్చే పరిస్థితి నెలకొందని చర్చ బహిరంగంగా సాగుతుంది. ఇదే విధంగా కాంగ్రెస్‌అసంతృప్తుల్లో అభ్యర్థి ఖరారు విషయంలో రాసుకున్న అగ్గిన చల్లార్చడానికి అధిష్టానం నుండి ఎవరు ప్రయత్నం చేయకుంటే వర్ధన్నపేటలో కాంగ్రెస్‌కు కష్టకాలమే ఉండే అవకాశాలు కనిపిస్తున్నట్లు తెలుస్తుంది. వర్ధన్నపేటలో ఎక్కువ ఓట్లు ఉన్న వర్గీయులకు ఇవ్వకుండా అతితక్కువ ఓటు బ్యాంకు కలిగిన ఓ వర్గానికి చెందిన కాంగ్రెస్ అభ్యర్థి పేరు ఖరారు చేయడం పట్ల చాలా మంది కాంగ్రెస్ నాయకులు మాత్రం సహకరించకపోవడంతో ఇతర పార్టీలకు కలిసొచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఏది ఏమైనప్పటికీ కాంగ్రెస్ అభ్యర్థి ఖరారు విషయంలో అధిష్టానం మరొకసారి ఆలోచించి నిర్ణయం తీసుకునేటేనే తప్ప వర్ధన్నపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ గెలవడం సులభతరం కాదేమో అని పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. చివరకు కాంగ్రెస్ అధిష్టానం కాంగ్రెస్ అభ్యర్థిఖరారు పట్ల మరొకసారి నిర్ణయం తీసుకుంటుందో లేదా అదేవిధంగా కొనగిస్తారో వేచి చూడాల్సిందే. ప్రజల్లో ప్రభుత్వంపై నెలకొన్న అసంతృప్తిని తమ పార్టీకి అనుకూలంగా మలుచుకునే అవకాశం ఉన్నప్పటికీ కాంగ్రెస్ నేతలు ఆ దిశగా ప్రయత్నాలు సాగిస్తేనే అధికారానికి అడుగుదూరంలో నిలవకుండా కాంగ్రెస్ జెండాను ఎగురవేస్తారని ప్రజల్లో జోరుగా చర్చలు సాగుతున్నాయి.

ఎన్నికల నిర్వహణలో పోలింగ్ అధికారుల పాత్ర కీలకం

నవతెలంగాణ-వరంగల్



ఎన్నికలనిర్వహణలోపోలింగ్ అధికారుల పాత్ర కీలకమని వరంగల్ తూర్పు నియోజక వర్గ రిటర్నింగ్ అధికారి షేక్ రిజ్వాన్‌బాషా అన్నారు. మంగళవారం ఎల్‌బికళాశాలలో ప్రిసైడింగ్ (పిఓ), అసి స్టెంట్ ప్రిసైడింగ్ (ఏపిఓ)అధికారులకు ఏర్పాటు చేసిన ఎన్నికల శిక్షణ శిబిరాన్ని సంద ర్శించి శిక్షణ విధానాన్ని పరిశీలించి సమర్థవంతంగా నిర్వహించ డానికి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సిబ్బందికి ఎలాం టి సందేహాలు ఉన్న నివృత్తి చేసుకోవాలని చెప్పారు. నిర్లక్ష్యం వహించే వారిపై కఠిన చర్యలు తీసు కుంటామన్నారు.ఎన్నికల శిక్షణ లో భాగం గా తొలి విడత ట్రైనింగ్ ను అందజేయడం జరుగుతుం దని,ఎన్నిక నిర్వహణ విధానంలో భాగం గా బ్యాలెట్, కంట్రోలింగ్ యూనిట్, వీవీ ప్యాట్ ల అమరిక తదితర అంశాల గురించి అధికారులు సంపూర్ణ అవగాహన ఏర్పరచుకోవాలని, బాధ్యత యుతం గా, సమర్థవంతంగా విధులు నిర్వహించాలని, శిక్షణను ఛాలెంజ్ గా స్వీకరించాలని అన్నారు. 2వ, 3వ దఫాల్లో శిక్షణ అందజేస్తామని, పిఓ లకు సెక్టార్ ఆఫీసర్స్ పూర్తి సహకారం అందజేస్తారని, విధినిర్వహణలో ఉన్న అధికారులకు పోస్టల్ బ్యాలెట్ అందజేస్తామని ఈ సందర్భంగా ఆర్ఓ తెలిపారు. శిక్షణలో భాగంగా తొలి రోజు 330 మంది పీఓలు, ఏపీఓలు శిక్షణ పొందినట్లు అధికారులు వెల్లడిస్తు మరో 2 రోజులు శిక్షణ కొనగనున్నట్లు తెలిపారు.ఈ శిక్షణ కార్యక్రమంలో అదనపు కమిషనర్ అనిసుర్ రషీద్, ఆర్‌డీఓ వాసు చంద్ర, తహశీల్దార్ నాగేశ్వర్ రావు, ఈఈ సంజయ్ కుమార్, మాస్టర్ ట్రైనీ సందీప్ కుమార్, డీఎస్ఓ వేణుగోపాల్, సూపరింటెంట్ హబీబ్, ఎన్ని కల డి.టి.మధుసూదన్,తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా తరలిస్తున్న గంజాయి పట్టివేత

- 14.5 కిలో గంజాయి స్వాధీనం - ఒకరిపై కేసు నమోదు



నవతెలంగాణ-కాజీపేట

అక్రమంగా గంజాయి తరలిస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకొని 14.5 కిలోల గంజాయిని స్వాధీనపరచుకొని నిందితుడుపై కేసు నమోదు చేయడం జరిగిందని కాజీపేట ఎక్సైజ్ సీఐ చంద్రమోహన్ తెలిపారు. ఆయన తెలిపిన పూర్తి వివరాలు మేరకు వరంగల్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ అంజన్ రావు, ఎక్సైజ్ సూపర్డెంట్ చంద్రశేఖర్ ఆదేశాల మేరకు సోమవారం రాత్రి కాజీపేట రైల్వే స్టేషన్ లోని మూడోనెంబర్ ప్లాట్ఫారంపై సిబ్బంది తనిఖీలు నిర్వహిస్తుండగా ఒక వ్యక్తి అనుమానంగా కనిపించడంతో అతనిని అదుపులోకి తీసుకొని తనిఖీ చేయగా 14.5 ఎండుగంజాయి లభించినట్లు తెలిపారు, సుమారు గంజాయి విలువ 4 లక్షల ఉంటుందన్నారు. ఎన్నికల కోడ్‌ను దృష్టిలో ఉంచుకొని గత 20 రోజుల నుండి ఇంటలిజెన్స్ ఆధారంతో పెద్దఎత్తున దాడులు నిర్వహిస్తున్న సందర్భంగా పక్కాగా అందిన సమాచారం మేరకు కాజీపేట రైల్వేస్టేషన్లో రాత్రి సోదాలు నిర్వహించినట్టు తెలిపారు. నిందితుడు ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన రాదే శ్యామ్ గత కొంతకాలంగా విజయవాడ నుండి గంజాయి కొనుగోలు చేసి అతనికి సంబంధించినటువంటి వ్యక్తులకు గంజాయిని రైళ్లలో ప్రయాణించి డెలివరీ చేస్తాడని, సులువుగా డబ్బులు సంపాదించాలని ఉద్దేశంతో విజయవాడ నుండి గంజాయి తీసుకొని బయలుదేరి రాత్రి కాజీపేటలో దిగి తిరిగి ఖరగ్పూర్ ఎక్స్ప్రెస్ లో ఖరగ్పూర్ చేరుకోవడానికి కాజీపేట రైల్వే స్టేషన్ లో ఆగి ఉండగా ఎక్సైజ్ పోలీసులకు పట్టు పడినట్లు తెలిపారు. నిందితుడిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందన్నారు. ఎవరైనా గంజాయిని అమ్మిన, రవాణా చేసిన, సుంకం చెల్లించి ఇతర రాష్ట్రాలకు చెందిన మద్యాన్ని తీసుకురావడం, మద్యాన్ని పెద్దఎత్తునడబ్బు చేయడం లాంటి చేస్తే కఠిన చర్యలు తప్పవన్నారు.మద్యం దుకాణదారులు ఎక్సైజ్ ఆక్ట్ ప్రకారం నడుచుకోవాలని, ఎక్సైజ్ నిబంధనలు ఉల్లంఘించరాదని సూచిం చారు. గడచిన మూడురోజుల వ్యవధిలో సుమారు రూ.20 లక్షల విలువ చేసే ఎండుగంజాయి, నల్ల బెల్లం పట్టికను మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు సిఐ తెలిపారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ ఎస్సైలు తిరుపతి, సౌమ్య, హెడ్ కానిస్టేబుల్ ఖలీ ల్, కోటిలింగం, వీరమల్లు, రషీద్, లాలయ్య, వెంకటరమణ, రవీందర్ పాల్గొన్నారు.

ఆశీర్వదించి..అభివృద్ధికి బాసటగా నిలవండి

- వ్యాపారుల ఆత్మీ సమ్మేళనంలో ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి



నవతెలంగాణ-నర్సంపేట

ఎన్నికల్లో ఆశీర్వదించి అభివృద్ధికి బాసటగా నిలువాలని ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి పెద్ది సుదర్శన్ రెడ్డి కోరారు. మంగళవారం పట్టణంలోని ఎంఏఆర్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన వ్యాపార, వాణిజ్య వర్గాల ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఐదేండ్లలో నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లినన్నారు. సాగు నీటి ప్రాజెక్టులను నిర్మించి వ్యవసాయ రంగాన్ని అగ్రగామీగా నిలిపమన్నారు. అధిక దిగుబడులు రైతుల ముంగిటకు వచ్చాయని తద్వారా వ్యాపార రంగం పురోభివృద్ధి దిశలో సాగుతుందన్నారు. రైతులు దిగుబడులు నిల్వ చేసుకొని సరైన ధర వాచ్చాకే అమ్ముకొనేందుకు గోదాములు నిర్మించామన్నారు. జిల్లా ఆసుప్రతి నిర్మిస్తున్నామని మెడికల్ కాలేజీని మంజూరు చేసి వైద్య రంగం ప్రజల ముందుకు తీసుకొచ్చామని తెలిపారు. కరోనా వంటి కష్టకాలంలో ప్రజల వెంటే ఉంటూ సేవలందించామని గుర్తు చేశారు. తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వం రాకముందు వచ్చాక గ్రామాలు ఎలా ఉన్నాయో పరిశీలించాలన్నారు.పట్టణంలో మౌళిక సౌకర్యాలు కల్పించడానికి కోట్ల నిధులను తీసుకొచ్చానని తెలిపారు. ఈ మేరకు వివిధ రకాల పనులు పురోభివృద్ధి దిశలో సాగుతున్నాయన్నారు. సీఎం కేసీఆర్ ఆశీస్సులతో మరో సారి ఎన్నికల్లో పోటి చేస్తున్నానని మరోసారి ఆశీర్వదించి గెలిపించినట్లయితే మిగిలిపోయిన పనులన్నీ పూర్తి చేసి నర్సంపేటను ఆదర్శవంతంగా తీర్చిదిద్ది అంకితం చేస్తానని హామీనిచ్చారు. బీఆర్ఎస్ ఎన్నికల ఇన్‌చార్జి వీ.ప్రకాష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్‌తో పెద్ది సుదర్శన్ రెడ్డి అత్యంత సన్నిహితులని అనేక యేండ్ల ఉద్యమ నేపధ్యమే నర్సంపేటకు వందల కోట్ల నిధులు మంజూరైయ్యాయన్నారు. ప్రతిపక్షాల ఆర్భాటాలకు తలొగ్గకుండా అన్ని వర్గాల ప్రజలు ఏకమై అత్యధిక మేజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వర్తక వాణిజ్య బాధ్యుతుల దాసరి నర్సింహారెడ్డి, ఇర్కు కోటేశ్వరావు, సింగిరికొండ మాధవ శంకర్, దేవునూరి అంజయ్య, శ్రీనివాస్, రాజు, బూర అశోక్ , వజనపెల్లి లక్ష్మయ్య తదితర వ్యాపారలు పాల్గొన్నారు.

తూర్పులో కొండను ఢీకొట్టే దెవరు..!

- ప్రచారాన్ని ముమ్మరం చేసిన ప్రధాన పార్టీలు
- ఓటర్లను ప్రసన్నం చేసుకునే ప్రయత్నం
- గెలుపుపై ఎవరి ధీమా వారిదే ...!

నవతెలంగాణ-వరంగల్

వరంగల్ తూర్పు నియోజకవర్గంలో శాసనసభ ఎన్నికల ప్రచారం హోరాహోరీగా కొనసాగుతున్న తరుణంలో తూర్పు నియోజకవర్గంలో ప్రధాన పార్టీల మధ్య ఈసారి పోటీ తీవ్రంగా ఉంటుందని పలువురు అనుకుంటున్నారు. బీఆర్ఎస్ అభ్యర్థిగా నన్నపనేని నరేందర్ ఇప్పటికే తమ ప్రచారాన్ని కొనసాగిస్తూ ఉండడం, బీజేపీ తరపున ఎర్రబెల్లి ప్రదీప్‌రావు రంగంలో ఉండడం, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా కొండా సురేఖ బరిలోకి రావడం ప్రత్యర్థులందరికి గతంలో నుంచి తూర్పు నియోజక వర్గంలో బలమైన క్యాడర్ ఉన్నప్పటికీ ఎవరికి వారే తూర్పు స్థానాన్ని కైవసం చేసుకోవాలని ధీమా వారే వ్యక్తపరుస్తున్నారు. గతం నుండి కూడా కొండ సురేఖ పలుమార్లు తాను తూర్పు నుండి బరిలోకి దిగుతానని అనేక మార్లు చెప్పి గట్టి పోటీకి ఇవ్వడానికి తూర్పులో కాంగ్రెస్ శ్రేణులు కలుస్తు వివిధ పార్టీలకు చెందిన రాజకీయ ప్రథమ ద్వితీయ, శ్రేణి నాయకులను, కార్యకర్తలను కలుస్తూ ప్రచారం ముమ్మరంగా చేస్తున్నట్లు సమాచారం. ప్రధానంగా కొండా సురేఖ గెలుపు కోసం కొండ మురళి గతం నుండి అన్ని తానే ముందు ఉండి, మాజీ మంత్రి కొండ సురేఖ ను ముందుకు నడిపిస్తుండటం విశేషం. ఈసారి కూడా తూర్పులో తమ సత్తా చాటుకునేందుకు పలుమా ర్లు తూర్పులో పోటీ చేసి కాంగ్రెస్ జెండాను ఎగరే యడం ఖాయమని తూర్పులో పలుమార్లు తెలిపిన విషయం విధితమే. ఈ క్రమంలో భారత రాష్ట్ర సమితి అభ్యర్థి నన్నపనేని నరేందర్ గెలపు విషయంలో కొండ వర్గీలను ఢీకొట్టాలంటే మరింత శ్రమ పడవలసి ఉంటదేమో అని పలువురు భావిస్తున్నారు. ఇదే సందర్భంలో బీజేపీ అభ్యర్థిగా ఎర్రబెల్లి ప్రదీప్ రావు గతం నుండి కూడా తనదైన శైలిలో ఓటరు ఆకర్షించే కార్యాచరణ ఉన్నప్పటికీ తూర్పు నియోజకవర్గం ప్రజలకు సుపరిచితుడు ప్రదీప్ రావు కూడా ప్రత్యర్థులకు దీటుగా ఎన్నికల బరిలో గట్టి పోటీ ఇస్తారనే వాదనలు లేకపోలేదు. కానీ సీనియర్ నాయకులకు పార్టీలో తూర్పులో బిజెపి నుంచి టికెట్ ఇవ్వకపోవడం వల్ల వారు బిజెపి లో క్షేత్రస్థాయిలో వెళ్లకపోవడంతో పాటు ఎర్రబెల్లి ప్రదిప్ రావుకు సుముకుత చూపెట్టడం లేదని చర్చ తూర్పులో సాగుతుంది.ఇదే గనుక జరిగినట్లయితే ఓట్లు చీలితే ఏ పార్టీకి లాభం చేకూరుతుందో వేచి చూడాల్సిందే.ఇది ఇలా ఉంటే బీఆర్ ఎస్ అభ్యర్థి అనేక సందర్భాలలో ఓటర్లను కలిసే సందర్భంలో లేనిపోని విమర్శలు ఎదుర్కోవడం వేరే పార్టీ వాళ్లకు ఈ విషయం అనుకూలంగా మారుతుందా లేక బీఆర్ఎస్ పార్టీకి కలిసొచ్చేనా అనే సంశయం కలుగకపోలేదు. ఇటీవల బీజేపీ కొంతమంది అసంతప్తులను,కాంగ్రెస్, బీ అర్ ఎస్ పార్టీ లు తమ వైపు మరలచుకునే ప్రయత్నం చేసినట్లు తెలుస్తుంది. అదేవిధంగా బీజేపీ అభ్యర్థి ఎర్రబెల్లి ప్రదీప్ రావు కూడా వివిధ పార్టీల అసం తప్త లను చేర్చుకునే ప్రయత్నాలు కొంత మేరకు జరిగిన సంఘటనలు లేకపోలేదు. ఏది ఏమైనా కొండ వర్గీలు మాత్రం తూర్పులో తమ జెండాను ఎగురవే యాలని బలమైన ఆకాంక్ష ఉన్నప్పటికీ ఓట్లు చీలకుంటే కాంగ్రెస్ కు కొంత కలిసి వచ్చే అవకాశాలు న్నాయో మోనని, కొంతమంది చీలితే, బీఆర్ ఎస్, బీజెపిలకు అనుకూల పవనాలు వీచేనా లేక ప్రతికూల గాలులు వీసెన అనీ పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనా తూర్పులో ప్రధాన పార్టీ అభ్యర్థులు గట్టి పోటీ ఇచ్చే సామర్థ్యం ఉన్న నాయకులే, ఇదే గనుక జరిగితే ఓటర్లు ఎవరి వైపు మొగ్గు చూపుతారో అని, ఓటరు నాడీ ఎట్లా ఉంటదో తెలుసుకొని క్రమంలో ప్రధాన పార్టీల అభ్యర్థులు ఓటర్లను ఆశ్రయిస్తున్నారు.

బీఆర్ఎస్‌కు ఎంపీపీ భారీ షాక్

నవతెలంగాణ-చెన్నారావుపేట

మండల కేంద్రంలో అసమ్మతి తరస్థాయికి చేరింది నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డికి షాక్ ఇస్తూ కొందరు ప్రజా ప్రతినిధులు, యువకులు కాంగ్రెస్ పార్టీలోకి చేరారు.

కాంగ్రెస్‌లోకి ఎంపీపీ, నాయకులు ....

ఎన్నికలు దగ్గర పడుతున్న వేల నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి కీ బిగ్ షాక్ తగిలింది, అసంతప్తితో రగిలిపోతున్న బీఆర్ఎస్ ఎంపీపీ బాదావత్ విజేందర్, మండల నాయకుడు తోగరు చెన్నారెడ్డి పలువురు ప్రజా ప్రతినిధులు, మండల నాయకులు యువకులు బీఆర్ఎస్ పార్టీకి గుడ్ బై చెప్పి దొంతి మాధవరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ఈ క్రమంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 50 మంది యువకులు, ముఖ్య కార్యకర్తలు ఆ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో ఉత్సాహంగా చేరడంతో బీఆర్ఎస్ పార్టీకి షాక్ తగిలింది.

చాప కింద నీరులా అసమ్మతి ....

మండలంలో బీఆర్ఎస్ లో అసమత్తులు రగిలిపోతున్నట్లుగా తెలుస్తుంది, ఈ పరిణామం తర్వాత రెండు మూడు రోజుల్లోనే మరికొంతమంది ప్రజాప్రతినిధులు పార్టీని వీడెందుకు సిద్ధమవుతున్నట్లు చర్చ జరుగుతుంది, ముఖ్యంగా పలువురు ప్రజాప్రతినిధులు బహటంగానే ప్రకటనలు చేస్తుండడంతో పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతుంది, దీంతో అసంతప్తితో రగిలిపోతున్న కొంతమంది ప్రజా ప్రతినిధులు దొంతిని సాంప్రదిస్తున్నట్లు సమాచారం, దీనికి తోడు కాంగ్రెస్ వేవ్ కూడా కనిపిస్తుండడంతో బీఆర్ఎస్ ను వీడి కాంగ్రెస్ కండువా కప్పుకునేందుకు సిద్ధమవుతున్నారు.



ఇందిరమ్మ రాజ్యస్థాపనే కాంగ్రెస్ లక్ష్యం : జక్కి

నవతెలంగాణ-వర్ధన్నపేట



పేదల బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం అహర్నిశలు కృషిచేసిన మాజీ ప్రధాని ఇందిరాగాంధీ రాజ్యాన్ని పునర్ స్థాపించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని వర్ధన్నపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జక్కి శ్రీకాంత్ అన్నారు. వర్ధన్నపేట పట్టణ కేంద్రంలో వర్ధన్నపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిదురాల కుమారస్వామి ఆధ్వర్యంలో భారత మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ వర్ధంతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జక్కి శ్రీకాంత్ హాజరై ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించడం జరిగింది. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వర్ధన్నపేట మండల,పట్టణ అధ్యక్షులు మాట్లాడుతూ ఇందిరాగాంధీ ఆశయాలతో కొనసాగించే దిశగా తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ముందుకు వస్తుందని ఇందిరమ్మ రాజ్యంలో నిరుపేదలకు భూములు ఇంటి స్థలాలు ఇండ్లు నిర్మించిన ఘనత ఇందిరా గాంధీది అన్నారు. గరీబి అటాహు అనే నినాదంతో దేశంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చి దళితుల అభివృద్ధికి కృషి చేసిన మహానీయురాలు ఇందిరా గాంధీ అని కొనియాడారు. తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యాన్ని పునరుస్తాపించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ కార్యకలాపాలు కొనసాగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు నరకుడు వెంకటయ్య కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహమ్మద్ అప్సర్, వర్ధన్నపేట మున్సిపల్ కౌన్సిలర్ సమ్మెట సుధీర్ గౌడ్, వర్ధన్నపేట మండల కిసాన్ సెల్లు అధ్యక్షులు గుజ్జ రవీందర్ రెడ్డి, వర్ధన్నపేట ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మల్లెపాక సమ్మయ్య, వర్ధన్నపేట పట్టణ సీనియర్ నాయకులు సమ్మెట రాంబాబు, బచ్చు గంగాధర్, సిలువేరు శ్రీధర్, ఆరెల్లి ప్రభాకర్,ఎర్ర ప్రేమ్ రాజ్ చందు మల్లయ్య, ఎర్రగుళ్ల జగన్, మహమ్మద్ మంజూర్, షబ్బీర్, యూత్ నాయకులు ఎర్ర శ్రీకాంత్, ఉప్పునూతల యాకయ్య, వరుసు శ్రీను, శివరాత్రి ఎల్లా స్వామి, బొంత రంగనాథ్, బొంత స్వామి, బొంత వెంకన్న, చందు రవి, తదితరులు పాల్గొన్నారు.

అక్రమ మొరం దందాలో టిప్పర్, జేసీబీ సీజ్



నవతెలంగాణ-వేలేరు

మండలంలోని మల్లికుదుర్ల గ్రామ శివారు గట్టుమల్లన్న గుట్ట సమీపంలో అక్రమంగా మొరం తరలిస్తున్న ఒక టిప్పర్, జెసిబి నీ పట్టుకొని సీజ్ చేయడం జరిగిందని ఎస్సై డి.హరిత తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై వివరాలు తెలుపుతూ సోమవారం రాత్రి అక్రమంగా మొరం తరలిస్తున్న ఒక టిప్పర్, జెసిబిని గుర్తించి వాటి డ్రైవర్లు కురుసపల్లి సుమన్, రాయిగూడెంకు చెందిన డ్రైవర్ మరుపాక శేఖర్, కిస్టాజీగూడెంకు చెందిన కోతుల యాకయ్యలపై కేసు నమోదు చేసి వాహనాలను స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు.

గండిని పరిశీలించిన అధికారులు



నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని జోగంపల్లి శివారు మధ్యతరహా చలివాగు ప్రాజెక్టు ప్రధాన కాలువకు గండిపడగా కొప్పుల సర్పంచ్ గోలి మాధురిమహేందర్ రెడ్డి, ఎంపిటిసి మేకల శ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షుడు సామల మధుసూదన్ సోమవారం రాత్రి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఈ విషయాన్ని ఎమ్మెల్యే గండ్రకు విన్నవించారు. దీంతో స్పందించిన ఎమ్మెల్యే దేవాదుల ఈఈ వెంకటేశ్వర్లుకు ఫోన్‌లో సంప్రదించి వెంటనే మరమ్మతు పనులు చేయాలని ఆదేశించారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు మంగళవారం ఈఈ వెంకటేశ్వర్లు, డిఈ గిరి, ఏఈ అమత్ లు కాల్వకు పడిన గండి ప్రదేశాన్ని సందర్శించి పరిశీలించారు. బుధవారం నుండి మరమ్మతు పనులు చేస్తామని సర్పంచ్, ఎంపిటిసిలకు తెలియజేశారు. మరమ్మత్తు కోసం జెసిబి, ట్రాక్టర్లు మాట్లాడాలని ప్రజాప్రతినిధులకు సూచించారు.

గౌడ కులస్తుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డి

నవతెలంగాణ-కమలాపూర్

మర్రిపల్లి గూడెం చెందిన వివిధ పార్టీలకు సంబంధించిన సుమారు 400 వందల మంది గౌడ కులస్తులు బీఆర్ఎస్ పార్టీలోకి ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. మంగళవారం మండల కేంద్రంలోని మర్రిపల్లి గూడెం గ్రామంలోని వివిధ పార్టీలకు చెందిన సుమారు 400 మంది బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ గత తొమ్మిది సంవత్సరాలుగా బీఆర్ఎస్ ప్రభుత్వం పేద ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అందిస్తూ పేద ప్రజలకు శ్రీరామరక్షగా ఉందని అన్నారు. గౌడన్నల కోసం బీమా పథకంతో పాటు ద్విచక్ర వాహనాలు కూడా అందించింది బిఆర్ఎస్ ప్రభుత్వమేనన్నారు. వైన్స్ టెండర్ లో కూడా గౌడ్లకు ప్రత్యేక కేటాయింపు చేసి వారి ఆర్థిక అభివద్ధికి కేసీఆర్ కారణమయ్యాడున్నారు.



రానున్న కాలంలో బిఆర్ఎస్ అధినేత కేసిఆర్ తో మాట్లాడి ప్రత్యేక పథకాలు ఏర్పాటు చేసేలా కషి చేస్తానన్నారు. బిఆర్ఎస్ కొత్త మేనిఫెస్టో అన్ని వర్గాల కోసం ఆలోచించి రూపొందించామని, దాంతోపాటు హుజురాబాద్ నియోజకవర్గం అభివద్ధి కోసం తన సొంత మేనిఫెస్టో కూడా తయారు చేశానని అన్నారు. తనకు ఒక్క అవకాశం ఇస్తే హుజురాబాద్ నియోజకవర్గం మార్చి చూపిస్తానని అన్నారు. కొత్త మేనిఫెస్టోలో మహిళలకు పెద్దపీట వేస్తూ సౌభాగ్య లక్ష్మి పేరిట ప్రతి మహిళకు 3000 అందిస్తామన్నారు. దీంతోపాటు ఆరోగ్యశ్రీ పథకాన్ని ఐదు లక్షల నుంచి 15 లక్షలకు పెంచుతామని, ప్రతి ఇంటికి ఉచితంగా ఐదు లక్షల బీమా పథకాన్ని కూడా ప్రవేశపెట్టమన్నారు. ప్రజలంతా అండగా ఉండి మరోసారి బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు పులి నాగరాజు, సర్పంచ్ కిరణ్మయి విజయ్, మాజీ సర్పంచులు రమేష్, ఏకే, గ్రామ శాఖ అధ్యక్షుడు తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

మండల సభలో గలాట... ఇరకాటంలో అధికారులు

మూడు సంవత్సరాలు గడిచిన ఎందుకు బిల్లులు ఇవ్వడం లేదు

అధికారులను నిలదీసిన ఆత్మకూర్ సర్పంచ్, పాక్స్ చైర్మన్

సమాధానం చెప్పలేక నీళ్లు మింగిన అధికారులు



నవతెలంగాణ-ఆత్మకూర్

రోడ్డు వెడల్పులో గృహాలు గోల్పోయిన లబ్దిదారులకు డబుల్ బెడ్రూమ్ పథకంలో రూ.5 లక్షలు ఇస్తామని రూ.2 లక్షలు మాత్రమే ఇచ్చారని ఆత్మకూరు సర్పంచ్ పర్వతగిరి రాజు అధికారులను నిలదీశారు. మంగళవారం ఆత్మకూరు మండల కేంద్రంలో ఎంపీపీ మార్క సుమలతరజినీకర్‌గౌడ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశంలో రాష్ట్ర ఉత్తమ అవార్డు గ్రహీత ఆత్మకూర్ సర్పంచ్ పర్వతగిరి రాజు రోడ్డు వెడల్పులో గృహాలు కోల్పోయిన లబ్దిదారులందరికీ డబుల్ బెడ్‌రూమ్ పథకంలో ఐదు లక్షలు ఇప్పిస్తానని తాజా మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి హామీ ఇవ్వడంతో గ్రామస్తులు గృహాలను తొలగించుకున్నారు. కొత్తగా పునర్నిర్మాణం చేసుకొని మూడు సంవత్సరాలు గడుస్తున్నా కూడా మిగతా మూడు లక్షలు ఎం దుకు ఇవ్వలేదని అధికారులను నిలదీశారు. సమాధానం చెప్ప లేక అధికారులు నీళ్ల మింగారు.

దళిత బంధు ఇస్తామని రెండు సంవత్సరాల నుంచి కాలయాపన చేయడం తప్ప ఎందుకు ఇవ్వలేదని సర్పంచ్ పర్వతగిరి రాజు ప్రశ్నించారు. గృహాలు నిర్మించుకునే వారందరికీ గృహలక్ష్మి పథకంలో బేస్‌మెంట్ కాగానే వెంటనే రూ.1లక్ష ఇస్తామని హామీలిచ్చి నిర్మించుకున్న వారికి ఎందుకు ఇవ్వటం లేదని అధికారులు నిలదీశారు. అది మా ఏజెండాలో లేదని ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి దాటవేసే ప్రయత్నం చేయగా ప్రజాప్రతినిధులు నిలదీశారు. ఎందుకు ప్రొసిడింగ్ పత్రాలు ఇచ్చారని లబ్దిదారుల మోసం చేస్తారా అని ప్రశ్నించారు. ఆత్మకూరు వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ ఏరుకొండ రవీందర్‌గౌడ్ వెంటనే డబుల్ బెడ్‌రూమ్ లబ్దిదారులకు బిల్లులు చెల్లించాలని పోడియం వద్ద బైఠాయించి నిరసన తెలియజేశారు. జిల్లా కలెక్టర్ దష్టికి తీసుకెళ్ళి లబ్దిదారులకు న్యాయం జరిగే విధంగా చేస్తామని ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి హామీ ఇవ్వడంతో విరమించారు. ఇంతవ రకు అన్ని గ్రామాలలో మిషన్ భగీరథ నీళ్ల అందడం లేదని ఎంపీపీ మార్క సుమలత రజనీకర్ గౌడ్ ఆర్డబ్ల్యూఎస్ అధికారులను ప్రశ్నించారు. మా గ్రామాలకు కూడా రావడం లేదని కటాక్షపురం సర్పంచ్ మచ్చిక యాదగిరి గౌడ్, తిరుమలగిరి సర్పంచ్ రంపిస మనోహర్ ఆర్డబ్ల్యూఎస్ ఏఈ సతీష్ బాబును నిలదీశారు. అధికారుల నిర్లక్ష్యం మూలంగానే ప్రజలకు ప్రభుత్వపథకాలు గాని సేవలుగాని అందక ఇబ్బందులు పడుతున్నారని ప్రజాప్రతినిధులు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటివరకు రైతులునష్టపోయిన పంటలకు పరిహారం అందించలేదని ఇంకాఎప్పుడు ఇస్తారు అని అధికారులను ప్రశ్నించారు. రెండు రోజుల్లోగా దళిత బంధు లబ్దిదారుల అకౌంట్లో డబ్బులు పడాలని అలాగే గహ లక్ష్మి, డబుల్ బెడ్ రూమ్ లబ్దిదారుల అకౌంట్ డబ్బులు పడకుంటే గ్రామాల్లోకి ఎట్లా వస్తారో చూస్తామని వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ ఏరుకొండ రవీందర్‌గౌడ్ హెచ్చరించారు. అధికారులకు ప్రజాప్రతినిధుల మధ్య వాగ్వివాదం నెలకొంది. అధికార పార్టీ ప్రజాప్రతినిధులు ప్రతిపక్ష పార్టీ ప్రజా ప్రతినిధులు పరస్పరం దూషించుకున్నారు. దీంతో మండల సభ గందరగోళం నెలకొంది.



ఈ సమావేశంలో ఎంపీపీ మార్కా సుమలత రజనీకర్‌గౌడ్ మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు పార్టీలకు అతీతంగా ప్రజలకు సేవ చేయాలని అధికార పార్టీకి తొత్తులుగా వ్యవహరించకూడదన్నారు. ఈ సమావేశంలో మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు అర్షం వరుణ్ గాంధీ, బీరం రజనీకర్ రెడ్డి, పోగుల ఇందిరా, సర్పంచులు మచ్చిక యాదగిరి గౌడ్, రంపిస్తా మనోహర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ స్పందన, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ సతీష్ బాబు, పశు వైద్యాధికారి డాక్టర్ ధర్మనాయక్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సర్దార్ వల్లబాయి పటేల్ జయంతి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ఎన్‌పీడీసీఎల్ విద్యుత్ భవన్లో మంగళవారం సర్దార్ వల్లబాయి పటేల్ జయంతిని జాతీయ ఐక్యతా దినోత్సవంగా జరుపుకుంటున్న సందర్భంగా సంస్థ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ అన్నమనేని గోపాల్ రావు, డైరెక్టర్లు బి.వెంకటేశ్వర్‌రావు, పి.గణపతి, మోహన్‌రెడ్డి, వి.తిరుపతిరెడ్డిలు విచ్చేసి సంస్థ ఉద్యోగుల చేత ప్రతిజ్ఞను చేయించారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ దార్శనికత, చర్యల వల్ల లభ్యమైన నా దేశ ఏకీకరణ స్ఫూరితో నేను ఈ ప్రతిజ్ఞ చేస్తున్నాను. అంతేగాక నా దేశ అంతర్గత భద్రత ను పటిష్టపరచడానికి స్వీయ తోడ్పాటునందిస్తానని సత్యనిష్టతో తీర్మానం చేస్తున్నాను. మనసా, వాచా, కర్మణ వీటిని పాటించాలని సియండి కోరారు. ఈ కార్యక్రమం ఇంచార్జ్ చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ బి.జనార్ధన్, సీజీఎంలు సదర్‌లాల్, మధుసూదన్, మోహన్ రావు, రవీంద్రనాథ్, కె.ఎస్.గుట్ట, కిషన్, అశోక్‌లు, జాయింట్ సెక్రటరి కె.రమేష్, జీఎంలు, డీఈలు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటా

నవతెలంగాణ-కమలాపూర్

ప్రతి కార్యకర్తను కంటికి రెప్పల కాపాడుకుంటానని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ప్రణవ్ బాబు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో స్వర్గీయ ఇందిరాగాంధీ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హుజురాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఒడితల ప్రణవ్ బాబు హాజరై పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం ముఖ్య కార్యకర్తల సమావేశంలో ప్రణవ్ బాబు మాట్లాడుతూ ప్రతి కార్యకర్తను కంటికి రెప్పల కాపాడుకుంటానని తెలిపారు. ఎన్నికలకు 30రోజుల సమయం మాత్రమే ఉందని ఖచ్చితంగా 40 ఎండ్ల చరిత్రను తిరగరాస్తూ హుజూరబాద్ గడ్డ మీద కాంగ్రెస్ జెండా రెపరెపలాడిస్తామని అన్నారు. కార్యకర్తలు యుద్ధానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో పత్తి కష్ణా రెడ్డి, కాంగ్రెస్ పా ర్టీ మండల అధ్యక్షుడు చరణ్ పటేల్, బాలసాని రమేష్, తౌటం రవీందర్, పొ డేటి బిక్షపతి, కనకరత్నం, ఎన్ఎస్‌యుఐ నాయకులు హనుమాన్ ప్రసాద్, మ నేష్, కుమ్మరి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

పరకాల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం

నవతెలంగాణ-ఆత్మకూర్

పరకాల నియోజకవర్గ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని రాష్ట్ర ఉత్తమ సర్పంచ్ అవార్డు గ్రహీత పర్వతగిరి రాజు అన్నారు. మంగళవారం ఆత్మకూరు మండల కేంద్రం నుండి సర్పంచ్ పర్వతగిరి రాజు ఆధ్వర్యంలో 200 ద్విచక్ర వాహన భారీర్యాలీతో వెళ్లి కాంగ్రెస్ పార్టీ పరకాల ఎమ్మెల్యే అభ్యర్థి రేవూరి ప్రకాష్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాగప్పి గజమాలను వేసి శుభాకాంక్షలు తెలిపారు. పరకాల నియోజకవర్గంలో దాడులు దౌర్జన్యాలు, దోపిడీ, భూకబ్జాలు కొనసాగుతున్నాయని వాటన్నిటిని మీరు ఎమ్మెల్యేగా గెలవగానే నిరుపేదలకు పంచాలని సర్పంచ్ పర్వతగిరి రాజు రేవూరి ప్రకాష్ రెడ్డిని కోరారు.నిరుపేద ప్రజలకు ఎంతో అంకితభావంతో ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తూ వారికి సేవ చేసి వారి రుణం తీర్చుకుంటానని ప్రకాష్ రెడ్డి భరోసానిచ్చారు. పరకాల నియోజకవర్గంలో జరుగుతున్న దోపిడీ దౌర్జన్యాలు అన్ని నాకు తెలుసునని వాటిని అంతం చేయడమే నా పంతంగా పెట్టుకున్నానని అన్నారు. నాయకులు కార్యకర్తలు అందరూ కేరింతలతో జై కాంగ్రెస్ జై జై కాంగ్రెస్ రేవూరి ప్రకాష్ రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు.

ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు బయ్య కుమారస్వామి , పద్మశాలి సంఘం మండల అధ్యక్షులు వెల్దే వెంకటేశ్వర్లు, మత్స్యశాఖ చైర్మన్ బయ్య తిరుపతి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పరికరాల వాసు, వడ్డేపల్లి ప్రసాద్,జిల్లా నాయకులు జిన్న వెంకన్న, మత్స్యశాఖ డైరెక్టర్ కుక్కల రఘు, ఎస్సీ సెల్ నాయకులు కిరీటి, అయోధ్య, శ్యామ్, నరేష్,యూత్ నాయకులు రమేష్, శ్రీశైలం, ప్రజా ప్రతినిధులు, జిల్లా, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి జూడో పోటీలకు గుడిబడి విద్యార్థులు

నవతెలంగాణ-కాశిబుగ్గ

కాశిబుగ్గలోని గుడిబడి (నరేంద్ర నగర్ జిల్లా పరిషత్ పాఠశాలకు) చెందిన ఆరుగురు విద్యార్థులు రాష్ట్రస్థాయి జూడో పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ఇన్చార్జి హెచ్ఎం తాటికొండ కుమారస్వామి తెలిపారు. మంగళవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఇన్చార్జి హెచ్ఎం కుమారస్వామి మాట్లాడుతూ ఎస్‌జీఎఫ్ఐ వరంగల్ జిల్లాకమిటీ ఆధ్వర్యంలో నగరంలోని కెమిస్ట్రీభవన్‌లో జరిగిన జూడోపోటీల్లో తమ పాఠశాలకు చెందిన సిరి చందన, మనస్విని, స్వాతి, అక్షయ్, సందేశ్, హరి చరణ్ లు అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. ఈసందర్భంగా జూడో కోచ్ లింగమూర్తి, పీఈటి నారాయణ, విద్యార్థులను హెచ్ఎం అభినందించారు.

మెరుగైన వైద్య సదుపాయం అందించాలి

డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ సాంబశివరావు

నవతెలంగాణ-శాయంపేట

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పీహెచ్సీలలో ప్రతి మంగళవారం అందజేస్తున్న ఆరోగ్య మహిళా కార్యక్రమం ద్వారా మహిళలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ సాంబశివరావు వైద్య సిబ్బందికి సూచించారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం ఆయన ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. అటెండెన్స్ రిజిస్టర్, స్టాక్ రిజిస్టర్ లను పరిశీలించారు. ఆరోగ్య మహిళా కార్యక్రమంలో ముందుగా రిజిస్ట్రేషన్, తర్వాత ఎత్తు, బరువు కొలతలు తీశాక వైద్యులచే పరీక్షలు నిర్వహించి బిపి, షుగర్ పరీక్షలు నిర్వహించాలని ప్రతి ఒక్కటి క్రమ పద్ధతిలో చేయించాలని సూచించారు. 30 మంది నుండి సేకరించిన రక్త నమూనా శాంపిల్స్ను పరీక్షించారు. మహిళలకు ఆరోగ్య మహిళా కార్యక్రమంపై అవగాహన కల్పించేలా ఆశా వర్కర్లు కషి చేయాలని అన్నారు. ప్రతి మంగళవారం 50 మంది పరీక్షలు చేయించుకునేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో పిహెచ్సి వైద్యాధికారులు డాక్టర్ అనిత, డాక్టర్ సాయికష్ణ, వైద్య సిబ్బంది చలపతి, వెంకటేశ్వర వర్మ పాల్గొన్నారు.

ఆశీర్వదించి గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తా

- **ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ స్టేషన్‌ఘన్‌పూర్ అభ్యర్థి కడియం శ్రీహరి**



నవతెలంగాణ-ఐనవోలు

మండలం గర్మిల్లపల్లి గ్రామంనందు బీఆర్ఎస్ పార్టీ గ్రామ కార్యకర్తల విస్తతస్థాయి సమావేశం జరిగింది. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి ని గ్రామ ప్రజలు అపూర్వ రీతిలో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కడియం శ్రీహరి మాట్లాడుతూ మీరు నన్ను ఆశీర్వదించి గెలిపిస్తే నియోజకవర్గాన్ని మరింత అభివద్ధి చేసుకుందాం అన్నారు. గర్మిల్లపల్లి గ్రామాన్ని నియోజకవర్గంలోనే మొదటి స్థానంలో నిలబెడతానన్నారు. గతంలో చేసిన అభివద్ధి పనుల గురించి గుర్తు చేశారు. కేసీఆర్ నాయకత్వంలో ప్రత్యేక రాష్ట్రం సాధించిన తర్వాత సీఎంగా పదేళ్ల పరిపాలనలో దేశంలో ఏ రాష్ట్రంలో అమలు చేయని సంక్షేమ పథకాలు ఇక్కడ అమలు చేశారన్నారు. రైతుల సంక్షేమం కోసం రైతుబంధు, రైతు బీమా, 24 గంటల ఉచిత కరెంటు అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణే అన్నారు. నేను తప్పు చేయను ఎవరికీ తలవంపులు తీసుకురాను అన్నారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ ఘనపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, నియోజకవర్గ కో-ఆర్డినేటర్ గుజ్జరి రాజు, జడ్పీ వైస్ చైర్మన్ గజ్జల శ్రీరాములు, ఐనవోలు ఎంపీపీ మధుమతి రవీందర్‌రావు, పార్టీ శ్రేణులు, వివిధ నామినేటెడ్ పదవుల్లో ఉన్నవారు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

దళితుల అభ్యున్నతికి కృషి చేసిన ఇందిర

నవతెలంగాణ-శాయంపేట

మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం మండల శాఖ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని ఇందిరాగాంధీ 30 వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బడుగు బలహీన వర్గాల కోసం అనేక సంక్షేమ పథకాలు తీసుకువచ్చిన మహనీయురాలని కొనియాడారు. దళితుల అభ్యున్నతి కోసం పాటుపడిన ధీరశాలి అని, ప్రజల కోసం బ్యాంకులను జాతీయం చేసి వారి అభ్యున్నతి కోసం పాటుపడిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు చిందం రవి, తడక కుమారస్వామి, మారేపల్లి రాజేందర్, రాజు, రఫీ, మార్కండేయ, రాజయ్య, శంకర్ పాల్గొన్నారు.

బీసీలంతా ఒక్కటై రాజ్యాధికారాన్ని చేపడుతాం

నవతెలంగాణ-పరకాల

బీసీలంతా ఒకటై రాజ్యాధికారాన్ని చేపడతామని మాజీ ఎమ్మెల్యే, బిజెపి రాష్ట్ర నాయకులు మొలుగూరి బిక్షపతి అన్నారు. మంగళవారం పట్టణంలోని స్థానిక లలిత ఫంక్షన్ హాల్ లో ఓబిసి ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం బిజెపి పట్టణ అధ్యక్షులు మార్త బిక్షపతి అధ్యక్షతన జరగగ ముఖ్యఅతిథులుగా మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి, బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ కాళీ ప్రసాద్ లు పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్, టిఆర్ఎస్ పార్టీలు బీసీని ముఖ్యమంత్రి చేసే దమ్ముందా అని ప్రశ్నించారు. అదేవిధంగా గొర్లు ,బర్లు కాదు ముఖ్యమంత్రి సీటు బీసీలకు కేటాయించి సత్తా నిరూపించుకోవాలని సవాల్ విసిరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ కులం కాదు గుణం కావాలనడం సిగ్గుచేటని అన్నారు. పరకాల గడ్డ బీసీల అడ్డా అని వచ్చే ఎన్నికల్లో బీసీ నేతే పరకాల నియోజకవర్గం ఎమ్మెల్యేగా గెలవబోతున్నారని అన్నారు. పరకాలలో రెడ్డి నాయకులు ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసినా బడుగు బలహీన వర్గాల నేతే గెలవడం ఖాయమని అన్నారు. కాంగ్రెస్, టిఆర్ఎస్ పార్టీలు బడుగు బలహీన వర్గాలను 75 ఏళ్ల నుండి మోసం చేస్తూనే రాజ్యాధికారాన్ని చేపడుతున్నారని అన్నారు. ఇప్పటికైనా బడుగు బలహీన వర్గాల నేతలంతా ఒక్కటై బీసీ నేతను గెలిపించుకోవాల్సిన అవసరం మనకు రాజ్యాంగం కల్పించిన హక్కు అని అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగం రచించిన ప్రకారంగా బీసీలే 60 శాతం పైగా ఉన్న మనము మన రాష్ట్రంలో రాజ్యాధికారాన్ని చేపట్టకపోవడం దురదష్టకరం మరోటి లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

ఒండు శాతం ఉన్న వెలుమా వర్గం వారు రాజ్యాధికారాన్ని చేపడుతూ వారికి తొత్తులుగా మారడం మనకు సిగ్గుచేటు అని ఇకనుండి అయినా రెడ్లకు , వెలమలకు బంధీ కాకుండా గులంగిరి కాకుండా బీసీల సత్తా ఏంటో నిరూపించేలా బీసీ నేతనే రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో గెలిపించుకొని రాజ్యాధికారాన్ని చేపట్టాలని అన్నారు. కాంగ్రెస్, టిఆర్ఎస్ పార్టీలో రాబోయే ఎన్నికల్లో ఎన్ని డబ్బులు, మద్యం పంపిణీ చేసిన కమలం గుర్తుకే ఓటేసి భారతీయ జనతా పార్టీని గెలిపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఓబిసి రాష్ట్ర నాయకులు డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్, మంద ఐలయ్య, డాక్టర్ జగదీశ్వర్, సారంగపాణి ,భరత్, మేఘనాథ్, భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.



టీడీపీ నేతల సంబరాలు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో అరెస్ట్ అయి 52 రోజులపాటు జైలులో ఉన్న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ఏపీ హైకోర్టు మధ్యంతర బెయిలు రావడంతో టిడిపి నేతలు ఆనందం వ్యక్తం చేశారు.వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఇంచార్జి ఎండి.రహీమ్ ఆధ్వర్యంలో హనుమకొండ అంబేద్కర్ సెంటర్ లో టీడీపీ నేతలు మిఠాయిలు పంచి వారి ఆనందానికి పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఆర్ఎంపీల అధ్యక్షునిగా దేవేందర్ రెడ్డి

నవతెలంగాణ-ఎల్కతుర్తి

ఆర్ఎంపి పిఎంపి వెల్ఫేర్ అధ్యక్షుడిగా మండల కేంద్రం చెందిన డాక్టర్ దేవేందర్ రెడ్డిని ఆర్ఎంపీ డాక్టర్లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి తనను ఎంపిక చేసినందుకు కతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు. ఆర్ఎంపి పిఎంపీల సమస్యలపై తన శాయశక్తుల కషి చేస్తానని హామీ ఇచ్చారు.

కాలువ గండికి వెంటనే మరమ్మత్తు చేపట్టాలి

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని జోగంపల్లి శివారులోని చలివాగు ప్రాజెక్టు ఆయకట్టు ప్రధాన కాలువకు పడిన గండిని నీటిపారుదల శాఖ అధికారులు వెంటనే మరమ్మత్తు చేసి రైతులను ఆదుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం కాంగ్రెస్ మండల నాయకులతో కలిసి ఆయకట్టు కాల్వకు పడిన గండిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయకట్టు కాలువకు గండిపడి 10 రోజులు కావస్తున్నా ఇప్పటివరకు సంబంధిత నీటిపారుదల శాఖ అధికారులు పట్టించుకోకపోవడం, రైతు పక్షపాతి అని చెప్పుకునే స్థానిక ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి కనీసం అధికారులతో సమీక్ష చేయకపోవడం దురదష్టకరమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు తడుక కుమారస్వామి, ఏరుకొండ శంకర్, లక్ష్మినారాయణ, పల్లెబోయిన శ్రీనివాస్, ప్రభాకర్, అశోక్, గుండె ప్రవీణ్, మామిడిప్రవీణ్, సమ్మిరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

కేజీకేఎస్ మండల అధ్యక్షునిగా కుమారస్వామి

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని పెద్దకోడెపాక గ్రామానికి చెందిన కల్లుగీత కార్మికుడు తడుక కుమారస్వామిని కళ్ళు గీత కార్మిక సంఘం మండల అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల పరిధిలోని గ్రామాలలో ఉన్న 11 కళ్ళు గీత కార్మికుల సొసైటీల ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలోని గాంధీ చౌక్ వద్ద మండల కమిటీని ఎకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షునిగా పెరుమాండ్ల చేరాలు, ఉపాధ్యక్షుడిగా బండి రాములు, న్యాతి గోవర్దన్, ప్రధాన కార్యదర్శిగా అల్లం శ్రీధర్, సహాయ కార్యదర్శిగా గట్టు రమేష్, తాటికొండ శ్రీకాంత్, బొడిగ కొమురయ్య, కార్యనిర్వాహక కార్యదర్శిలుగా శ్రీనివాస్, రాజు, సలహాదారులుగా రాజేష్, బాలకిషన్, కోశాధికారులుగా బండి చేరాలు, రమేష్, తడుక సదానందంలతోపాటు సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

గడపగడపకు సంక్షేమ పథకాలను వివరించాలి

నవతెలంగాణ-సంగెం

ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం మండలంలోని కుంటపల్లి, తీగరాజపల్లి,ఎలుగుర్ స్టేషన్, బిక్కోజీ నాయక్ తండా గ్రామాల్లో యూత్ అధ్యక్షుల ఆధ్వర్యంలో బి ఆర్ ఎస్ యూత్ కమిటీ సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన మండల రైతుబంధు కన్వీనర్ కందగట్ల నరహరి మాట్లాడుతూ నవంబర్ 30న జరగనున్న సాధారణ ఎన్నికలలో పరకాలలో చల్లా ధర్మారెడ్డిని హ్యాట్రిక్‌ఎమ్మెల్యేగా లక్ష్య మెజారిటీతో గెలిపించాలని పిలుపు నిచ్చారు. గ్రామాల్లోని ప్రతీఓటరు దగ్గరకి వెళ్లి సీఎంకేసీఆర్ నాయకత్వంలో ప్రభుత్వం గత పదేళ్లలో చేపట్టిన అభివద్ధి,సంక్షేమ పథకా లను తెలపాలని సూచించారు. ఈ సమావేశాల్లో మండలయూత్ అధ్యక్షుడు పెండ్లి పురుషోత్తంరెడ్డి, జిల్లా జాగృతి నాయకులు జున్న రాజు యాదవ్, బొమ్మాల శంకర్, చిర్ర రాజుకుమార్, పోశాల ప్రవీణ్,చిర్రా రాజు, సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరికలు

నవతెలంగాణ-కాజీపేట

కాజీపేట పట్టణం 62వ డివిజన్ కి చెందిన పలు పార్టీలకు చెందిన నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరగా స్థానిక కార్పొరేటర్ జక్కుల రవీందర్‌యాదవ్ పార్టీ కండువా కప్పివారిని ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛందంగా యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరాలని, కాంగ్రెస్ పార్టీ తోనే అనేక రంగాల్లో అభివృద్ధి సాధ్యమన్నారు. కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో 62వ డివిజన్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇందిరాగాంధీ వర్ధంతి వేడుకలు

నవతెలంగాణ-నల్లబెల్లి

మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ వర్ధంతి వేడుకలను మంగళవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి ఎంతో ఘనంగా నిర్వహించి ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం ఇందిరాగాంధీ దేశానికి చేసిన సేవలను గురించి కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాల అశోక్, ఇస్తారు శేఖర్, మండల ఉపాధ్యక్షుడు పెంతల కొమరారెడ్డి, మాలోతు చరణ్ సింగ్, ఎస్టి మండల అధ్యక్షుడు బాసింగ్, బిసి మండల అధ్యక్షుడు కుసుంబ రఘుపతి, క్లస్టర్ ఇన్చార్జులు, జెట్టి రామ్మూర్తి, చిట్యాల ఉపేందర్ రెడ్డి, మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

47వ డివిజన్లో బీఆర్ఎస్ నాయకుల ప్రచారం

నవతెలంగాణ-కాజీపేట



వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 47 వ డివిజన్ నందు స్థానిక బీఆర్ఎస్ నాయకులు దెబ్బడ శ్రీనివాస్ ఆధ్వర్యంలో అభ్యర్థి దాస్యం వినయ భాస్కర్ గెలుపు కొరకు మంగళవారం ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహించగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక కార్పొరేటర్ సంకు నర్సింగరావు హాజరై మాట్లాడుతూ కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికి అందేలా ఎమ్మెల్యే వినయ్ భాస్కర్ కషి చేస్తున్నారని, బిఆర్ఎస్ 2023 మేనిఫెస్టో ప్రతి గడపగడపకు అందే విధంగా ఉన్నాయని, తెల్ల రేషన్ కార్డ్ ఉన్న కుటుంబానికి 5 లక్షల భీమా, దివ్యాంగుల పింఛన్,400 వంటగ్యాస్ లాంటి సంక్షేమ పథకాలు అద్భుతంగా ఉన్నాయని, ప్రజలు వారి అమూల్యమైన ఓటు దాస్యం వినయ్ భాస్కర్ కారు గుర్తుకు ఓటేసి అధిక మెజారిటీతో గెలిపించాలన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు దువ్వ కనకరాజు, ఇంచార్జ్ బోడ దశరథ్, బూత్ కమిటీ సభ్యులు ఎనగందుల మాలతి, కాలేశ్వరం రేణుక, నాయిని విజయ, రామగిరి రామచందర్, కాంపెల్లి లక్ష్మణ్, కొంకటి శరత్, గాజుల విజయ్, గబ్బెట కరుణ్, కొండేటి రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

తూర్పులో బీఎస్పీ జెండా ఎగరడం ఖాయం



నవతెలంగాణ-వరంగల్

వరంగల్ తూర్పు నియోజకవర్గంలో బీఎస్పీ జెండా ఎగరడం ఖాయమని బిఎస్పి అభ్యర్థి పుష్పత లయ అన్నారు. వరంగల్ మహా నగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయం ఆవరణములో పత్రిక విలేక రుల సమక్షంలో మంగళవారం సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా పుష్పతలయ మాట్లాడుతూ బీఎస్పీ నుండి వరంగల్ తూర్పు టికెట్ రావడం ముందుగా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గల్లీ నుండి ఢిల్లీ దాకా ఉన్న నాయకులు వరంగల్ తూర్పు నియోజ కవర్గం లోకి వచ్చి బీఎస్పీ పార్టీ విజయకేతనం ఎగురవేయడానికి ప్రతి ఒక్కరూ సహకరిస్తారని అన్నారు. ట్రాన్స్ జెండర్లకు ఏ ఒక్క పార్టీ కూడా ఎమ్మెల్యే అభ్యర్థిగా ఖరారు చేయలేదన్నారు. ఒక్క బి ఎస్ పి పార్టీలోనే ట్రాన్స్ జెండర్‌కు అభ్యర్థిగా ఖరారు చేయడం చట్టసభల్లోకి పంపించడానికి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఒక్కరు మాత్రమే నిర్ణయం తీసుకోవడం గర్వకారణం అన్నారు.

కాంగ్రెస్ హయాంలోనే నిరుపేదలకు న్యాయం : జీఎస్ఆర్



నవతెలంగాణ-శాయంపేట

కాంగ్రెస్ హయాంలోనే నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు, ఆరోగ్యశ్రీ వైద్యసేవలు, విద్యార్థులకు ఫీజు రియంబర్స్‌మెంట్ లాంటి పథకాలు అందాయని టీపీసీసీ సభ్యులు, భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ గండ్రసత్యనారాయణ రావు అన్నారు. మండలంలోని గోవిందాపూర్ కు చెందిన బిఆర్ఎస్ నాయకులు దోమల వీరన్న, బూర రాజ్‌కుమార్, బొత్తరాజయ్య, ఆకుతోట రమేష్, చిరంజీవి, చోటు, రాజు మంగళవారం కాంగ్రెస్ పార్టీలో చేరగా సత్యనారాయణరావు పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లి చైతన్యవంతలను చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి చల్ల చక్రపాణి, పోలేపల్లి శ్రీనివాసరెడ్డి, నాయకులు మారపల్లి రవీందర్, వంశీకష్ణ, మధు, రజనీకాంత్, శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు.

ఓటమి భయంతో ఎమ్మెల్యే మంతనాలు



- అసహనం వ్యక్తం చేసిన పార్టీ కేడర్
- ఐదు గంటలపాటు ఓ నాయకుడి ఇంట్లో సిట్టింగ్
- ఓదార్పులతో కొనసాగిన చర్చలు
- పనితీరు మార్చుకోవాలని కార్యకర్తల హితవు

నవతెలంగాణ-హసన్‌పర్తి

వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే ఆరూరి రమేష్‌కు ఓటమి భయం పట్టుకుందన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. నియోజకవర్గ పరిధిలోని ఆయా గ్రామాలలో స్వంత పార్టీ కార్యకర్తలు వేరే కుంపటి పెట్టేందుకు సిద్ధమైనట్లు తెలిసింది. ఆయా గ్రామాల్లో అధికార పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు గ్రూపు లుగా విడిపోయి ఎవరికి వారు అసంతృప్తితో ఉండడంతో ఎమ్మెల్యే ఆరూరి రమేష్‌కు ఓటమి భయం పట్టుకుందని సొంత పార్టీ వారే బాహాటంగా చెప్పుకుంటున్నారు. దీంతో ఆయా గ్రామాలలోని ముఖ్య నాయకులను కలుసుకునేందుకు ఎమ్మెల్యే రమేష్‌రంగం సిద్ధం చేసుకున్నట్లు తెలిసింది. ఈ క్రమంలోనే గత రెండు రోజుల క్రితం హసన్‌పర్తికి చెందిన ఓ ముఖ్య నాయకుడి ఇంట్లో ఐదు గంటల పాటు మంతనాలు జరిపినట్లు తెలిసింది. ఈ సందర్భంగా పార్టీ ముఖ్య నాయకులతో పాటు కార్యకర్తలు పార్టీ పటిష్టత కోసం నిరంతరం పనిచేస్తున్నప్పటికి తమకు గుర్తింపు లేదని తమ ఆవేదన వ్యక్తం చేసినట్లు తెలిసింది. పార్టీ కోసం కుటుంబాలను దూరం చేసుకొని పనిచేస్తున్నప్పటికి తమను ఎందుకు గుర్తించడం లేదని నిలదీసారు. పార్టీలో అన్ని వర్గాల కార్యకర్తలను, నాయకులను సమదృష్టితో చూడాల్సి ఉండగా పక్షపాతంగా ఎందుకు వ్యవహరిస్తున్నారని ఎమ్మెల్యేను నిలదీసారు. నిద్రహారాలుమాని పార్టీ గెలుపు కోసం పనిచేస్తున్న వారికి పార్టీలో గుర్తింపు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఓ కార్పొరేటర్ కోసం మీ కాళ్ల పట్టుకోవాల్సిన దుస్థితిఎందుకు వచ్చిందో చెప్పాలని ఎమ్మెల్యేపై తమ అక్కసు వెళ్లగక్కారు. పార్టీ కేడర్‌ను కాపాడుకుంటూ పార్టీ పటిష్టతకు పని చేసే నాయకులను గుర్తించకపోవడం తమను ఆవేదనకు గురిచేసిందని పలువురు నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యేకు చెప్పుకున్నారు. పార్టీలో పని చేసే ప్రతి నాయకుడికి, కార్యకర్తకు గుర్తింపు ఇవ్వాలని లేని పక్షంలో ఎవరి దారి వారు చూసుకుంటామని, ఇప్పటికే కొంత మంది ఇతరపార్టీ నాయకుడితో మంతనాలు జరుపుతున్నారని వారిని పార్టీ విడిచి వెళ్లకుండా చూడాల్సిన బాధ్యత ఎమ్మెల్యేగా మీపై ఉందని ముఖ్యనాయకుడు హితవు పలికారు. పార్టీ పరిస్థితులను ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ కార్యకర్తలను, ముఖ్య నాయకులను నిరుత్సాహానికి గురికాకుండా చూసి కాపాడుకుంటేనే పార్టీ కేడర్‌కు ముప్పు ఉండదని పలువురు ఎమ్మెల్యేకు హితవు పలికారు. దీంతో ఎమ్మెల్యే కలుగజేసుకొని ఇప్పటి వరకు ఏం జరిగిందో నాకు తెలియదని ఇటువంటి పొరపాట్లు పునరావృతం కాకుండా పార్టీ కోసం పనిచేసే వారికి తగిన ప్రాధాన్యత ఇస్తూ ముందుకు సాగుతానని, ఎవరు నిరుత్సాహానికి గురికావద్దని ఎమ్మెల్యే ఆరూరి తమ కేడర్‌ను అభ్యర్థించినట్లు తెలిసింది.

దీంతో గ్రూపులుగా ఉన్న ముఖ్య నాయకులు ఒక్కటిగా పనిచేసి పార్టీ పటిష్టతకు పాటుపడుతూ గెలుపు కోసం కలిసి పనిచేస్తామని హామీ ఇచ్చారు.

టీడీపీ నాయకుల సంబరాలు

నవతెలంగాణ-కాశిబుగ్గ

టిడిపి అధినేత నారా చంద్రబాబుకు కోర్టు బెయిల్ మంజూరు చేయడంపై మంగళవారం టిడిపి నాయకులు సంబరాలు జరుపుకున్నారు. చంద్రబాబు యువసేన జాతీయ అధ్యక్షుడు చెన్నోజు రఘుబాబు ఆధ్వర్యంలో వరంగల్ తూర్పులో చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. టపాసులు పేల్చి, స్వీట్లు పంచి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండి పుల్లయ్య, వరంగల్ పార్లమెంటు అధ్యక్షుడు అర్షనపల్లి విద్యాసాగర్ రావులు మాట్లాడుతూ చంద్రబాబును రాజకీయంగా ఎదుర్కోలేక అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపించారన్నారు. ఎవరెన్ని కుట్రలు చేసినా చివరికి న్యాయమే గెలుస్తుందన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు సురేష్, సంపత్, రహీం, రాజు, వెంకటేశ్వర్లు, కార్తీక్, కౌశిక్, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు ఆత్మకూరులో మరో షాక్

నవతెలంగాణ-ఆత్మకూర్

పరకాల నియోజకవర్గం ఆత్మకూర్ మండలంలో బిఆర్ఎస్ కు మరో షాక్ తగిలింది. రెండు రోజుల క్రితం ఆత్మకూర్ ఎంపీపీ మార్కా సుమలత రజనీకర్ గౌడ్, జడ్పిటిసి కక్కెర్ల రాధిక రాజు గౌడ్ తో పాటు ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు అర్షం వరుణ్ గాంధీ, మరి కొంతమంది ముఖ్యనేతలు పరకాల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో జిల్లాలోనే సంచలనంగా మారిన విషయం తెలిసినదే. అది మరవక ముందే మంగళవారం ఆత్మకూర్ ఎంపీటీసీ ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన బయ్యు రమ రాజు, వార్డుసభ్యులు బయ్యు రాజు, బిఆర్ఎస్ గ్రామ యూత్ అధ్యక్షులు బయ్యు అఖిల్ పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి ఆధ్వర్యంలో హుజురాబాద్ ఎమ్మెల్యే బిజెపి రాష్ట్ర ప్రచార కమిటీ చైర్మన్ ఈటెల రాజేందర్ నివాసం కమలాపురంలో ఈటలరాజేందర్ సమక్షంలో బిజెపి పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎంపిటిసి మాట్లాడుతూ పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి నియంత పోకడలను వ్యతిరేకిస్తూ బిజెపి పార్టీలో చేరినట్లు తెలిపారు. ఎస్సీ,ఎస్టీ,బీసీ వర్గాలను ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి రాజకీయంగా, ఆర్థికంగా అణగదొక్కుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముదిరాజులకు బిఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క సీటు ఇవ్వకుండా అవమానపరచారాని ముదిరాజులు ఏకమై పార్టీలకు అతీతంగా టిఆర్ఎస్ను భూస్థాపితం చేయాలని పిలుపునిచ్చారు. రాబోయేఎన్నికలలో పరకాల నియోజకవర్గంలో అత్యధిక భారీ మెజార్టీతో బిజెపి పార్టీని గెలిపిస్తామని అన్నారు.

బాధిత కుటుంబాలకు నాగుర్ల పరామర్శ

నవతెలంగాణ-నడికూడ

మండలంలోని నర్సక్కపల్లి గ్రామానికి చెందిన కేశిరెడ్డి గోపాల్ రెడ్డి మతి చెందగా వారి పార్థివ దేహానికి పూలమాలవేసి, నివాళులర్పించారు. అంతిమ యాత్రలోపాల్గొన్నారు. అలాగే ఆవుల మల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా బాధిత కుటుంబాలను తెలంగాణ రాష్ట్ర రైతు ఋణ విమోచన కమిషన్ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు ఓదార్చి పరామర్శించారు. కార్యక్రమంలో నాయకులు జెండా రాజేష్, వరికెల కిషన్ రావు, ఉప సర్పంచ్ నాగుర్ల ధర్మారావు, నాయకులు నాగూర్ల బాపూరావు, రమేష్, తంగేళ్ల రమణారెడ్డి, బైరెడ్డి రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆర్ట్స్ కళాశాలలో జాతీయ సమైక్యత దినోత్సవం

నవతెలంగాణ-సుబేదారి

హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని కళాశాలలోని జాతీయ సేవా పథకం(ఎన్ఎస్ఎస్) విభాగం ఆధ్వర్యంలో జాతీయ సమైక్యత దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఆచార్య హనుమంతు విద్యార్థులచే, అధ్యాపకులచే జాతీయ సమైక్యత ప్రతిజ్ఞను చేయించారు. ఈ కార్యక్రమంలో జాతీయ సేవా పథకం ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్. చందూలాల్, డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ శ్రీనివాస్, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలను మేనిఫెస్టోలో చేర్చాలి



నవతెలంగాణ-చెన్నారావుపేట

ప్రపంచ దేశాలలో మొట్టమొదటిగా ఏఐటీయూ అక్టోబర్ 1920లో జవహర్ లాల్ నెహ్రూ ఆధ్వర్యంలో బొంబాయి నగరంలో ఏర్పడిందని ఎవిల్ సప్లయిస్ హమాలీ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు గుంపెల్లి మునీశ్వర్ అన్నారు. మంగళవారం మండలంలోని ఏఐటీయూ 104 సంవత్సరాల ఆవిర్భవ దినోత్సవన్నీ హమాలి సంఘం అధ్యక్షుడు ఎదురబోయిన సాంబయ్య ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి గుంపల్లి మునీశ్వర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ చట్టాల వలన అసంఘటిత కార్మికులు శ్రమ దోపిడీకి గురవుతున్నారన్నారు. అన్ని రాజకీయ పార్టీలు ఎన్నికల మే నిఫెస్టోలో అన్ని వర్గాలకు సంబంధించిన పథకాలు ఎన్నో ప్రవేశపె ట్టినారు కానీ ఒక్క రాజకీయ పార్టీ కూడా హమాలీ కార్మికులకు ఎలాంటి పథకాలు మేనిఫెస్టో పొందుపరచలేదని, రాజకీయ పార్టీలకు కార్మికుల ఓట్లు మాత్రం కావాలని విమర్శించారు.

ఈ కార్యక్రమంలో ఏఐటియు జిల్లా సహాయ కార్యదర్శి గోవర్ధన్ చారి, పి వీరస్వామి, ఎల్ కుమార్ స్వామి, సారంగం, రాజు పాల్గొన్నారు.

పలు కుటుంబాల నాగుర్ల పరామర్శ

నవతెలంగాణ-నడికూడ

మండలంలోని నర్సక్కపల్లి గ్రామానికి చెందిన కేశిరెడ్డి గోపాల్ రెడ్డి మృతి చెందగా వారి పార్థివ దేహానికి పూలమాలవేసి, నివాళులర్పించారు. అం తిమ యాత్రలో పాల్గొన్నారు. అలాగే ఆవుల మల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా బాధిత కుటుంబాలను తెలంగాణ రాష్ట్ర రైతు ఋణ విమోచన కమిషన్ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు ఓదార్చి పరామర్శించారు. కార్యక్రమంలో నాయకులు జెండా రాజేష్, తెలంగాణ రైతు రక్షణ సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు వరికెల కిషన్ రావు, గ్రామ ఉప సర్పంచ్ నాగుర్ల ధర్మారావు, నాయకులు నాగూర్ల బాపూరావు, రమేష్, తంగేళ్ల రమణారెడ్డి, బైరెడ్డి రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ వృద్ధురాలి మృతి

నవతెలంగాణ-హసన్‌పర్తి

చికిత్స పొందుతూ వృద్ధురాలు మృతి చెందినట్లు ఇన్‌స్పెక్టర్ ముసుకు అబ్బయ్య తెలిపారు. కాకతీయ పోలీసు స్టేషన్ పరిధి గుండ్ల సింగారం గ్రామానికి చెందిన నౌపడా జయలక్ష్మీ ఈ నెల 10వ తేదీన ఇంట్లో దీపారాదన చేస్తుండగా ప్రమాదావశాత్తు దీపం వత్తులు చీరకు అంటుకొని ప్రమాదం చోటు చేసుకుంది. దీంతో ఆమెకు తీవ్ర గాయాలు కాగా స్థానికులు చికిత్స నిమిత్తం ఎంజీఎంకు తరలించగా మంగళవారం చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచినట్లు ఎంజీఎం వైద్యులు తెలిపారు. మృతురాలి కుమారుడు శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ ముసుకు అబ్బయ్య తెలిపారు.

అన్నంపెట్టిన పార్టీని ఆదరించండి : ఎమ్మెల్యే పెద్ది



నవతెలంగాణ-ఖానాపురం

గోదారి జలాలను పాకాల తరలించి బీడుబారిన భూములను సస్యశ్యామలంగా తీర్చిదిద్ది రైతులకు ప్రజలకు అన్నం పెట్టిన పార్టీని రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో రెండవ సారి ఆశీర్వదించండి అని బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వారు అశోక్ నగర్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ గోదారి, కష్టా జలాలను పాకాలకు తరలించడంతో ఈ ప్రాంతమంతా పవిత్రం మయంగా మారిందని అన్నారు. ప్రజలతో ఉండి ప్రజా సమస్యలు పరిష్కరించుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నానని అన్నారు. గత పాలకులు చేయలేని అభివద్ధి అయిదు సంవత్సరాల్లో చేసి చూపానని, కాంగ్రెస్ పార్టీ వాళ్ల టెండర్లు వేసి పని పూర్తిచేసిన దాఖలు లేవని విమర్శించారు. గ్రామంలో 625, 522 సర్వే నెంబర్లో ఉన్న అసైన్డ్ భూములకు పట్టాలు అందించి రైతుబంధు వర్తింప చేస్తామని ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు హామీ ఇచ్చారు.పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలను ప్రజలకు అందించామని అన్నారు.గ్రామానికి అవసరమైన ప్రజల ఆరోగ్యరీత్యా రెండు పల్లె దావఖానలను ఏర్పాటు చేశామని తెలిపారు. సైనిక్ స్కూల్ డిగ్రీ స్థాయికి అప్గ్రేడ చేశామని అన్నారు. ప్రజలుప్రతిపక్షాలను నమ్మి మోసపోవద్దని ఆలోచించి నిర్ణయం తీసుకొని గ్రామంలో అభివద్ధిని కొనసాగించాలని ఈ సందర్భంగా వారు ప్రజలను కోరారు. ఈ సమావేశంలో ఓడిసిఎంఎస్ చైర్మన్ రామస్వామి నాయక్, ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు, మాజీ మార్కెట్ చైర్మన్ బత్తిని శ్రీనివాస్, నర్సంపేట యూత్ కన్వీనర్ రాణా ప్రతాప్ రెడ్డి, మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకట రామ నర్సయ్య, రైతు కన్వీనర్ వెంకట్ రెడ్డి, స్థానిక సర్పంచ్ గొర్రె కవితా రవి, క్లస్టర్ బాధ్యులు, నాయకులు పాల్గొన్నారు.

వివాహిత ఆత్మహత్య



నవతెలంగాణ-శాయంపేట

అగ్నిసాక్షిగా పెళ్లాడిన భర్త ఏ పనిచేయకుండా మద్యానికి బానిసై తరచు గొడవ పడడంతో మనస్థాపం చెందిన భార్య లోకలబోయిన జ్యోతి (32) ఇంట్లో దూలానికి ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై దేవేందర్ తెలిపారు. ఎస్ఐ కథనం ప్రకారం మండలంలోని మాందారిపేట గ్రామానికి చెందిన లోకలబోయిన నాగరాజు ఏ పని చేయకుండా ప్రతిరోజు మద్యం సేవిస్తూ ఇంట్లో భార్యతో తరచూ గొడవ పడేవాడు. ఈ క్రమంలో మంగళవారం నాగరాజు తన భార్య జ్యోతితో గొడవపడి పనికి పోగా, మనస్థాపం చెందిన జ్యోతి ఇంట్లో ఎవరి లేని సమయంలో దూలానికి ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుంది. జ్యోతి తల్లి గుండా సంధ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై దేవేందర్ తెలిపారు. జ్యోతి కి భర్త నాగరాజు, నలుగురు సంతానం కలరు.

అభివృద్ధిని ఆదరించాలి : గండ్ర

నవతెలంగాణ-శాయంపేట

శాయంపేట మండలంలో నిరుపేదలకు అందుతున్న సంక్షేమ పథకాలు, జరిగిన అభివద్ధిని ప్రజలు గమనించి నవంబర్ 30న జరిగే ఎన్నికలలో అభివృద్ధికి పట్టం కట్టాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి అన్నారు. శాయంపేటకు చెందిన బుడిగజంగాల కులానికి చెందిన తూర్పాటి రాజయ్య, సునీత, సదయ్య, లక్ష్మీ, పెద్దరాజయ్య, రాజమ్మ, శంకర్, భాగ్యమ్మ, గోవిందు, సరోజన, ఉప్పలయ్య, ఎల్లమ్మ, రాజకుమార్ లు మంగళవారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరగా వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ హయాంలోనే నిరుపేదలకు న్యాయం జరిగిందన్నారు. 60 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో జరిగిన అభివద్ధి శూన్యమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ వంగాల నారాయణరెడ్డి, ఉప సర్పంచ్ ధైనంపల్లి సుమన్, గ్రామ శాఖ అధ్యక్షులు రాజేందర్, నాయకులు శంకరాచారి, మచ్చయ్య పాల్గొన్నారు.

మండప నిర్మాణం కోసం లక్ష విరాళం

నవతెలంగాణ-గీసుగొండ

మండలంలోని ఊకల్ లో గల శ్రీ నాగ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ నిర్మాణం కోసం రూ.1లక్ష విరాళాన్ని ఆలయ ప్రధాన అర్చకులు సుదర్శన ఆచార్యులకు కందగట్ల నాగరాజు మేఘమాల దంపతులు అందజేశారు. అనం తరం ప్రధానార్చకులు వారిని ఆశీర్వదించి శాలువా కప్పి సన్మానించారు, కార్యక్రమంలో అర్చకులు శ్రీహర్షసొసైటీ చైర్మన్ మండల వీరస్వామి, దేవాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఉపాధి లేక తల్లడిల్లుతున్న యువత

నవతెలంగాణ-గీసుగొండ

బీఆర్ఎస్ పరిపాలనలో ఉపాధి లేక తల్లిదండ్రులకు సమాధానం చెప్పలేక ఆత్మహత్యలు చేసుకుని చనిపోతున్నారని బీజేపీ నాయకులు డాక్టర్ కాళీప్రసాద్ బీఆర్ఎస్‌పై మండిపడ్డారు. మండల కేంద్రంల బిజెపి మండల అధ్యక్షుడు జాన్ విక్రమ్ ఆధ్వర్యంలో గడపగడపకు కరపత్రాలు పంచుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ ముల్క ప్రసాద్, గొల్లపల్లి గిరిధర్, యుగంధర్, గోదాసి చిన్న, సోషల్ మీడియా కో కన్వీనర్ బూరనాగరాజు, రాజిరెడ్డి రమేష్, కందికొండ ప్రదీప్ పాకనాటి శ్రీకాంత్, కత్తి వెంకన్న శివ ,కోట శివ రమేష్ ,పూజారి సత్యనారాయణ, రవీందర్, వెంకన్న, సురేష్, అశోక్, చంద్రకిరణ్, యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

బహుజనుల రాజ్య సాధనకు సహకరించాలి

నవతెలంగాణ-హసన్‌పర్తి

బహుజనుల రాజ్య సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని బీఎస్పీ పార్టీ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ వడ్డెపల్లి విజయ్‌కుమార్ అన్నారు. మండల కేంద్రంలో బీఎస్పీ వర్ధన్నపేట నియోజకవర్గ అధ్యక్షుడు చాతల్ల వేణుగోపాల్ ఆధ్వర్యంలో బీఎస్‌పీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ వడ్డెపల్లి విజయ్‌కుమార్ ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన వాడవాడల తిరుగుతూ ఏనుగు గుర్తుకు ఓటు వేసి బహుజనుల రాజ్యాన్ని తెచ్చుకుందామని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఎస్‌పీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్ బీఎస్పీ పార్టీ నుంచి వర్ధన్నపేట నియోజ కవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా టిక్కెట్ జరిగిందన్నారు. ఈ కార్యక్రమములో బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు మంద శ్యామ్,బస్కే నాగరాజు, పూరిబిండి ఓంకార్ యాదవ్, వస్కుల ప్రవీణ్, మండల అధ్యక్షుడు మెరుగు కష్ణ గౌడ్, నద్దునూరి పవన్ కల్యాణ్, మారేపల్లి మనోజ్, సాయికుమార్, చింత సామ్యూల్, దోమ రమేష్, మాతంగి రాజేందర్, కొయ్యడ నవీన్, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ ఐక్యతా దినోత్సవం

నవతెలంగాణ-సుబేదారి

మంగళవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని జాతీయ ఐక్యతా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్,ట్రైనీ కలెక్టర్ శ్రద్ధా శుక్లా , అడిషనల్ కలెక్టర్ మహేందర్ జీ, డిఆర్వో గణేష్, ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ జాతీయ సమగ్రతకు పాటుపడాలన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని ప్రతి సంవత్సరం అక్టోబర్ 31వ తేదీన జాతీయ ఐక్యతా దినోత్సవంగా నిర్వహించుకుంటున్నామని తెలిపారు. ఈ సందర్భంగా దేశ సమైక్యతను కాపాడుకుందాం అని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

మీఆశీర్వాదం నాపూర్వజన్మ సుకృతం

- రూ.4100 కోట్లతో అభివృద్ధి పనులు
- వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్



నవతెలంగాణ-కాశిబుగ్గ

వ్యాపారులు, చాంబర్ ఆఫ్ కామర్స్, హమాలీలు, దాడువాయి, గుమస్తాలు కార్మికులు, మహిళా కార్మికులు తనకు మద్దతిస్తూ ఆశీర్వదించడం తన పూర్వజన్మ సుకతం అని వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ లో ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా మార్కెట్ లోని యార్డులను కలియ తిరుగుతూ రైతుల, కార్మికుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ఆశలకు ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తున్న తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. వరంగల్ తూర్పు శాసనసభ్యుడిగా తనకు అవకాశం ఇస్తే రూ. 4100కోట్ల నిధులు తీసుకొచ్చి నియోజకవర్గాన్ని గొప్పగా అభివద్ధి చేశామన్నారు. రెండు సంవత్సరాలు కరోనాల పోయిందని మిగతా మూడు సంవత్సరాల్లో 1250 కోట్లతో 24 అంతస్తుల హాస్పిటల్ నిర్మిస్తున్నామని నూతన బస్ స్టేషన్, ఇంటిగ్రేటెడ్ మార్కెట్, నూతన కలెక్టరేట్ జిల్లా కేంద్రం ఏడు గురుకుల పాఠశాలలు ప్రధాన రహదారులు అంతర్గత సిసి రోడ్లు ఇలా గొప్పగా అభివద్ధి చేశామన్నారు నియోజకవర్గంలో ఇన్నర్ రింగ్ రోడ్డు తీసుకొచ్చామని, రాబోవు రోజుల్లో రింగ్ రోడ్డు చుట్టూ కంపెనీలు నెలకొల్పే విధంగా తాము ప్రణాళిక సిద్ధం చేసుకున్నామని యువతకు ఉపాధి అవకాశం కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు, వ్యాపారులు కార్మికులు, రైతులు మహిళలు పాల్గొన్నారు.

పెద్ది సమక్షంలో బీఆర్ఎస్‌లో భారీగా చేరికలు



నవతెలంగాణ-నల్లబెల్లి

మండలంలోని రుద్రగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్, ఇతర పార్టీల నుండి 20 కుటుంబాలు నర్సంపేట ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్ రెడ్డి సమక్షంలో మంగళవారం బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన పెద్ది. గ్రామంలోని గుండబోయిన కుమార్, ఈర్ల రామ్మూర్తి, నాగరాజు, మెరుగు రవితేజ, కొత్తగట్టు శ్రీను, రాజు, బోనగిరి రమేష్, మేడిమీది మహేందర్, బాలముత్తు, గణేష్ తదితర కుటుంబాలు. పెద్ది సుదర్శన్ రెడ్డి చేసిన అభివద్ధిని చూసి రోజురోజుకు భారీ చేరికలు జరుగుతున్నాయని హర్షం వ్యక్తం చేస్తూ బిఆర్ఎస్ లో చేరిన వారికి మండల పార్టీ అధ్యక్షుడు బానోతు సారంగపాణి పార్టీలోకి ఆహ్వానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఎన్నికల ఇన్చార్జి చెట్టుపల్లి మురళీధర్ రావు, గంధ శ్రీనివాస్ గుప్తా, శివాజీ, కోటిలింగా చారి, సూరయ్య, స్థానిక సర్పంచ్, గ్రామ పార్టీ అధ్యక్షులు, తదితర మండల నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ ఐక్యత దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-పరకాల

సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలను పురస్కరించుకొని ప్రతి ఒక్కరు వారి అడుగుజాడల్లో నడవాలని జాతీయ ఐక్యత దినోత్సవాన్ని ఏర్పాటు చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సంతోష్ కుమార్ అన్నారు. మంగళవారం పట్టణంలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఆధ్వర్యంలో జాతీయ సమైక్యత దినోత్సవ వేడుకలను ఘనంగా ఏర్పాటు చేయగా ముఖ్య అతిథిగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సంతోష్ కుమార్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ ఇందిరా దేవి, డాక్టర్ రాజయ్య, డాక్టర్ అశోక్, అధ్యాపకులు సుస్మిత, రాజు ,సంజయ్, రవికుమార్, సిబ్బంది ,విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

దొంతి గెలుపే లక్ష్యంగా గడపగడపకు ప్రచారం

నవతెలంగాణ-ఖానాపురం

నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి దొంతి మాధవరెడ్డి గెలుపు కోసం నర్సంపేట నియోజకవర్గ కన్వీనర్ తక్కెళ్ళపల్లి రవీందర్ రావు ఆధ్వర్యంలో మండలంలోని చిలకమ్మ నగర్ గ్రామంలో గడపగడపకు ప్రచారం చేపట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ గతంలో చిలకమ్మ నగర్ గ్రామానికి దొంతి మాధవరెడ్డి ఎన్నో సహకారాలు అందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎడ్ల జగన్ మోహన్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు శాఖమూరి హరిబాబు, మాజీ అధ్యక్షుడు వేములపల్లి వెంకట ప్రసాద్, మాజీ యూత్ అధ్యక్షుడు సాగర్ రావు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గట్టి సారంగపాణి, మండల ఉపాధ్యక్షులు గూగులోత్ జగన్, గుండ్ల యాకన్న, పెండ్లిరాజు, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గజ కుమార్, జోగ నర్సయ్య , పాయం శివ, ఫోనుక వెంకన్న, మోకాల రామకష్ణ, మోకాల ఎర్రమ్మ, గోవింద నాయక్, మోహన్, తదితర నాయకులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల అమలు కాంగ్రెస్‌తోనే సాధ్యం

నవతెలంగాణ-పర్వతగిరి

సంక్షేమ పథకాల అమలు కేవలం కాంగ్రెస్ తోనే సాధ్యమవుతుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జాటోత్ శ్రీనివాస్ నాయక్ అన్నారు. ఎన్నికల కార్యాలయంలో మంగళవారం పర్వతగిరి పట్టణ రజక సంఘం అధ్యక్షులు మాజీ వార్డు సభ్యుడు సిరికొండ వీరస్వామి, ఉపాధ్యక్షులు అల్లం మల్లయ్య లు పార్టీలో చేరారు. ఈ సందర్భంగా జాటోతు శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ ఎన్నికల్లో వర్ధన్నపేట గడ్డమీద జెండా ఎగరడం ఖాయమన్నారు. వర్ధన్నపేట కాంగ్రెస్ అభ్యర్థి కేఆర్ నాగరాజు నాయకత్వంలో మండలంలో పలు గ్రామాల్లో వివిధ కుల సంఘాల నాయకులు వివిధ పార్టీల నుండి అనేకమంది కాంగ్రెస్ పార్టీలో చేరడం జరుగుతుందన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు అనిల్ రావు మాట్లాడుతూ పర్వత గిరి మండలం నుండి నాగరాజు కు భారీ ఎత్తున మెజార్టీ వచ్చే విధంగా ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కూసం రామచందర్, గంగాధర్ రావు, పోకల శంకర్, వెంకటేశ్వర్లు, బుద్ధ కుమార్ స్వామి, భాస్కర్, రాజు, కంటెం సుధాకర్, గొడుగు బిక్షపతి, జూలపల్లి సురేందర్ రావు,గడ్డం జనార్ధన్, లింగారెడ్డి, పంతులు నాయక్, మాధవరావు, కష్ణ చైతన్య రావు, లచ్చు నాయక్, వీరన్న, సునీల్ రావు, అత్తి కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

రాజకీయ ప్రత్యర్థిగా వ్యవహరిస్తున్నారు

= గవర్నర్ రవికి వ్యతిరేకంగా సుప్రీంకోర్టులో


తమిళనాడు పిటిషన్



న్యూఢిల్లీ : అసెంబ్లీ ఆమోదించిన కీలకమైన బిల్లులను పరిశీలించి, ఆమోదించడంలో విఫలమై.. రోజువారీ పాలనకు ఆటంకం కలిగిస్తూ 'రాజ్యాంగ ప్రతిష్టంభన' సృష్టించినందుకు గవర్నర్ ఆర్ఎన్ రవిపై తమిళనాడు ప్రభుత్వం సుప్రీంకోర్టులో రిట్ పిటీషన్ దాఖలు చేసింది. చట్టబద్ధంగా ఎన్నికైన ప్రభుత్వానికి 'రాజకీయ ప్రత్యర్థి'గా గవర్నర్ రవి తనను తాను వ్యక్తం చేసుకుంటున్నారని పిటీషన్‌లో తమిళనాడు ప్రభుత్వం పేర్కొంది. 'రిమిషన్ ఉత్తర్వులు, రోజువారీ ఫైళ్లు, అపాయింట్‌మెంట్ ఉత్తర్వులు, నియామక ఉత్తర్వులను ఆమోదించడం, అసెంబ్లీ ఆమోదించిన బిల్లులుపై సంతకాలు చేయకపోవడం, అవినీతికి పాల్పడిన మంత్రులు, ఎమ్మెల్యేలపై సిబిఐ విచారణకు అనుమతించకపోవడం మొత్తం పరిపాలనను స్థంభింపజేస్తోంది. రాష్ట్ర పరిపాలనకు సహకరించకుండా విరోధి వైఖరిని సృష్టిస్తోంది' అని తమిళనాడు ప్రభుత్వం తన పిటీషన్‌లో పేర్కొంది. తమిళనాడు ప్రభుత్వం తరపున సీనియర్ న్యాయవాదులు పి. విల్సన్, శబరీష్ సుబ్రమణియన్ ఈ పిటీషన్‌ను సుప్రీంకోర్టులో దాఖలు చేశారు. రాజ్యాంగ ఆదేశాలను పాటించడంలో గవర్నర్ నిర్లక్ష్యం, ఆలస్యం, వైఫల్యాన్ని చట్టవిరుద్ధంగాను, ఏకపక్షంగాను ప్రకటించాలని తమిళనాడు ప్రభుత్వం తన పిటీషన్‌లో విజ్ఞప్తి చేసింది. గవర్నర్ కార్యాలయంలో పెండింగ్‌లో ఉన్న బిల్లులు, ప్రభుత్వ ఉత్తర్వులను ఆమోదించడానికి వ్యవధి లేదా సమయ పరిమితిని నిర్ణయించాలని కూడా తమిళనాడు ప్రభుత్వం కోరింది. ఖైదీల కారుణ్య విడుదలకు కూడా గవర్నర్ ఆమోదం ఇవ్వడానికి జాప్యం చేస్తున్నారని తెలిపింది. తమిళనాడు పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టిఎన్‌పిఎస్‌సి) ఛైర్మన్, సభ్యుల నియామకం కోసం ప్రభుత్వం చేసిన దరఖాస్తులు కూడా గవర్నర్ వద్ద ఇప్పటికీ పెండింగ్‌లో ఉన్నాయని పిటీషన్‌లో గుర్తు చేసింది. దీంతో టిఎన్‌పిఎస్‌సి కేవలం నలుగురు సభ్యులు, ఛైర్మన్ లేకుండా పనిచేస్తుందని తమిళనాడు ప్రభుత్వం తెలిపింది.

ఉమర్ ఖలీద్ పిటీషన్‌పై స్పందించండి

కేంద్రానికి సుప్రీం ఆదేశం



న్యూఢిల్లీ : చట్ట వ్యతిరేక కార్యక్రమాలు (నిరోధక) చట్టంలోని వివిధ నిబంధనలను సవాల్ చేస్తూ జెఎన్‌యు మాజీ విద్యార్థి ఉమర్ ఖలీద్ వేసిన పిటీషన్‌పై స్పందించాలని కేంద్ర ప్రభుత్వాన్ని మంగళవారం సుప్రీంకోర్టు ఆదేశించింది. ఈ పిటీషన్‌ను ఇలాంటి ఇతర పిటీషన్లతో కలిపి నవంబర్ 22న విచారిస్తామని జస్టిస్ అనిరుద్ధ బోస్, జస్టిస్ బేల ఎం. త్రివేదిలతో కూడిన ధర్మాసనం తెలిపింది. అలాగే ఫిబ్రవరి 2020 ఢిల్లీ అల్లర్లుకు సంబంధించి ఉపా చట్టం కింద నమోదైన కేసులో బెయిల్ కోరుతూ ఉమర్ ఖలీద్ వేసిన పిటీషన్‌ను కూడా అదే రోజు విచారిస్తామని ధర్మాసనం తెలిపింది. 2020 ఢిల్లీ అల్లర్లలో 53 మంది మరణించగా, 700 మందికి పైగా గాయపడ్డారు. ఈ అల్లర్లపై ఉమర్ ఖలీద్‌తో సహా షర్జీల్ ఇమామ్, ఇంకా అనేక మందిపై ఉపా చట్టం కింద కేసు నమోదు చేశారు. సెప్టెంబరు 2020లో ఖలీద్‌ను అరెస్టు చేశారు.

కీలక రంగాల మందగమనం

న్యూఢిల్లీ : ఎనిమిది ప్రధాన మౌలిక వసతుల రంగాల ఉత్పత్తిలో మందగమనం చోటు చేసుకుంది. ప్రస్తుత ఏడాది సెప్టెంబర్‌లో వీటి పెరుగుదల 8.1 శాతానికి పరిమితమై.. నాలుగు నెలల కనిష్ట స్థాయి వద్ద నమోదయ్యింది. గతేడాది ఇదే నెలలో 8.3 శాతం వృద్ధిని నమోదు చేశాయి. ముఖ్యంగా రిఫైనరీ ఉత్పత్తులు, ఎరువులు, సిమెంట్, విద్యుత్ రంగాలు స్తబ్దతను చవి చూశాయని మంగళవారం కేంద్ర ప్రభుత్వ గణంకాలు వెల్లడించాయి. ముడి చమురు ఉత్పత్తి 0.4 శాతానికి తగ్గింది. గతేడాది ఇదే నెలలో 2.3 శాతం వృద్ధి చోటు చేసుకుంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుంచి సెప్టెంబర్‌తో ముగిసిన కాలంలో కీలక రంగాల ఉత్పత్తి 7.8 శాతానికి పడిపోయింది. గతేడాది ఇదే కాలంలో 9.8 శాతం వృద్ధిచోటు చేసుకుంది.

గాజాకు ఆహారాన్ని పంపించిన బ్రెజిల్ సామాజిక ఉద్యమం

బ్రసీలియా : ఇజ్రాయిల్ ఆంక్షలతో, దాడులతో ఉక్కిరిబిక్కిరవుతున్న గాజా ప్రజలకు రెండు టన్నుల ఆహారాన్ని బ్రెజిల్‌లోనే అతిపెద్ద సామాజిక ఉద్యమమైన ది ల్యాండ్‌లెస్ రూరల్ వర్కర్స్ మూవ్‌మెంట్ (ఎంఎస్‌టీ) పంపించింది. ఇంకా మరింత సాయాన్ని పంపాలని భావిస్తున్నట్టు ప్రకటించింది. మొదటి విడత సాయం సోమవారం బయలుదేరింది. వ్యవసాయ సంస్కరణలకు కేటాయించిన ఎంఎస్‌టీ ఏరియాలపై ఆధారపడి జీవించే కుటుంబాలు ఉత్పత్తి చేసిన బియ్యం, మొక్కజొన్న పిండి, పాలును తీసుకుని బ్రెజిల్ వైమానిక దళానికి చెందిన విమానం గాజా వెళ్ళింది. ఈ మూవ్‌మెంట్ అందచేస్తున్న ఇతర సరఫరాలు కూడా ఇప్పటికే అందుబాటులో వున్నాయి. ఈ సరుకును తీసుకెళ్ళడానికి ముందుకొచ్చే విమానాల కోసం ఎదురుచూస్తున్నాయి. వంద టన్నుల వరకు సాయాన్ని పంపాలన్నది లక్ష్యంగా వుందని ఎంఎస్‌టిజాతయీ నాయకత్వ సభ్యుడు కేసియా బెచారా చెప్పారు. దేశవ్యాప్తంగా గల ఎంఎస్‌టి కుటుంబాలు ఈ సంఘీభావ చర్యలో పాలుపంచుకున్నాయి. భూమి లేని ఈ నిరుపేద కుటుంబాలన్నీ పాలస్తీనియన్ల పోరాటానికి, గాజా ప్రజలకు సంఘీభావం తెలిపేందుకు సమీకృతమయ్యాయి. ఆహారాన్ని విరాళంగా అందచేయడమే కాకుండా, వివిధ రకాల కార్యకలాపాలు, చర్యలు, సమీకరణలతో కూడా వారు సంఘీభావం తెలియచేశారని బెచారా తెలిపారు. గాజాలో రైతు కుటుంబాలకు అంతర్జాతీయ విరాళాలు అందచేయడంలో కూడా ఈ మూవ్‌మెంట్ పాల్గొంటోంది.

కేజ్రీవాల్‌కు ఇడి సమన్లు



న్యూఢిల్లీ : ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో ఆప్ కన్వీనర్, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) సమన్లు జారీ చేసింది. నవంబరు 2న తమ ఎదుట హాజరు కావాలని పేర్కొంది. ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ 2021-22 (ప్రస్తుతం రద్దైంది) రూపకల్పన, అమలులో పలు అవకతవకలకు పాల్పడినట్లు సిబిఐ ఆరోపించింది. ఈ ఆరోపణలపై నగదు అక్రమ చలామణి నిరోధక చట్టం (పిఎంఎల్ఎ) నిబంధనల కింద కేజ్రీవాల్‌పై ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు ఇడి తెలిపింది. దీనికి సంబంధించి కేజ్రీవాల్‌ను దర్యాప్తు సంస్థ ప్రశ్నించి, ఆయన వాంగ్మూలాన్ని నమోదు చేయనుంది. ఈ కేసుకు సంబంధించి సిబిఐ ఈ ఏడాది ఏప్రిల్ 16న సుమారు తొమ్మిది గంటలపాటు ప్రశ్నించి కేజ్రీవాల్ వాంగ్మూలాన్ని రికార్డు చేసిన సంగతి తెలిసిందే. ఈ కేసులో సిబిఐ వద్ద ఎలాంటి ఆధారాలు లేవని, 'డర్టీ పాలిటిక్స్' ఫలితమే ఈ ఆరోపణలని కేజ్రీవాల్ మీడియాతో అన్నారు. ఇదే కేసులో ఇప్పటికే ఆప్ నేతలు మనీష్ సిసోడియా, సంజయ్ సింగ్‌లు జైలులో ఉన్నారు.

ఎన్నికల బాండ్లతో రహస్య వ్యాపారాలు !

= సుప్రీం వ్యాఖ్యలు



న్యూఢిల్లీ : అధికారంలో వున్నవారితో రహస్యంగా వ్యాపారం చేసేందుకు సంపన్నులు ఎలక్టోరల్ బాండ్లను ఉపయోగించుకునే అవకాశం వుందని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. పాలక రాజకీయ పార్టీలకు అనుకూలంగా లేదా అజ్ఞాతంగా క్విడ్ ప్రో కో లోకి ప్రవేశించేందుకు గానూ రెగ్యులర్ బ్యాంకింగ్ మార్గం ద్వారా ఎన్నికల బాండ్లను కొనుగోలు చేసేందుకు వీలుందని రాజ్యాంగ ధర్మాసనం మంగళవారం పేర్కొంది. ధ్రువీకరించిన ఖాతాలు కలిగిన వ్యక్తులను ప్రభావవంతమైన సంస్థలు రహస్యంగా ఏర్పాటుచేసుకునే అవకాశాలు వున్నాయని తెలిపింది. "ఉదాహరణకు 'ఎ' అనే వ్యక్తి రూ.100 కోట్లు విలువ చేసే ఎన్నికల బాండ్లను కొనుగోలు చేశారు. 'బి' కోసం ఏర్పాటు చేయబడిన వ్యక్తే 'ఎ'. ఎందుకంటే 'ఎ' కి నిర్ధారించబడిన కెవైసి అకౌంట్ వుంది. రాజీకయ పార్టీకి విరాళమిచ్చేది 'బి'. కోటి రూపాయలు చొప్పున వంద కోట్లను కొనుగోలు చేసేందుకు 'బి'కి వందమంది వ్యక్తులు వుండవచ్చు కూడా." అని ప్రధాన న్యాయమూర్తి చంద్రచూడ్ పేర్కొన్నారు. ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనానికి ఆయన నేతృత్వం వహిస్తున్నారు. ఎన్నికల బాండ్ల పథకాన్ని సవాలు చేస్తూ మొదటి రోజు జరిగిన విచారణలో ఈ వ్యాఖ్యలు వెలువడ్డాయి. పిటిషనర్ తరపున సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ ప్రసంగిస్తూ, 'ఇటువంటి విషయాల్లో భారతీయుడి మనసు చాలా తెలివిగా వుండగలదు, అనేక రకాలుగా ప్రపంచ ఆర్థిక వ్యవస్థను మేం నియంత్రిస్తాం.' అని అన్నారు. కెవైసి ఖాతాదారుల ద్వారా బాండ్లు కొనుగోలు చేయడంతో అసలు విరాళమిచ్చే వ్యక్తి వివరాలు అజ్ఞాతంగా వుంచబడుతున్నాయని జస్టిస్ సంజీవ్ ఖన్నా వ్యాఖ్యానించారు. ఆచరణాత్మక రాజకీయాల్లో ఆ విరాళమిచ్చే వ్యక్తి అనేక మార్గాల్లో తన విరాళం గురించి రాజకీయ పార్టీకి తెలియజేయవచ్చన్నారు. ఇక్కడ విరాళమిచ్చే వారు ఎవరో తెలియకుండా వుంటున్నది ప్రజలకే కానీ రాజకీయ పార్టీకి కాదని చంద్రచూడ్ అన్నారు.

ప్రతిపక్షాల దాతలకు ఉపయోగం

పాలక పార్టీ నుంచి వచ్చే పర్యవసానాలకు భయపడకుండా ప్రతిపక్షాలకు విరాళాలు ఇవ్వాలనుకునేవారికి ఈ అజ్ఞాతమనేది ఉపయోగపడుతుందని కోర్టు అభిప్రాయపడింది. 'మీరు దాత పేరు వెల్లడించినట్లైతే, మీరు ఒక రాజకీయ పార్టీకి విరాళమిచ్చారని ఇతర రాజకీయ పార్టీలు కూడా తెలుసుకుంటాయని భావించాల్సి వుంటుంది. ఒకవేళ అధికారంలో లేని పార్టీకి మీరు విరాళమిచ్చారనుకుందాం, ఆ దాతకు ఆ రాష్ట్రంలో వ్యాపారం వుందనుకుందాం, ఆ దాత పేరు అందరికీ తెలిసిపోతుంది. అక్కడ లాజిక్ వుంది. ఈ లాజిక్ చెల్లుబాటు అవుతుందా లేదా అన్నది మనం నిర్ణయించుకోవాల్సి వుంది." అని అన్నారు.

విరాళాల్లో 90శాతం పాలక పార్టీలకే

పిటిషనర్ల తరపున వాదనలు ప్రారంభించిన న్యాయవాది ప్రశాంత్ భూషణ్ మాట్లాడుతూ, రాజకీయ పార్టీకి ఇచ్చే విరాళాల గురించి తెలుసుకోవడమనేది ప్రాథమిక హక్కని పేర్కొన్నారు. ఎన్నికల బాండ్లు చట్టబద్ధమైన ముడుపులని ఆయన వ్యాఖ్యానించారు. ఇవి ప్రజాస్వామ్యాన్ని నాశనం చేస్తాయన్నారు. విరాళాల్లో 90శాతానికి పైగా పాలక పార్టీలకే వస్తున్నాయన్నారు. ఇప్పటికే జరిగిన లేదా జరగాల్సిన పనుల కోసం ఉద్దేశించబడినవని ఆయన వాదించారు.

పోలవరం నిర్వాసితుల సమస్యలు పరిష్కారించాలి

= కేంద్ర మంత్రికి సీపీఐ(ఎం) ప్రతినిధి బృందం వినతి



న్యూఢిల్లీ : పోలవరం నిర్వాసితుల సమస్యలను పరిష్కారించాలని సీపీఐ(ఎం) ప్రతినిధి బృందం డిమాండ్ చేసింది. మంగళవారం నాడిక్కడ పోలవరం నిర్వాసితుల సమస్యలపై కేంద్ర గిరిజన మంత్రి అర్జున్ ముండాను సీపీఐ(ఎం) ప్రతినిధి బృందం కలిసి వినతిపత్రం అందజేసింది. మెమోరాండంలో పేర్కొన్న అంశాలను మంత్రికి వివరించింది. మంత్రిని కలిసిన వారిలో సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు బి.వెంకట్, ఆర్.ఆరుణ్‌కుమార్, సీపీఐ(ఎం) అల్లూరి సీతారామరాజు జిల్లా కార్యదర్శి బి.కిరణ్, సీపీఐ(ఎం) ఏలూరు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు టి.నాగమణి, జిల్లా కమిటీ సభ్యులు డి. రమేష్, ప్రదీప్‌కుమార్ ఉన్నారు.

అనంతరం ఏపీ భవన్ వద్ద నేతలు మీడియాతో మాట్లాడారు. పోలవరం నిర్వాసితుల సమస్యల పట్ల కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారని, డిసెంబర్‌లో స్వయంగా ముంపు ప్రాంతాల పర్యటనకు మంత్రి హామీ ఇచ్చారని అన్నారు. పోలవరంలో ఆదివాసీ చట్టాలు అమలులో లోపాలున్నాయని మంత్రి అంగీకరించారని తెలిపారు. ప్రాజెక్టు నిర్మాణమంటే కాంట్రాక్టర్లకు, ధనికులకు డబ్బులు ఇవ్వడంగా తయారైందని, నిర్వాసితుల హక్కులు చట్టాలన్నీ పోలవరం ప్రాజెక్టు విషయంలో పూర్తిగా తుంగలో తొక్కారని పేర్కొన్నారు. అందుకు మంత్రి డిసెంబర్‌లో మంత్రే స్వయంగా పోలవరం ముంపు ప్రాంతాలలో పర్యటిస్తానని, ప్రజలను, రాష్ట్ర ప్రభుత్వాన్ని కలిసి చట్టాలను అమలు జరపడానికి కావాల్సిన అన్ని చర్యలను తీసుకుంటానని మంత్రి హామీ ఇచ్చినట్టు తెలిపారు. లక్ష కుటుంబాలకు నష్టపరిహారం ఇవ్వకుండానే గిరిజనులను నీటిలో ముంచి ప్రాజెక్టు నిర్మాణం సాగుతుందని పేర్కొన్నారు. గతేడాది వరదల అనుభవాన్ని దృష్టిలోఉంచుకుని తప్పుడు కాంటూరు లెక్కలు పున:పరిశీలించాలని కోరారు. అలాగే 2013 భూసేకరణ చట్టం, అటవీ హక్కుల చట్టం, 5వ షెడ్యూలులో ఉన్న గిరిజన హక్కులు అమలు కావడం లేదనే విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకెళ్లామని అన్నారు. ఉపాధి హామీ పథకం అమలు చేయడం లేదని, 2017 కటాఫ్ డేట్ పెట్టడంవల్ల 18 ఏండ్లు నిండినటువంటివారికి నష్టపరిహారం కూడా ఇవ్వడం లేదని వివరించడంతో మంత్రి వెంటనే అధికారులను ఉపాధి హామీ, పోడు భూములపై రాష్ట్ర ప్రభుత్వంతో చర్చించి వీటిని పరిష్కారం చేయాలని ప్రతినిధి బృందం ముందే ఆదేశించారని తెలిపారు.

మణిపూర్‌లో తాజా హింసాకాండ

పోలీస్ అధికారి మృతి



ఇంఫాల్ : మణిపూర్‌లో హింసాకాండకు ముగింపు కనుచూపు మేర కనిపించడం లేదు. తాజాగా జరిగిన హింసాకాండలో ఒక పోలీసు అధికారి మృతి చెందారు. భారత్-మయన్మార్ సరిహద్దు పట్టణం మోరేలో ఒక పాఠశాల మైదానాన్ని శుభ్రపరిచే పనిని పర్యవేక్షిస్తూ ఉండగా.. సబ్-డివిజనల్ పోలీస్ ఆఫీసర్ (ఎస్‌డిపిఒ) చింగ్తం ఆనంద్‌కుమార్‌పై కాల్పులు జరిపారు. దీంతో ఆనంద్ కుమార్ స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చికిత్స పొందుతూ మరణించారు. రాష్ట్ర పోలీసులు, సరిహద్దు భద్రతా దళం సంయుక్తంగా హెలిప్యాడ్ నిర్మాణం కోసం పాఠశాల మైదానాన్ని శుభ్రం చేస్తుండగా ఈ దారుణం జరిగిందని అధికారులు చెప్పారు. మోరేలో భారీగా మోహరించిన భద్రతా సిబ్బందిని ఉపసంహ రించాలని కోరుతూ కొన్ని రోజుల నుంచి ఆందోళనలు జరుగుతున్నాయి. కాగా, ఈ ఘటనపై మణిపూర్ క్యాబినెట్ అత్యవసర సమావేశాన్ని నిర్వహించింది. ఎస్‌డీపీఓపై కాల్పులు జరిపిన సాయుధులపై చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి బీరెన్ సింగ్ తెలిపారు. అలాగే మృతి చెందిన పోలీసు అధికారి కుటుంబానికి రూ 50 లక్షల ఎక్స్‌గ్రేషియా, ఒక ప్రభుత్వ ఉద్యోగం కల్పించడానికి క్యాబినెట్ ఆమోదం తెలిపింది. నిందితుల్ని పట్టుకునేందుకు మోరే, పరిసర ప్రాంతాల్లో సంయుక్త ఆపరేషన్ ప్రారంభించాలని బలగాలను ఆదేశించింది. మోరేకు అదనపు బలగాలను తరలించాలని కూడా కేబినెట్ నిర్ణయం తీసుకుంది.

పాలస్తీనియన్లపై మారణకాండను ఆపండి

= వెనిజులా నేత మదురో

కారకస్ : పాలస్తీనియన్లపై మారణకాండను ఆపాలని వెనిజులా డిమాండ్ చేసింది. అమాయకులైన ప్రజలపై ఇక బాంబు దాడులు జరగరాదని అధ్యక్షుడు నికొలస్ మదురో పేర్కొన్నారు. ఈ మారణ హెూమానికి తక్షణమే స్వస్తి పలకాలని వెనిజులా ప్రజలు ముక్తకంఠంతో డిమాండ్ చేస్తున్నారన్నారు. 'పాలస్తీనియన్లను తుదముట్టించాలని వారు భావిస్తున్నారు. యూదులపై అడాల్ఫ్ హిట్లర్ సాగించిన ప్రణాళికనే ఇక్కడ కూడా అమలు చేస్తున్నారు. దీన్ని మానవాళి ఖండిస్తోంది.' అని మదురో పేర్కొన్నారు. యావత్ ప్రపంచ ప్రజలు కూడా తమ వాణిని వినిపించాలని కోరుతున్నానని చెప్పారు.

ఇప్పటివరకు సాగిన ఊచకోతలో 8,300మంది మరణించగా, 21వేల మంది పాలస్తీనియన్లు గాయపడ్డారు. వెనిజులాతో సహా స్పెయిన్, అమెరికా, ఫ్రాన్స్, టర్కీ, కొలంబియా, జర్మనీ, ట్యునీషియా, పోర్చుగల్, అర్జెంటైనాల్లో అనేక ర్యాలీలు, ధర్నాలు, ఆందోళనలు జరుగుతున్నాయని చెప్పారు. పాల స్తీనా కోసం యావత్ ప్రపంచం నినదిస్తోందన్నారు. తక్షణమే కాల్పుల విరమణ జరిగి, ఊచకోతను ఆపాలని అంతర్జాతీయ సమాజం కోరుతోందన్నారు.

క్యాడర్ టీడీపీ వెంటే...

బాబుకు బెయిల్ రావడంతో హర్షాతిరేకాలు

= ఎన్టీఆర్ భవన్ వద్ద శ్రేణుల హడావిడి

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి -హైదరాబాద్

టీడీపీ అధినేత చంద్రబాబుకు బెయిల్‌రావటంతో ఆ పార్టీ నేతలు, కార్యకర్తల్లో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి. ఎన్టీఆర్‌భవన్‌వద్ద శ్రేణులు సంబురాలు చేసుకున్నారు. కాగా, ఎన్నికలలో పోటీచేయాలనుకున్న కొంత మంది నేతలు తప్ప ద్వితీయ శ్రేణి నాయకత్వమంతా టీడీపీలోనే ఉండి... బాబు ఆదేశాలమేరకు పనిచేయాలని భావిస్తున్నట్టు సమాచారం. అధ్యక్షుడిగా కాసాని జ్ఞానేశ్వర్ రాజీనామాతో టీడీపీ అతలాకుతలం అవుతుందని అందరూ అనుకున్నారు. బీజేపీతో పొత్తుకు ఇప్పటికి ఆ పార్టీ శ్రేణులు ససేమిరా అనే పరిస్థితే ఉంది. జ్ఞానేశ్వర్ సైతం పార్టీ తెలంగాణ ఎన్నికలలో పోటీచేయాలని భావించారు. ఎక్కువమంది బీసీలకు అధికంగా సీట్లు ఇవ్వడం ద్వారా తెలుగుదేశం బీసీల పార్టీ అని నిరూపించాలని ఆశించారు. అయితే ఏపీ రాజకీయాల నేపథ్యంలో చంద్రబాబు స్కిల్ స్కామ్ కేసులో జైలుకి వెళ్లాల్సి వచ్చింది. ఆ నేపథ్యంలో ఆ పార్టీ రాజకీయాలు ఒక్కసారిగా మారిపోయాయి. దీంతో తెలంగాణ ఎన్నికల బరి నుంచి టీడీపీ తప్పుకోవాల్సి వచ్చిందనే వ్యాఖ్యానాలు ఆ పార్టీ సీనియర్ నేతల నుంచి వినిపిస్తున్నాయి. పార్టీ అధ్యక్షుడిగా రాజీనామా చేసిన కాసాని జ్ఞానేశ్వర్‌తోపాటు.. కొంతమంది పార్టీని వీడటం వల్ల వచ్చే నష్టమేమీ లేదని నేతలు అంటున్నారు.

విద్వేషం వెళ్లగక్కిన కేంద్ర మంత్రి రాజీవ్ చంద్రశేఖర్‌పై కేసు



తిరువనంతపురం : కేరళలో బాంబు దాడులకు పాల్పడిన వారికి హమాస్‌తో సన్నిహిత సంబంధాలున్నాయంటూ విద్వేష వ్యాఖ్యలు చేసిన కేంద్ర మంత్రి రాజీవ్ చంద్రశేఖర్‌పై కేసు నమోదైంది. సమాజంలోని భిన్న వర్గాల మధ్య మత విద్వేషాన్ని పెంపొందిస్తూ, సామరస్యతను విచ్ఛిన్నం చేస్తున్నందుకు ఈ కేసు నమోదు చేసినట్లు కేరళ సైబర్‌సెల్ పోలీసులు తెలిపారు. ఐపిసిలోని సెక్షన్ 153 (ఎ) (మతం, వర్ణం, నివాసం, పుట్టిన స్థలం ప్రాతిపదికన భిన్న గ్రూపుల మధ్య శతృత్వాన్ని పెంచి పోషించడం), కేరళ పోలీసు చట్టంలోని సెక్షన్ 120 (0)(ప్రజా వ్యవస్థ ఉల్లంఘన)కింద కేంద్ర మంత్రిపై అభియోగాలు మోపారు. తనపై ఎఫ్ఐఆర్ నమోదు చేసేందుకు ముఖ్యమంత్రి పినరయి విజయన్, రాహుల్ గాంధీ కుమ్మక్కయ్యారని కేంద్ర మంత్రి ఆరోపించారు. ఎల్‌డిఎఫ్, కాంగ్రెస్ అనుసరించే మైనారిటీ బుజ్జగింపు ధోరణే కేరళ రాష్ట్ర ఇబ్బందులకు కారణమంటూ మరోసారి విషం గక్కారు. కోచిలోని కలామస్సెరి మీటింగ్ హాల్‌లో ఇటీవల బాంబు దాడి జరగ్గా, తానే బాంబు పెట్టినట్టు జెహోవా విట్నెసెస్ అనుచరుడు డొమినిక్ మార్టిన్ అంగీకరించారు. ఈ ఘటనను ముస్లిములకు ఆపాదిస్తూ, ఇజ్రాయిల్‌పై హమస్ దాడితో ఈ బాంబు పేలుడును సమానం చేస్తూ కేంద్ర మంత్రి ఫేస్‌బుక్‌లో పోస్టు పెట్టిన సంగతి తెలిసిందే.

అనిల్ ఆంటోనిపై మరో కేసు

మరో ఘటనలో వివిధ వర్గాల మధ్య మత విద్వేషాన్ని రగులుస్తున్నారంటూ కాంగ్రెస్ నేత ఎకె ఆంటోనీ కుమారుడు, బిజెపి నేత అనిల్ ఆంటోనీపై కేసు నమోదైంది. కాసర్‌గోడ్ సైబర్ పోలీసులు ఈ కేసు నమోదు చేశారు. పాసింజర్ బస్సును దిగ్బంధించిన కొంతమంది విద్యార్థుల చిత్రాలను మత విద్వేష ప్రచారానికి అనిల్ ఉపయోగించారు. హిజాబ్ ధరించకుండా ఉత్తర కేరళలో ఏ మహిళ కూడా ప్రయాణించడానికి అనుమతించలేదంటూ ఆ విజువల్స్‌కు శీర్షికను జతపరిచారు.

బిజినెస్

పెరిగిన విత్త లోటు

= ప్రథమార్థంలో రూ.7.02 లక్షల కోట్లకు చేరిక

న్యూఢిల్లీ : ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుంచి సెప్టెంబర్‌తో ముగిసిన ప్రథమార్థం (హెచ్1)లో కేంద్ర ప్రభుత్వ విత్త లోటు 7.02 లక్షల కోట్లకు చేరింది. దీంతో మొత్తం ఆర్థిక సంవత్సరానికి గాను ప్రభుత్వం నిర్దేశించుకున్న లక్ష్యంలో 39.3 శాతానికి చేరినట్లయ్యింది. గతేడాది ఇదే కాలంలో 37.3 శాతంతో పోల్చితే స్వల్పంగా లోటు పెరిగింది. ప్రభుత్వానికి వచ్చే రెవెన్యూ.. చేసే వ్యయాల మధ్య అంతరమే విత్త లోటు. కాగా.. 2023 ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ ముగింపు నాటికి ఇది రూ.7.02 లక్షల కోట్లుగా నమోదయ్యిందని కంట్రోలర్ జనరల్ ఆఫ్ అకౌంట్స్ (సీజీఏ) గణంకాల్లో వెల్లడించింది. ఆర్థిక సంవత్సరం 2023-24 జిడిపిలో 6.4 శాతంతో రూ.17.87 లక్షల కోట్ల విత్త లోటు చోటు చేసుకోవచ్చని కేంద్రం బడ్జెట్‌లో అంచనా వేసింది. ఇంతక్రితం ఏడాదిలోనూ 6.4 శాతంగా చోటు చేసుకుంది. సెప్టెంబర్ ముగింపు నాటికి పన్ను రెవెన్యూ ప్రస్తుత వార్షిక టార్గెట్‌లో రూ.11.60 లక్షల కోట్లు లేదా 49.8 శాతాన్ని చేరింది. గతేడాది ఇదే సమయంలో బడ్జెట్ అంచనాల్లో 52 శాతాన్ని చేరింది. బడ్జెట్ అంచనాలతో పోల్చితే క్రితం ప్రథమార్థంలో కేంద్రం మొత్తం వ్యయం 21.19 లక్షల కోట్లు లేదా 47.1 శాతంగా నమోదయ్యింది.

రాణించిన గెయిల్ ఇండియా

న్యూఢిల్లీ : ప్రభుత్వ రంగంలోని గెయిల్ ఇండియా ఆకర్షణీయ ఆర్థిక ఫలితాలను సాధించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం సెప్టెంబర్‌తో ముగిసిన ద్వితీయ త్రైమాసికం (క్యూ2)లో 56 శాతం వృద్ధితో రూ.2,404.89 కోట్ల నికర లాభాలు సాధించింది. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.1,537.07 కోట్ల లాభాలు ప్రకటించింది. ఇదే సమయంలో రూ.38,490.89 కోట్లుగా ఉన్న రెవెన్యూ.. క్రితం క్యూ1లో 17 శాతం తగ్గి రూ.31,822.6 కోట్లుగా చోటు చేసుకుంది. మంగళవారం బిఎస్ఇలో గెయిల్ ఇండియా షేర్లు 1.30 శాతం పెరిగి రూ.119.95 వద్ద ముగిసింది. ప్రస్తుత ఏడాది ప్రారంభం నుంచి ఈ సూచీ 25 శాతం పెరిగింది.

గోద్రేజ్ అగ్రోవిట్ నుంచి రషీన్‌బన్

= మిర్చి తెగుళ్ల క్రిమిసంహారిణి ఆవిష్కరణ

హైదరాబాద్ : బహుళ వ్యవసాయ వ్యాపారాలను కలిగిన గోద్రేజ్ అగ్రోవిట్ కొత్తగా మిర్చి పంటలో తెగుళ్లను అరికట్టేందుకు 'రషీన్‌బాన్'ను విడుదల చేసింది. ఈ క్రిమిసంహారిణిని జపాన్‌కు చెందిన నిస్సాన్ కెమికల్ కార్పొరేషన్‌తో కలిసి భారత్‌లో అందుబాటులోకి తెచ్చినట్టు తెలిపింది. ఒక్క ఎకరాకు 400 మిల్లీలీటర్లు సరిపోతుందని.. దీని ధరను రూ.2900గా నిర్ణయించామని జీఎవిఎల్ మేనేజింగ్ డైరెక్టర్ బల్రామ్ సింగ్ యాదవ్ తెలిపారు. మంగళవారం హైదరాబాద్‌లో రషీన్‌బన్‌ను ఆవిష్కరించారు. అనంతరం మీడియాతో ఆయన మాట్లాడుతూ.. "నిస్సన్ అభివృద్ధి చేసిన ఈ మందు మిరప పుష్పించే దశలో పంటను రక్షించడానికి ఉపయోగపడుతుంది. ప్రపంచంలో ఉత్పత్తి అయ్యే మొత్తం మిరపలో భారత్ రూ.10,400 కోట్లతో 36 శాతం వాటా కలిగి ఉంది. భారతీయ మిరప సాగుదారులు తెగుళ్ళ, వ్యాధుల సవాలును ఎదుర్కొంటున్నారు. మిర్చి పంటలో దాదాపు 80 శాతం తెగుళ్లు (త్రిప్స్, లెప్స్, హాప్పర్స్, పురుగులు) కారణంగా ప్రారంభ దశలోనే దెబ్బతింటుంది," అని తెలిపారు. "మిరపలో 51 రకాల తెగుళ్లు ఉన్నాయి, రైతులు 45 రకాల పురుగు మందులను ఉపయోగించవలసి వస్తుంది. కొత్త ఉత్పత్తి, రాషిన్‌బాన్, పుష్పించే దశలో మిరపలోని అనేక రకాల తెగుళ్లను ఒకే దెబ్బలో త్వరగా పరిష్కరిస్తుంది. ఇప్పటికే ఉన్న ఉత్పత్తులైన హనాబీ, గ్రేసియాతో పాటు పోర్ట్‌ఫోలియోలో రషీన్‌బాన్‌ను చేర్చడం వల్ల మిరప పంట దిగుబడి పెరగడానికి దోహదం చేయనుంది.' అని బల్రామ్ పేర్కొన్నారు.

స్పందన స్ఫూర్తి లాభాల్లో 127% వృద్ధి

హైదరాబాద్ : ప్రస్తుత ఆర్థిక సంవత్సరం సెప్టెంబర్‌తో ముగిసిన ద్వితీయ త్రైమాసికం (క్యూ2)లో స్పందన స్ఫూర్తి ఫైనాన్సియల్ నికర లాభాలు 127 శాతం పెరిగి రూ.125 కోట్లకు చేరాయి. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.55 కోట్ల లాభాలు నమోదు చేసింది. ఈ ఎన్‌బిఎఫ్‌సి-ఎంఎఫ్ఐ గడిచిన క్యూ2లో వ్యాపార విస్తరణ, అధిక రాబడి, బ్యాలెన్స్ షీట్ల క్లియరెన్స్ మెరుగైన ఆర్థిక ఫలితాలకు దోహదం చేసిందని ఆసస్థ తెలిపింది. ఏడాదిలో 292 కొత్త శాఖలను ఏర్పాటు చేయడంతో మొత్తం శాఖలు 1.407 శాఖలకు చేరాయని.. వచ్చే మూడు నెలల్లో మరో 110 శాఖలను తెరువనున్నట్లు వెల్లడించింది.